ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
6-8-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 187, పేజీలు : 12 వెల : 8.00

పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు జైలు 9లో

మణిపూర్‌లో ఆగని హింస: మరో ముగ్గురు బలి

# రైతులకు రుణ 'భరోసా'



## • ఆర్బీకేల స్థాయిలోనే అన్నదాతలకు రుణ సౌకర్యం • అందుబాటులో బ్యాంకింగ్ కరస్పాండెంట్లు • శీతల గిడ్డంగులు, గోదాముల నిర్మాణానికి చర్యలు • ఆర్బీకేల్లో సార్టింగ్, గ్రేడింగ్ యూనిట్లు: సిఎం జగన్

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్త ప్రతినిధి:** రైతు భరోసా (ఆర్బీకె)ల స్థాయిలోనే రైతులకు రుణాలు అందించే దిశలో ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. రైతులకు వ్యవసాయపెట్టుబడులకు సమీపంలోనే రుణాలందించాలని సిఎం జగన్మోహనరెడ్డి నిర్ణయించారు. ఆ దిశలో రైతు భరోసా కేంద్రాల్లో పలు సంస్కరణలు అమలులోకి వచ్చాయి.రైతు భరోసా కేంద్రాలంటే గ్రామాల్లో బహుళ ప్రయోజనకరమైనవి ఉండాలన్నదే సిఎం జగన్ కీలకంశంగా భావిస్తున్నారు. ఆర్థిక ప్రయోజనాలను అన్ని సదుపాయాలను కల్పించాలని సిఎం జగన్మోహనరెడ్డి కీలకాదేశం. సమాచార పౌర సంబంధాలశాఖ, సహకార శాఖ అధికారులు అందించిన సమాచారాన్ని అనుసరించి రైతులకు పంటపెట్టుబడి అవసరాలకు అనుగుణంగా ఆర్థిక లావాదేవిలు రైతు భరోసా కేంద్రాల ద్వారా జరగాలని సిఎం జగన్ ఆదేశించారు.ఆర్బీకెల్లో బ్యాంకింగ్ కరస్పాండెంట్లు ఉన్నారని, ఆ స్థాయిలో ఈ క్రాప్ జరుగుతోందని తెలిపారు. ప్రతి రైతు భరోసా కేంద్రం(ఆర్బీకె) పరిధిలో గిడ్డంగులు, గ్రేడింగ్,సార్టింగ్ యంత్ర పరికరాలు అందుబాటులో ఉంటాయన్నారు.తన వద్ద ఫలానా పంట ఉందని రైతులు రైతుభరోసా కేంద్రాలకు సమాచారం ఇస్తారన్నారు. ఆ సమాచారం నేరుగా సెంట్రల్ సర్వర్‌కు చేరాలన్నారు.ఈ ... జరిగే విధంగా చూడాలన్నారు. కనీస గిట్టుబాటు ధరకన్నా తక్కువ ధరలకు అమ్ముకునే పరిస్థితులు ఉంటే ధరల స్థిరీకరణ నిధి ద్వారా ఆదుకోవాలన్నారు. ఇందుకు సంబంధించిన సాఫ్ట్‌వేర్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకుని రావాలని అధికారులకు ఆదేశాలిచ్చారు.

అంటే ఖరీఫ్ పంట చేతికి వచ్చేనాటికి ఈ మొత్తం ప్రక్రియను అమలులోకి తీసుకుని రావాలన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయదలిచిన గోదాములు తదితర అంశాలపై సిఎం జగన్‌కు అధికారులు పలు అంశాలకు సంబంధించిన సమాచారాన్ని అందించారు.గత సమావేశాల్లో సిఎం ఇచ్చిన ఆదేశాల ప్రకారం గోదాముల మ్యాపింగ్‌ను వివరించారు. దశలవారిగా కాకుండా ఒకే సారి గోదాముల నిర్మాణం చేపట్టాలని సిఎం జగన్ స్పష్టం చేసారు. రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించే ప్రక్రియలో వాటిని నిల్వచేయడం కోసం విధిగా ప్రతి మండలంలో శీతల గిడ్డంగి, శీతల గదులు ఉండాలన్న మన లక్ష్యం ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. గోదాములకు, శీతలగిడ్డంగులకు, శీతలగదుల నిర్మాణం, ఇతర సదుపాయా ≫2



శనివారం రాత్రి చంద్రుడి కక్ష్యలోకి చంద్రయాన్ ప్రవేశించిన దృశ్యం

# జాబిలి కక్ష్యలోకి చంద్రయాన్-3

## 18 రోజులపాటు చంద్రుని కక్ష్యలోనే

### లక్షల కిలోమీటర్ల దూరాన్ని దాటి చంద్రుని వైపు క్షేమంగా పయనం

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 5 ప్రభాతవార్త:** అంతరిక్షంలో మరో అద్భుతం చోటుచేసుకుంది. జాబిలి పరిశోధనలకు ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్-3 లక్షల కిలోమీటర్లు అధిగమించి చంద్రుని కక్ష్యలో ప్రవేశించింది. శనివారం రాత్రి 7.00 గంటలకు చంద్ర కక్ష్యలో ప్రవేశించిన క్షణం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు ≫2

## టిటిడి చైర్మన్‌గా

# మళ్లీ భూమన

### తిరుమలేశుని సేవకు రెండోసారి నియామకం

### అందరిలో ఒకడిగా సేవలందిస్తానని వెల్లడి



**పి.పద్మనాభమ్/తిరుమల:**
తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలిలో సభ్యుడుగా కొనసాగుతున్న కరుణాకర్‌రెడ్డి రెండవసారి టిటిడి పాలకమండలి ఛైర్మన్‌గా నియమితులయ్యారు. భక్తుల సేవకు పునరంకితమవడం తనకు దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కల్పించిన అవకాశంగా భావిస్తున్నారు. టిటిడి ఛైర్మన్ హోదాలో అటు అధికారులతో ఇటు పాలకమండలి సభ్యులతో కలసి అందరిలో ఒకడిగా సేవలందించేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తానని వెల్లడించారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో 2006వ సంవత్సరం నుండి 2008 వరకు టిటిడి ఛైర్మన్‌గా పనిచేశారు. అప్పట్లోనే టిటిడి ఉద్యోగుల సంక్షేమానికి, సామాన్యభక్తులకు మెరుగైన స్వామివారి దర్శనం కల్పించడం, శీఘ్రదర్శనం పేరుతో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశదర్శనం టిక్కెట్లు, సర్వదర్శనం టోకెన్లు ప్రవేశపెట్టడం జరిగింది. అంతేగాక ఉమ్మడిరాష్ట్రంలో మారుమూల గ్రామాల్లో కూడా స్వామివారి వైభవాన్ని దశదిశలా వ్యాపింపజేసేందుకు కల్యాణోత్సవాలు, దళిత గోవిందం, కల్యాణమస్తు వంటి కార్యక్రమాలను నూతనంగా ప్రవేశపెట్టి సామాన్యజనం పరవశించేలా పాలన సాగించారు.

తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేసే ఉద్యోగులు ప్రతి ఒక్కరూ శనివారంరోజు సాంప్రదాయ దుస్తులు ధరించి విధులకు హాజరయ్యేలా చూశారు. కొంతకాలం తిరునామం ధరించి ఉద్యోగులు విధులకు వచ్చేలా తనవంతు అమలుచేశారు. అప్పట్లోనే టిటిడి ఉద్యోగులకు సొంత ≫2



## రాష్ట్రంలో సామాన్యులు బతికే పరిస్థితి లేదు

### - పవన్ కల్యాణ్

**విజయవాడ, ఆగస్టు5, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సామాన్యులు బతికే పరిస్థితులేవని జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అరాచక విధానాలు ప్రబలుతున్నాయన్నారు. రాష్ట్రంలో జీవించాలంటే రౌడీయిజం చేయాలా? అనే ప్రశ్నలు తలెత్తున్నాయన్నారు.పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఎన్ఆర్ఐ జనసేన గల్ఫ్ విభాగ సభ్యులతో పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు.పార్టీకి ఎన్ఆర్ఐ గల్ఫ్ విభాగం రూ.కోటిని విరాళంగా అందించింది, కౌలు రైతు భరోసాయాత్రకోసం మరో రూ.1.10 లక్షలు విరాళంగా అందించారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ రౌడీయిజం చేయగలిగిన వాడే రాజకీయ నాయకుడు అనుకోవాలా?అని ప్రశ్నించారు.కరుడు గట్టిన చట్టా లున్న దేశాల్లోను సామాన్యులు ≫2

# 'వర్క్ ఫ్రం హోం' తెస్తా

### రాష్ట్రంలో వచ్చేది టిడిపి ప్రభుత్వమే..

### హైటెక్ సాంకేతికతను అందరికి అందుబాటులోకి తెస్తా

### శ్రీకాళహస్తి బహిరంగ సభలో చంద్రబాబు


శనివారం శ్రీకాళహస్తి బహిరంగసభలో ప్రసంగిస్తున్న చంద్రబాబు నాయుడు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 5 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే. నాడు తెలంగాణాను హైటెక్‌గా మార్చాను. అలాగే అంధ్ర ప్రదేశ్‌ను తీర్చి దిద్దాలనుకున్నా.కానీ అమ్మ చెల్లెల్లు,తమ్ముళ్ల గుర్తించలేదు.రాబోవు రోజుల్లో ప్రపంచ దేశాలను ఆకర్షిస్తాను. 'ఆంధ్ర ప్రదేశ్‌లోని' విజ్ఞానాన్ని సద్వినియోగం చేయటానికి 'వర్క్ ఫ్రం హోం' వ్యవస్థను తెస్తామని తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అశేష జనవాహిని ఉద్దేశించి సుమారు గంటన్నర సేపు చంద్రబాబునాయుడు అనర్గళంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా బేరివారి మండపం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభకు నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి అధ్యక్షతన బహిరంగ సభను ఏర్పాటు చేసారు.

**యువగళం: 20లక్షల ఉద్యోగాలు:**
రాబోవు రోజుల్లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని వచ్చిన తరువాత చదువుకున్న పిల్లలకు 20లక్షల ఉద్యోగాలు అందిస్తాం. మన పిల్లలు అమెరికా వెళ్లి అక్కడ అమెరికన్ల కన్నా ఎక్కువ సంపాదిస్తున్నారు. మన సంపదను మన ప్రాంతం నుంచే ఉంచి ప్రపంచ దేశాల్లో పేరు ప్రఖ్యాతుల్ని చాటుతాము.అందుకే రాబోవు రోజుల్లో 'వర్క్ ఫ్రం హోం' వ్యవస్థను అమలుచేస్తామని చంద్రబాబునాయుడు వివరించారు. 2047లో భారతదేశం నెంబర్ వన్ అవుతుందని, ప్రపంచంలోనే భారతీయులు ఉంటారని తెలిపారు.అందులో 30శాతం తెలుగు జాతి ఉంటుందన్నారు.పిల్లల భవిష్యత్తు నా బాధ్యత. జాబ్ రావాలంటే బాబు రావాలి. నాడు నేను టెక్నాలజిని తీసుకొస్తే నేడు పరిపాలిస్తున్న దుర్మార్గుడు దానిని దుర్వినియోగం చేస్తున్నాడు.ముఖ్యమంత్రి సంతకాలను డిజిటల్‌లో ఫోర్జరీ చేస్తే పట్టించుకోలేదంటే ఈ పరిపాలనలో అవినీతి ఎలా ఉందో గుర్తించుకోవాలన్నారు.

**గోదావరి జలాలతో సీమ సస్యశ్యామలం:**
గోదావరి జలాలను తీసుకొచ్చి రాయలసీమను సస్యశ్యామలం చేయాలన్నది లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించామన్నారు. సీమలోని ≫2



# 24 మంది జడ్జిల బదలీ

### 'సుప్రీం' కొలీజియం నిర్ణయం

### ఇంత అధికంగా జడ్జిల మార్పు అసాధారణం

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** దేశవ్యాప్తంగా ఒకేసారి 24 మంది హైకోర్టు న్యాయమూర్తులను బదలీలు చేస్తూ సుప్రీంకోర్టు కొల్లిజియం నిర్ణయం తీసుకుంది. ఒకేసారి భారీ స్థాయిలో న్యాయమూర్తులను బదలీచేయడం అత్యంత అరుదయిన సంఘటనగా చెప్పాలి. ఎపి, తెలం గాణ, పంజాబ్, గుజరాత్, అలహాబాద్; పాట్నాతో సహా పలురాష్ట్రాల హైకోర్టుల్లో పనిచేస్తున్న జడ్జిల బదలీలను ప్రతిపాదించినట్లు సమాచారం. చీఫ్‌జస్టిస్ వైవిచంద్రచూడ్ నేతృత్వంలోని కొల్లిజియం ఈమేరకు కేంద్ర న్యాయ శాఖకు సిఫారసులు పంపించింది. కొల్లీజియం ప్రతిపాదిత అంశాల్లో ఒకటిగా న్యాయమూర్తుల బదలీ అంశంకూడా ఉంది. బదలీకి సంబం ధించినలేఖలు కూడా న్యాయ ≫2

## గ్రామ పంచాయతులకు

# కేంద్రం నిధులు నిల్!


శనివారం న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో ప్రసంగిస్తున్న ఎపి పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు వైవిబి రాజేంద్రప్రసాద్

### విధులు, నిధులు నేరుగా సర్పంచ్‌లకు అందాలి

### ఎపి పంచాయతీ ఛాంబర్ అధ్యక్షుడు వైవిబి రాజేంద్రప్రసాద్

### 16 డిమాండ్ల పరిష్కారం కోసం ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద సర్పంచ్‌ల సంఘం భారీ ధర్నా

**అమరావతి, ఆగస్టు 5, ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్రప్రభుత్వం పంపిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం, సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మా గ్రామ ప్రజలకు , సర్పంచ్‌లకు నిధులు అందకుండా సైంధవుడిలా అడ్డుపడి దిగమింగుతున్నారని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు వైవిబి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు.. శనివారం న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఉదయం నుంచి ధర్నా నిర్వహించారు.. ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు వానపల్లి లక్ష్మీముత్యాలరావు, రాష్ట్రప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ప్రధాన కార్యదర్శి పగడాల రమేష్ నాయకత్వంలో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన సర్పంచ్‌లు ధర్నా నిర్వహించారు.

ఈసందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడారు.రాష్ట్రంలోని 12,918 గ్రామ సర్పంచ్‌ల తరపున కేంద్ర ప్రభుత్వానిన మేము ఒకటే డిమాండ్ చేస్తున్నామని అన్నారు.. ప్రధాన మంత్రి మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా వెంటనే జోక్యం చేసుకుని మా గ్రామా ప్రజల మనోభావాలను గౌరవించి మా గ్రామాల అభివృద్ధికోసం మా గ్రామీణ ప్రజల సంక్షేమంకోసం మా సర్పంచ్‌ల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే విధంగా మా నిధులను, అధికారాలను మాకు వెంటనే తిరిగి సర్పంచ్‌ల ఖాతాలో జమ చేయించే విధంగా కేంద్రప్రభుత్వం జోక్యం చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వంపై మేంఇచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సర్పంచ్‌ల ధర్నా కార్యక్రమానికి ఎంపి రఘురామకృష్ణంరాజు, రాజ్యసభసభ్యుడు కనకమేడల రవీంద్రకుమార్ ≫2

## మళ్లీ కరోనా మహమ్మారి కలకలం! 9లో


గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు టిడిపి నాయకులు ప్రభుత్వంపై ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

## అరాచక విధానాలతో

# ప్రజలు బెంబేలు

### గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన టిడిపి నేతలు

**విజయవాడ, ఆగస్టు 5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ అరాచక విధానాలతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు తెలుగుదేశం పార్టీ నాయకులు పిర్యాదు చేసారు. విపక్షాల కార్యక్రమాలను, సభలను ప్రభుత్వమే ఉద్దేశ పూర్వకంగా భగ్నం చేయిస్తోందని ఆరోపించింది.,శనివారం రాజ్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీరును టిడిపి జాతీయ కార్యదర్శి వర్ల రామయ్య నేతృత్వంలో శాసన సభ్యులు నిమ్మల రామానాయుడు, గద్దె రామ్మోనరరావు, ఎంఎల్‌సీ పర్చూరి అశోక్‌బాబు, మాజీ ఎంఎల్ఏ బొండా ఉమా కలుసుకున్నారు.రాష్ట్రంలో తాజా పరిస్థితులపై ఆయనకు వినతి పత్రం అందజేసారు.శుక్రవారం పుంగనూరు ఘటనపై ఫిర్యాదు చేసారు.ఇందుకు సంబంధించిన దాడుల వీడియో క్లిప్పింగ్‌లు,ఫోటోలను గవర్నర్‌కు అందజేసారు. వైకాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని వినతి పత్రంలో ఆరోపించారు.ప్రశ్నిస్తే దాడులు, హత్యలు చేస్తున్నారంటూవివరించారు. గవర్నర్‌ను ≫2



శనివారం న్యూఢిల్లీలో 'గ్రంథాలయాల పండుగ'ను ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము

# నిధులు ఇవ్వకపోవడంతో సర్పంచ్‌లు ఆత్మహత్య

## తెలంగాణ శాసనసభా పక్ష నేత భట్టి విక్రమార్క

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభవార్త:** రాష్ట్రంలోని పంచాయితీలో చేసిన పనులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడం లేదని కాంగ్రెస్ పక్ష నేత భట్టి విక్రమార్క ఆరోపించారు. పల్లె, పట్టణ ప్రగతిపై శాసనసభలో శనివారం జరిగిన చర్చలో పాల్గొని మాట్లాడుతూ కేంద్రం ఇస్తున్న నిధులను మళ్లిస్తోందని, అదే సమయంలో పంచాయితీల్లో చేసిన పనులకు బిల్లులు విడుదల చేయడం లేదన్నారు. పంచాయితీల్లో చేపట్టిన పనులకు అప్పులు చేసి సర్పంచ్‌లు వాటిని పూర్తి చేస్తున్నారని చెప్పారు. అయితే వాటికి నిధులు విడుదల చేయకపోవడంతో అప్పుల పాలై ఆర్థిక సమస్యలతో మానసిక వ్యధతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నా రని పలు సంఘటనలను గుర్తు చేశ దృష్టికి తీసుకువచ్చారు. మరికొందరు ఆత్మహత్య ప్రయత్నానికి పాల్పడిన వాటిని ఉదహరించారు. అలాగే వివిధ పనులకు ప్రభుత్వ, భూస్వాముల భూములను తీసుకోకుండా బలహీనవర్గాల వారి భూములను లాక్కోవడం సరికాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. అదేవిధంగా పంచాయితీలకు కేంద్రం ఇస్తున్న నిధులను కరెంటు బిల్లులు తదితర వాటికి మళ్లిస్తున్నారని ఇది కరెక్ట్ కాదన్నారు. పంచాయితీలను ఇబ్బంది పెట్టకుండా నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే పట్టణ ప్రగతి అంటున్నారని, ట్రాక్టర్ డ్రైవర్లకు కూడా జీతాలు ఇవ్వలేకపోతున్నారని విమర్శించారు. కేంద్ర నిధుల విడుదల విషయమై శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేయాలని సూచించారు. పట్టణాల్లో ఉపాధి అవకాశాలు కల్పించడం లేదన్నారు. ప్రధానంగా హైదరాబాద్ నగరానికి ఉత్తర ప్రాంతాల నుండి ఉపాధికై వస్తుంటారని తెలిపారు. హైదరాబాద్‌ను డల్లాస్‌లా మార్చుతామని ప్రభుత్వం అంటోందని, ఉపాధి అవకాశాలపై దృష్టిసారించడం లేదని చెప్పారు. ఏం చేసినా కాంగ్రెస్ హయంలోనే చేశారని తెలిపారు. తమ హయంలో ప్రధానంగా హైదరాబాద్‌లో వివిధ సంస్థలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించామని, అలాగే నగరానికి అభివృద్ధి చేశామని వివరించారు. కానీ హైదరాబాద్‌ను రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేసిందని చెప్పుకోవడం సరికాదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన అభివృద్ధి మీ వల్ల కాదని, మా వల్ల అని తెలిపారు. అవుటర్ రింగ్ రోడ్‌ను 30 ఏళ్లకు ఒక ప్రైవేటు కంపెనీకి దారాదత్తం చేస్తున్నా రనిఆరోపించారు. భవిష్యత్‌కు ఉపయోపడే పనులు చేయకుండా వచ్చే 30 ఏళ్ల ఆదాయాన్ని ఇప్పుడే వసూలు చేస్తే వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చే కాంగ్రెస్‌కు ఆదాయం ఎలా వస్తుందని నిలదీశారు.

# రైతులకు రుణ 'భరోసా'

లకు మనం రూ.నాలుగువేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు.ఇందుకు సంబంధించి సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డిపిఆర్)లను చాలావరకు సిద్ధం చేసినట్లు తెలిపారు..వరిత్రలో ఒక విప్లవాత్మకమైన మార్పుకు ఇది నాంది రైతు భరోసా కేంద్రాల అన్నారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఈక్రాపింగ్‌తో పాటు,మార్కెటింగ్, గిట్టుబాటు ధర చెల్లింపు, ధరలస్థిరీకరణ నిధితో ప్రభుత్వమే వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్ల వంటి సదుపాయాలు అందుబాటులోకి వస్తాయన్నారు. ముఖ్యంగా రైతులకు ఈ కేంద్రాల్లో నాణ్యమైన విత్తనాలు,పురుగుమందులు,ఎరువులు,ఆక్వాఫీడ్,పశువుల దాణా సరఫరా లభిస్తాయన్నారు. వాటి నాణ్యతకు ప్రభుత్వమే గ్యారంటీగా నిలిచే విధంగా ల్యాబ్‌లు, విత్తనకేంద్రాలు ఉంటాయన్నారు. ఇక్కడ,పశుసంవర్ధక సేవలు లభిస్తాయన్నారు. మార్కెటింగ్ ఇంటెలిజెన్స్‌ద్వారా ఎప్పటికప్పుడు ఈ కేంద్రాలకు ధరవరలపై సమగ్ర సమాచారం లభిస్తుందన్నారు. రైతులకు సాగు,సస్యరక్షణ చర్యలతో పాటు,ఆధునిక వ్యవసాయ విజ్ఞానానికి సంబంధించి ఇక్కడ శిక్షణ ఇస్తారన్నారు.ఇంటి గ్రెటెడ్ కాల్ సెంటరు నెంబరు 155251 ద్వారా రైతులకు సలహాలు,సూచనలు లభిస్తాయని తెలిపారు.ప్రతి వైఎస్సార్ రైతు భరోసా కేంద్రంలోను గోదాములు నిర్మించాలని స్పష్టం చేసారు.ఆర్‌బికెల్లో నిర్మించే గోదాములు, సార్టింగ్, గ్రేడింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడం వలన రూ.350కోట్లు వ్యయం అవుతుందని అధికారులు అంచనా వేసి,ఆ వివరాలను సిఎం జగన్ తెలిపారు.గ్రైతులు ఆర్థికంగా నిలద్రొక్కునేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చుకైనా వెనుకంజ వేయదని స్పష్టం చేసారు.రాష్ట్రంలో అతిపెద్ద ఆదాయ వనరుగా వున్న వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ కీలక లక్ష్యమన్నారు., రైతులకు ఉద్యానపంటలలో పాటు అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మంచి గిట్టుబాటుధరను అవసరమైతే ప్రభుత్వమే అందిస్తుందన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు రూ.4వేల కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు.వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ గోదాములు,శీతల గిడ్డంగుల నిర్మాణంతో సహా వివిధ సంక్షేమ పథకాల అమలు,రైతు భరోసా కేంద్రాల పనుల పురోగతిపై అధికారులను నుంచి అప్డేట్ సమాచారాన్ని తీసుకున్నారు.రాష్ట్ర సమాచార శాఖ.సీఎంవో ద్వారా లభించిన సమాచారాన్ని ఆసనరించియా అంశాలపై ఆయన అధికారులకు మార్గదర్శకాలు ఇస్తూ మన ప్రభుత్వం అంటే రైతు పక్షపాతి నమ్మకం రైతుల్లో సడలనివ్వకూడదన్నారు.కష్టమొస్తే మనకు ప్రభుత్వం అండగా ఉంటుందనే నమ్మకాన్ని వారికి చేతల రూపంలో కలిగించాలన్నారు.రైతుల సంక్షేమం కోసం ఎంత ఖర్చుపెట్టడానికైనా ప్రభుత్వం వెనుకంజ వేయదన్నారు,రైతుకు అవసరమైన సమయంలో సాయం అందాలని విత్తనం నుంచి పంట అమ్మకం వరకు అడుగడుగునా తోడుగా ఉంటున్నామన్నారు. గ్రామాల్లో ఏదీ కావాలన్నా లంచలేకుండా పనులు చేసుకోవచ్చునన్నారు.రైతుల ఉత్పత్తులలో స్థానిక మార్కెట్లు,జనతా బజార్లు ద్వారా కనీసం 30శాతం విక్రయాలు జరగాలని సిఎం జగన్ అన్నారు.మిగిలిన 70శాతం పంటలను విక్రయించే దుకు మార్కెటింగ్‌శాఖ కృషి చేయాలన్నారు.

# బతికే పరిస్థితి లేదు

స్వేచ్ఛగా జీవించవమ్మ న్నారు.మనదేశంలో,రాష్ట్రంలో ఆ పరిస్థితులులేవన్నారు.అటువంటి వాతావరణాన్ని ఇక్కడ కల్పించారన్నారు.అన్యాయం జరిగితే ఎవ్వరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితులున్నాయన్నారు.మన దేశంలో మనకున్న స్వేచ్ఛ కోల్పోకూడదన్నదే తన లక్ష్యం అన్నారు. రాష్ట్రంలో చట్ట నిబంధనలు పాటించాలని .అలాగని వారికి భంగం కలిగిస్తే,అన్యాయం జరుగుతున్నప్పుడు గట్టిగా ప్రతిఘటించాలన్నారు.అటువంటి రాజకీయ వ్యవస్థ రాష్ట్రంలో తీసుకుని రావాలన్నదే తన తాపత్రయమన్నారు. విదేశాల్లో ఉన్నవారంతా తిరిగి స్వదేశానికి వచ్చే పరిస్థితులు కల్పించాలన్నారు. కుల దూషణలు చేసే వారు, ఇష్టం వచ్చినట్లు మాట్లాడే వారే రాజకీయ నాయకులుగా ఉన్నారన్నారు.ఇటువంటి పరిస్థితులున్నప్పటికి అధిగమించి ఒక తరం కోసం నా నేల కోసం ఆశాకిరణం అని ఆఖరి శ్వాస వరకు నా నేల కోసం నిలబడటానికి రాజకీయాల్లోకి వచ్చానని పవన్ కల్యాణ్ తెలిపారు.గల్ఫ్ దేశాల్లో బతకలేనిపక్షంలో మనం మన దేశంలో ఎందుకు బతకలేమన్నారు.ఏ మతమైనా,ఏ కులం అయితే ఎంటీ?మా తరఫున సమాజానికి మేము ఏమివ్వగలగన్న ఆలోచనలు నుంచే పార్టీని స్థాపించానన్నారు.10ఏళ్లు నిలబడి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారన్నారు.ప్రజల్లో ఇప్పుడు 100శాతం గుర్తి ంపు వస్తుందన్నారు.జనసేనకు మద్దతు ఇచ్చేవారు బలీయంగా పోరాడగలిగు వారై ఉండాలన్నారు.ఆర్థికంగాను గట్టి స్తోమత కలిగి ఉండాలన్నారు.అలా లేకపోతే మనలను బతకనివ్వరన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు.దాడులకు పాల్పడుతునా న్నరన్నారు.సీఎం జగన్ వచ్చే ఎన్నికల్లో ఆ పదవిలో ఉండరన్నారు.


శనివారం అసోంలోని కోక్రాఝర్‌లో 132వ డ్యూరాండ్‌కప్ ప్రారంభం సందర్భంగా క్రీడాకారులతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్

# జాబిలి కక్ష్యలోకి చంద్రయాన్-3

ఉత్సాహంతో ఆ దృశ్యాలను వీక్షించారు. బెంగళూరులోని ఇస్రోకు చెందిన టెలిమెట్రి అండ్ టెలికమాండ్ ట్రాకింగ్ కేంద్రం నుంచి శాస్త్రవేత్తలు చంద్రయాన్-3ని నియంత్రించారు. చంద్రుని పరిశోధనల కోసం భారత శాస్త్రవేత్తలు రూపొందించి ప్రయోగించిన మూడవ ఉపగ్రహం ఇది. జూలై 14న శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఎల్‌వీఎం3 ఎం4 రాకెట్ ద్వారా అంతరిక్ష కక్ష్యలోకి ప్రవేశపెట్టిన చంద్రయాన్-3 అప్పటి నుంచి అంచెలంచెలుగా చంద్రుని వైపు దూసుకెళ్లింది. చంద్రయాన్-3లోని ద్రవ ఇంధన ఇంజన్‌ను భూకేంద్రాలనుంచి ఎప్పటికప్పుడు మండిస్తూ రైజింగ్ ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేసిన శాస్త్రవేత్తలు శనివారం సాయంత్రం వరకు దాన్ని సక్రమమైన మార్గంలోనే మళ్లించారు. ఈ నెల 1న తెల్లవారు జామున భూమి చుట్టూ ప్రక్రియలు పూర్తి చేసుకొని చంద్రుని వైపు మళ్లిన చంద్రయాన్-3 మూడు లక్షల కిలోమీటర్లకు పైగా ప్రయాణించింది. ట్రాన్స్ లూనార్‌ఇంజక్షన్ (టీఎల్‌ఐ) అనే ప్రక్రియ ద్వారా చంద్రయాన్-3ని జాబిలికి చేరుకునే మార్గం (లూనార్ ట్రాన్స్‌ఫర్ ప్రాజెక్టరీ) లోకి ఇస్రో విజయవంతంగా ప్రవేశపెట్టారు. అప్పటి నుంచి అది జాబిలి దిశగా పయనించి శనివారం సాయంత్రానికి శాస్త్రవేత్తల నమ్మకానికి అనుగుణంగా చంద్రుని కక్ష్యలో చేరింది. లూనార్ ఆర్బిట్ ఇంజక్షన్ (ఎల్‌ఓఐ) అనే ప్రక్రియతో ఇస్రో చంద్రయాన్-3ని జాబిలి కక్ష్యలోకి ప్రవేశపెట్టింది.

**ఈ నెల 23న జాబిలి దక్షిణ ధ్రువంపైకి...**

చంద్రయాన్-3 ఇక జాబిలి దక్షిణ ధ్రువంపైకి దిగి పరిశోధనలు చేయడమే మిగిలింది. ప్రస్తుతం చంద్ర కక్ష్యలో చేరిన చంద్రయాన్-3 చంద్రునికి దూరం నుంచి ప్రదక్షిణలు ప్రారంభించి క్రమేణా దగ్గరగా ప్రదక్షిణలు చేసి స్థాయికి చేరుతుంది. ఈ నెల 17న చంద్రునికి అత్యంత సమీప కక్ష్యలో అంటే కేవలం 100 కిలోమీటర్ల సర్కిల్‌లో పరిభ్రమిస్తుంది. అనంతరం ఈనెల 23న చంద్రుని దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ అయితే అమెరికా, రష్యా, చైనాల తర్వాత ఈ ఘనత సాధించిన నాలుగవ దేశంగా భారత్ అవతరిస్తుంది. చంద్రునిపై దిగిన చంద్ర యాన్-3లోని రోవర్, ల్యాండర్‌లు ఒక లూనార్‌డే (అంటే మన 14 రోజులతో సమానం) చంద్రునిపై పరిశోధనలు చేసి భూ కేంద్రాల్లోని శాస్త్రవేత్తలకు సమాచారం అందిస్తుంది. దీనికోసమే భారత శాస్త్రవేత్తలు రేయింబవళ్లు కళ్లల్లో ఒత్తులేసుకొని ఎదురు చూస్తున్నారు.

# నిధులు నిల్!

పాల్గొని ప్రసంగిస్తూ సర్పంచ్‌ల సమస్యలు వారి వ్యక్తిగతమైనవి కావని రాష్ట్రంలోని ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నమూడు కోట్ల 50లక్షల మంది గ్రామీణ ప్రజల తరఫున పోరాడుతున్నారని అన్నారు. వానపల్లి ముత్యాలరావు మాట్లాడుతూ, ఏపిలోని 12,918గ్రామ పంచాయతీల్లో దొంగలు పడ్డారని, ప్రధాని మోదీ దీనిపై విచారణ జరిపి మా పంచాయతీ నిధులు మాకు ఇప్పించాలని, అదేవిధంగా రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన మా సర్పంచ్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ, మా రాష్ట్రప్రభుత్వం గ్రామవలంటీర్లను, సచివాలయ కన్వీనర్లను నియమించిందని, అలాగే మా సర్పంచ్‌ల న్యాయబద్ధమైన 16 డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞప్తిచేశారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:05/08/23

DAY - SINGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 516479
2nd Prize Rs.7000/- 11842
3rd Prize Rs.3500/-
05549 06295 23241 28274 40883
51059 52758 56326 74250 90617
4th Prize Rs.200/-
0701 1496 1614 2447 3352 3636 5602
6407 7520 9516
5th Prize Rs.100/-
1419 1590 1749 2620 3816 5783 7766
9189 9230 9458
6th Prize Rs.50/-
0345 1701 2850 4201 6089 7711 9193
0395 1751 2878 4229 6106 7735 9217
0663 1762 2905 4347 6316 8024 9414
0758 1840 2976 4353 6396 8077 9490
0774 1959 2998 4401 6460 8129 9491
0834 2018 3078 4518 6496 8201 9545
1267 2172 3415 4587 6497 8292 9560
1358 2446 3626 4682 6580 8348 9773
1452 2583 3693 5006 6706 8516 9810
1480 2648 3720 5094 6751 8705 9991
1529 2677 3741 5278 6773 8865
1565 2720 3993 5385 7111 8942
1578 2739 4076 5466 7293 8974
1606 2795 4079 5561 7411 9007
1659 2822 4128 5857 7542 9106

DAY - KUIL SERIES Dr No:198
1st Prize Rs.100000/- 391991
2nd Prize Rs.7000/- 40364
3rd Prize Rs.3500/-
16849 19873 32364 45536 57367
60358 67643 80400 90404 90493
4th Prize Rs.200/-
1598 2187 2595 2761 3909 6637 6977
7175 7666 7793
5th Prize Rs.100/-
0819 1146 2417 2480 4793 7342 7360
7839 8813 8975
6th Prize Rs.50/-
0092 1228 3531 5149 6404 7966 9225
0162 1419 3612 5163 6503 7993 9232
0352 2072 3633 5210 6518 8023 9440
0361 2108 3646 5342 6554 8253 9506
0474 2190 4031 5430 7007 8282 9624
0519 2492 4490 5538 7064 8314 9635
0716 2602 4783 5598 7125 8348 9691
0757 2787 4784 5818 7191 8401 9774
0824 2823 4807 5895 7199 8505 9779
0890 3101 4832 5908 7379 8796 9918
0980 3133 4891 5927 7472 8829
1085 3225 4902 6041 7520 8899
1109 3360 4987 6124 7683 8978
1122 3411 5099 6182 7706 9057
1213 3472 5120 6372 7958 9146

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:05/08/23

DAY - ROSA SERIES Dr No:198
1st Prize Rs.100000/- 437576
2nd Prize Rs.7000/- 17199
3rd Prize Rs.3500/-
00232 31908 35581 40055 61207
65397 68402 70299 77855 86520
4th Prize Rs.200/-
3076 3173 3646 5812 6062 6626 7627
8463 9395 9812
5th Prize Rs.100/-
0771 0926 1178 2437 2891 3139 7531
7666 8180 8398
6th Prize Rs.50/-
0093 1720 3430 4339 5853 7643 9236
0110 1733 3438 4452 5904 7656 9262
0198 1883 3546 4702 6145 7710 9275
0264 1994 3553 4743 6205 7768 9324
0274 2017 3605 4767 6215 7912 9394
0474 2064 3717 4806 6244 8077 9410
0595 2465 3750 4837 6317 8110 9413
0606 2529 3816 4917 6632 8164 9455
0692 2621 3949 5374 7153 8192 9547
0910 2764 3969 5562 7427 8446 9628
0914 2858 4146 5588 7434 8578
0961 2888 4193 5720 7521 9058
1200 2909 4200 5764 7523 9064
1496 3036 4245 5813 7566 9095
1706 3352 4282 5840 7641 9101

DAY - DEAR SERIES Dr No:198
1st Prize Rs.100000/- 947382
2nd Prize Rs.7000/- 44219
3rd Prize Rs.3500/-
02926 10888 29871 32842 36238
56960 73409 75713 78598 80000
4th Prize Rs.200/-
0194 0967 1279 1683 2050 2543 3061
3398 5995 7429
5th Prize Rs.100/-
0682 1766 2669 3894 4462 5001 5670
7145 8362 8534
6th Prize Rs.50/-
0118 1391 3600 5164 6284 7724 8737
0477 1543 3745 5322 6352 7733 8803
0579 1700 3794 5549 6371 7783 8839
0695 1712 4030 5554 6555 7854 9179
0745 2005 4084 5648 6595 7858 9595
0784 2009 4323 5813 6672 7868 9598
0821 2139 4600 5860 6810 7919 9609
0852 2438 4615 5891 7003 7939 9746
0928 2439 4653 5909 7014 8142 9839
0959 2552 4779 6007 7242 8207 9879
0988 2823 4925 6017 7302 8209
1057 3078 4928 6107 7337 8356
1198 3115 5047 6109 7368 8372
1232 3209 5065 6241 7369 8566
1259 3281 5126 6258 7647 8692

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:05/08/23

DAY - THANGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 796458
2nd Prize Rs.7000/- 28013
3rd Prize Rs.3500/-
08014 18448 25314 25800 51694
56217 88356 90561 91766 93580
4th Prize Rs.200/-
2690 3201 3346 3879 4405 5098 5774
6945 7453 7511
5th Prize Rs.100/-
1178 2590 2635 4190 4780 5581 5878
5962 6592 7502
6th Prize Rs.50/-
0020 1525 3302 5523 6826 7697 9392
0021 1571 3434 5576 7018 7860 9425
0216 1759 3593 5625 7033 7862 9440
0304 1786 3817 5641 7063 8001 9471
0335 1822 3865 5690 7090 8249 9633
0357 1877 4064 5796 7128 8299 9648
0360 1945 4090 5917 7144 8338 9682
0483 2234 4121 6106 7170 8536 9778
0491 2591 4346 6265 7172 8626 9861
0709 2629 4490 6412 7304 8637 9906
0819 2733 4885 6433 7311 8710
1002 2776 4939 6541 7317 8733
1074 2960 4998 6564 7355 8925
1100 3265 5023 6641 7529 9062
1469 3294 5399 6684 7539 9165

DAY - VAIRAM SERIES Dr No:57
1st Prize Rs.50000/- 598274
2nd Prize Rs.7000/- 68824
3rd Prize Rs.3500/-
09305 47367 61310 69642 73582
73778 74840 78256 84157 86259
4th Prize Rs.200/-
0179 0236 1721 2873 4783 5378 6148
8396 8686 9689
5th Prize Rs.100/-
0588 2836 3255 4440 5105 5703 6620
7656 7941 9411
6th Prize Rs.50/-
0048 1519 2484 3858 5218 7172 8404
0134 1588 2637 3879 5430 7461 8502
0253 1591 2690 3988 5469 7497 8708
0421 1633 2759 4060 5614 7536 8727
0734 1708 2799 4151 5784 7578 9097
0750 1717 2939 4294 5853 7617 9202
0767 1877 2997 4335 5958 7692 9214
0787 1878 3271 4408 6064 7813 9249
0879 1970 3282 4464 6241 7816 9668
0914 2066 3486 4585 6349 7844 9884
0939 2086 3506 4688 6584 7932
1044 2139 3545 4844 6646 7979
1085 2203 3546 5015 6712 8048
1115 2266 3556 5024 6956 8170
1392 2336 3658 5080 6997 8308

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:05/08/23

DAY - NALLANERAM SERIES Dr No:198
1st Prize Rs.50000/- 468612
2nd Prize Rs.7000/- 67463
3rd Prize Rs.3500/-
07438 14968 21080 23596 40606
66511 82791 83499 86202 94776
4th Prize Rs.200/-
1221 1424 3687 6195 6479 6807 9044
9176 9393 9410
5th Prize Rs.100/-
2017 2089 2327 2805 4262 5993 8282
9161 9554 9958
6th Prize Rs.50/-
0054 1529 3307 4324 5348 7684 9020
0169 1541 3325 4393 5912 7768 9357
0209 1782 3341 4429 5943 7836 9376
0270 2037 3614 4436 6286 7862 9507
0342 2119 3643 4473 6868 7921 9542
0403 2158 3730 4542 6877 7975 9644
0420 2225 3745 4665 7118 8037 9726
0423 2406 3766 4669 7250 8299 9743
0485 2555 3873 4704 7272 8459 9798
0498 2607 3926 4738 7344 8535 9944
0517 2760 4036 4750 7458 8651
0531 2807 4182 4761 7515 8669
0976 3041 4248 5022 7544 8887
1037 3200 4255 5025 7596 9003
1088 3263 4304 5055 7631 9007

DAY - MANI SERIES Dr No:57
1st Prize Rs.50000/- 546562
2nd Prize Rs.7000/- 47079
3rd Prize Rs.3500/-
12675 13591 17951 26245 26630
31311 50461 57578 60934 63032
4th Prize Rs.200/-
0620 2174 2246 4374 7275 7584 7640
8931 9138 9323
5th Prize Rs.100/-
0629 0757 1435 1874 5265 6216 6376
8197 8331 9141
6th Prize Rs.50/-
0024 0897 1659 2951 4956 6726 8392
0082 0898 1765 3081 5111 6749 9273
0244 0904 1905 3349 5129 6762 9286
0313 0997 2050 3380 5425 6848 9305
0390 1033 2083 3597 5449 7238 9472
0527 1163 2191 3739 5533 7478 9732
0612 1178 2247 3760 5604 7554 9767
0623 1310 2401 3778 5877 7669 9829
0643 1323 2426 3798 6029 7753 9935
0646 1415 2504 3853 6039 7856 9990
0676 1424 2562 3883 6071 8088
0765 1485 2693 3958 6522 8229
0775 1521 2776 4425 6574 8280
0862 1529 2888 4511 6694 8311
0892 1584 2904 4825 6721 8357

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:05/08/23

DAY - KUMARAN SERIES Dr No:198
1st Prize Rs.50000/- 126730
2nd Prize Rs.7000/- 24112
3rd Prize Rs.3500/-
09547 11485 23085 29408 52008
53895 54850 61790 63118 98949
4th Prize Rs.200/-
0347 1129 1573 2971 3538 4905 4913
4998 5077 6208
5th Prize Rs.100/-
0945 3169 3623 5619 6856 7173 7202
7504 7571 7667
6th Prize Rs.50/-
0101 1134 2238 3363 5356 6389 8677
0142 1146 2319 3622 5533 6594 8744
0209 1331 2348 3701 5560 6848 8745
0226 1349 2544 3773 5595 7195 8752
0412 1424 2612 3878 5676 7234 9169
0421 1475 2620 3998 5788 7494 9501
0474 1508 2635 4161 5853 7715 9517
0550 1514 2705 4207 5901 7766 9692
0569 1555 2886 4390 6041 7778 9873
0575 1710 2911 4408 6042 7858 9988
0615 1764 2935 4799 6131 8064
0674 1828 3121 4906 6136 8068
0781 1875 3124 4924 6225 8101
0823 2047 3184 5057 6293 8474
0841 2054 3362 5349 6354 8620

DAY - VISHNU SERIES Dr No:198
1st Prize Rs.50000/- 937331
2nd Prize Rs.7000/- 68483
3rd Prize Rs.3500/-
09244 13618 19300 23796 58770
60164 60561 81574 83146 92517
4th Prize Rs.200/-
1822 4179 4610 4734 5648 6616 7340
8255 8363 9615
5th Prize Rs.100/-
0732 5129 5437 6094 8462 8922 9066
9235 9571 9770
6th Prize Rs.50/-
0128 1711 3331 4301 5460 7608 9197
0147 1820 3366 4364 5640 7796 9207
0165 2137 3437 4433 5647 7892 9290
0383 2280 3725 4481 6058 8243 9315
0497 2369 3735 4556 6158 8298 9316
0504 2488 3766 4605 6301 8352 9343
0694 2613 3821 4618 6543 8357 9659
0846 2620 3877 4644 6602 8371 9795
0894 2621 3897 4838 6620 8499 9840
0923 2742 4007 4879 6817 8547 9922
1004 2751 4058 5142 6835 8586
1107 2941 4198 5160 7065 8755
1183 2962 4228 5166 7128 8918
1567 2969 4255 5221 7250 8955
1662 3202 4298 5268 7280 8969

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:05/08/23

SWARNALAXMI SERIES Dr No:198
1st Prize Rs.50000/- 192817
2nd Prize Rs.7000/- 46216
3rd Prize Rs.3500/-
13292 24636 35722 46932 57808
68242 79818 81334 81535 92434
4th Prize Rs.200/-
0266 0271 0391 0477 2519 2876 4230
7083 7098 8059
5th Prize Rs.100/-
0417 1887 4046 4205 4595 6095 6655
7698 9112 9611
6th Prize Rs.50/-
0022 1512 3017 4068 5587 7522 9086
0095 1564 3075 4177 5612 7553 9149
0138 1758 3299 4200 5635 7617 9359
0245 1896 3303 4292 6238 7969 9659
0333 2017 3367 4293 6348 8133 9774
0368 2133 3424 4332 6382 8144 9787
0373 2157 3462 4463 6644 8309 9800
0682 2306 3631 4906 6699 8549 9821
0798 2328 3679 4980 6707 8583 9847
0954 2537 3742 5065 6740 8654 9936
0955 2615 3927 5164 6852 8786
0966 2680 3938 5384 7124 8827
1062 2758 3970 5452 7258 8933
1095 2818 3983 5461 7316 9016
1340 2935 4047 5562 7474 9045

DAY - LION SERIES Dr No:57
1st Prize Rs.50000/- 523426
2nd Prize Rs.7000/- 67331
3rd Prize Rs.3500/-
12223 12853 23743 34366 45880
56923 67652 78698 89625 91593
4th Prize Rs.200/-
0375 0444 3273 4631 5749 6629 7573
7675 8771 9629
5th Prize Rs.100/-
0880 1450 3171 5113 5475 5507 6596
7966 8492 8545
6th Prize Rs.50/-
0032 1571 3652 4716 6475 7722 9390
0088 1692 3714 4873 6493 7785 9451
0189 1785 3725 4876 6565 8038 9496
0598 1893 3813 4915 6670 8152 9604
0614 2189 4014 4928 6677 8181 9750
0634 2294 4018 5251 6735 8216 9764
0688 2313 4064 5317 6746 8277 9832
0697 2438 4090 5658 6820 8390 9887
0813 2448 4133 5690 6852 8414 9926
0860 2655 4164 5878 6857 8415 9988
1171 2709 4377 5905 6934 8879
1235 3064 4382 6142 7176 9109
1344 3290 4385 6225 7267 9161
1529 3388 4434 6231 7431 9278
1542 3494 4539 6431 7471 9294

# 'వర్క్ ఫ్రం హోం' తెస్తా

ప్రాజెక్టుల విధ్వంసంపై జనాన్ని చైతన్యవంతుల్ని చేయటానికి యాత్రకు వస్తే అంగళ్ళ వద్ద పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సోదరుడు ద్వారాకానాథ్‌రెడ్డి అంటా వారి పిఎల్ఆర్ కంపెనీ కాంట్రాక్టుల భాగోతం బయటపెడతానిని దాడులు చేస్తారా? రూ.8500 కోట్ల సొమ్ము ఎవరి అబ్బ సొత్తు అని చంద్రబాబునాయుడు ప్రశ్నించారు. నామీద దాడిచేసి పంపేస్తే తరువాత రక్తపాతం పారించుకోవచ్చు. 2003లో తీవ్రవాదులు 23 బాంబులతో దాడి చేస్తే వెంకటేశ్వరస్వామి రక్షించాడంటే స్వామికి తెలుసు రాష్ట్రానికి నా అవసరం ఇంకా ఉందని ఆశీర్వదించారు. నామీద దాడి చేస్తే పోలీసులు దాడి చేసిన వారిని హౌస్ అరెస్టు చేయకుండా నేడు దారి తప్పి పయనించానని పోలీసు అధికారులు చెప్పారంటే వారి తీరు అర్థమౌతుంది, కొందరు పోలీసులు పై స్థాయి అధికారులు దారి తప్పి పోలీసు వ్యవస్థను నవ్వుల పాలు చేస్తున్నారు. తాము అధికారంలోకి వస్తే మొదటి ప్రాధాన్యత సాగునీటి ప్రాజెక్టులైన హంద్రీనీవా,గాలేరు నగరి, సోమశిల స్వర్ణముఖి ప్రాజెక్టులను పూర్తి చేయటానికి అవకాశం కల్పిస్తాము.

**లేపేయాలను కుంటున్నారు!**

మేము పరిపాలన, ప్రజాస్వామ్యం గురించి ప్రశ్నిస్తే నన్ను గొడ్డలి పెట్టి లేపేయాలనుకుంటున్నారు. నేను భయపడతానా? ప్రజల సంక్షేమానికి నేను కట్టుబడి ఉన్నా. అంతేకాక నన్ను రెచ్చగొట్టె కొద్ది నేను రెట్టింపు అవుతా అని చంద్రబాబునాయుడు అన్నారు.చెల్లెలికి వెన్నుపోటు పొడిచిన ఘనుడు, పెదనాన్నను మట్టుపెట్టిన వాడు తనను కూడా లేపేయాలనుకుంటున్నాడు. అంత సులభమా? అని చంద్రబాబునాయుడు ప్రశ్నించారు.

# ప్రజలు బెంబేలు

కలిసిన అనంతరం రాజ్‌భవన్ బయట వర్ల రామయ్య మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ అరాచక విధానాలను గవర్నర్ వివరించామన్నారు. జరుగుతున్న ఘోరాలను విని ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేసారు.బాధ్యులపై చర్యలు తీసుకుంటామని వాగ్దానం చేసారన్నారు. పుంగనూరులో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అరాచకాన్ని ప్రపంచమంతా చూసిందన్నారు. వైకాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభమైందన్నారు. పులివెందులలో చంద్రబాబు సభ విజయవంతం కావడంతో పుంగనూరులో వైకాంగ్రెస్ శ్రేణులు రెచ్చిపోయారన్నారు. చంద్రబాబుపై దాడులకు దిగారన్నారు.వైకాంగ్రెస్‌పార్టీకు ఇక భవిష్యత్తు లేదన్నారు.

# టిటిడి చైర్మన్‌గా మళ్లీ భూమన

ఇంటి కలనెరవేరేలా కృషి చేశారు. అప్పట్లో టిటిడి ఇఒలుగా పనిచేసిన ఐవైఆర్ కృష్ణారావు, కెవి రమణాచారి,స్పెషల్ ఆఫీసర్, ప్రస్తుతం టిటిడి ఇఒగా ఉన్న ఏవి ధర్మారెడ్డి తదితర అధికారులతో ఛైర్మన్ హోదాలో సమన్వయంతో భక్తులకు ఇతోధిక సేవలందించారు.

టిటిడి సొంతంగా భక్తి ఆధ్యాత్మిక కార్యక్రమాల ప్రసారానికి ఎస్వీబిసిని నెలకొల్ప డంలో ఛైర్మన్‌గా భూమన కరుణాకర్‌రెడ్డి ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. ప్రస్తుతంతిరుపతి ఎమ్మెల్యేగా కొనసాగుతున్న ఆయన ఆధ్వర్యంలో తిరుపతి స్మార్ట్ సిటీ ప్రాజెక్టు పనులు చేపట్టడం, వందల సంవత్సరాల చరిత్రఉన్న తాతయ్యగుంట గంగమ్మ ఆలయ పునర్నిర్మాణ పనులు చేపట్టడంతో బాటు ఈ ఏడాది గంగమ్మజాతరను ప్రభుత్వపండుగగా గుర్తించేలా ఏర్పాట్లు చేయడం వంటివి భూమన ఆధ్యాత్మికవేత్తగా ప్రత్యేకతను చాటుకున్నారు.

**భక్తుల సేవకు పునరంకితం!:**

కడపజిల్లా నందలూరు మండలం ఈదరపల్లెవాసి అయిన భూమన కరుణాకర్‌రెడ్డి రాజకీయంగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబంతో సాన్నిహిత్యం...ఆ కుటుంబంలో సభ్యుడిగా మెలగడం ఆయన ఎదుగుదలకు దోహదపడింది. రాజశేఖర్ రెడ్డి రాజకీయ లక్షణాలను పునికిపుచ్చుకున్న భూమన కాంగ్రెస్ పార్టీలో రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు. 2004 ఎన్నికలకు ముందు రాజశేఖర్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రలో భూమన వెనుకంటే ఉండి ఇతోధికంగా సేవలందించారు. ఆ తరువాత ఎన్నికల్లో రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో తొలుత తుడ ఛైర్మన్‌గా ఆ తరువాత 2006వ సంవత్సరంలో టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్‌గా అవకాశం దక్కించుకున్నారు. నిత్యం ఏడుకొండలవాడా గోవిందా... ఆపదమొక్కులవాడ గోవింద అంటూ తిరుమలకు వచ్చే భక్తులకు వసతి, దర్శనం మరింత సులభతరం చేసేలా రెండేళ్లలో సంస్కరణలు తీసుకువచ్చారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణానంతరం ఆయన కుమారుడు వైఎస్ జగన్‌తో కలసి అడుగువేశారు. వైఎస్సార్సీ ఏర్పాటులో ప్రత్యేకత చాటుకున్నారు. జగన్ పాదయాత్ర సమయంలోనూ కరుణాకర్‌రెడ్డి వెన్నంటి ఉన్నారు. 2019లో వైసిపి అధికారంలోకి రావడంతో తొలుత టిటిడి ఛైర్మన్ పదవి భూమన కరుణాకర్‌రెడ్డి అవకాశం కల్పిస్తారని ఆయన అభిమానులు, రాజకీయనేతలు, తిరుపతి స్థానికులు ఆశించారు. అయితే గత నాలుగేళ్ల టిటిడి ధర్మకర్తలమండలిలో ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి నేతృత్వంలో బోర్డుసభ్యుడుగా, ప్రత్యేక ఆహ్వానితుడుగానే సేవలందించారు.

ఈనెల 8వతేదీతో ప్రస్తుత ధర్మకర్తలమండలి పదవీకాలం ముగియనుండటంతో టిటిడి నూతన ఛైర్మన్ పదవిని ఆశిస్తూ ఇటీవల సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి విన్నవించారు. ఆ తరువాత కూడా ఒకరిద్దరు పేర్లు తెరపైకి వచ్చినా సిఎం జగన్ తనకు విశ్వాసపాత్రుడైన భూమన కరుణాకర్‌రెడ్డికి ఎంతో ప్రాధాన్యత ఉన్న టిటిడి పాలకమండలి పగ్గాలు అప్పగించారు. త్వరలోనే నూతన ధర్మకర్తలమండలిలో సభ్యుల నియామకం కూడా చేపట్టేదిశగా ఆయన కసరత్తుచేయాల్సి ఉంది. ఇది తనకు ఆ దేవుడు కల్పించిన గొప్ప వరంగా భూమన భావిస్తున్నారు.

# జడ్జిల బదలీ

మూర్తులకు ఇప్పటికే పంపించారని తెలుస్తోంది. బదలీఅంశాన్ని ఏన్యాయమూర్తిఅయినా పునః పరిశీలించాలనికోరితే తుదినిర్ణయం కొల్లీజియందే ఉంటుంది. సిజెఐ ప్రతిపాదించిన బదలీ పత్రాలను సంబంధిత కేంద్రమంత్రి ప్రధానమంత్రికి సమర్పిస్తారు. ప్రధాని ఆయా ప్రతిపాదనలను రాష్ట్రపతికి అందచేస్తారు.

## వారం - వర్జ్యం

**6-8-2023 ఆదివారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె ఆశ్లేష
పంచమి మ.12-45;
ఉత్తరాభాద్ర ఉ.09-01
వర్జ్యం రా.08-27 ల 09-58
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** కొత్త విషయాలు తెలుసుకుంటారు. క్రయ-విక్రయాలు యథాతథం.

**వృషభం:** ఉద్యోగులకు స్థాన చలనం. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మిథునం:** వ్యాపారులకు లాభాలు బాగుంటాయి. శుభవార్తలు వింటారు.

**కర్కాటకం:** స్త్రీల వల్ల సమస్యలు. వివాదాలకు దూరంగా ఉంటే మంచిది.

**సింహం:** అధిక ధన లాభం. వ్యాపారులకు సమస్యలు. స్త్రీలకు శుభ యోగం.

**కన్య:** కుటుంబ సమస్యలు. స్త్రీలకు శుభ యోగం. విద్యార్థులకు విజయం.

**తుల:** వివాదాలకు దూరంగా ఉంటే మంచిది. ఖర్చులు అధికం. స్త్రీల వల్ల సమస్యలు.

**వృశ్చికం:** పేరు ప్రతిష్టలు లభిస్తాయి. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**ధనుస్సు:** వ్యతిరేకతలు ఎదురైనా పనులు పూర్తి. వివాదాలకు దూరంగా ఉండండి.

**మకరం:** దేశాంతర ప్రయాణం చేస్తారు. ముఖ్యమైన చర్చలు ఫలిస్తాయి.

**కుంభం:** విద్యార్థులకు విజయం. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.

**మీనం:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. సామాన్యంగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ప్రాజెక్టులపై బహిరంగ చర్చకు సిద్ధమా..



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు

## అలజడులు సృష్టించేందుకు చంద్రబాబు వ్యూహం

## చంద్రబాబుపై క్రిమినల్ కేసు పెట్టాలని డిమాండ్

### రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

**కురబలకోట, ఆగస్టు 5 ప్రభాతవార్త :** రాష్ట్రంలోనే ప్రాజెక్టులపై బహిరంగ చర్చకు తమ పార్టీ తరపున వైసిపి ఎమ్మెల్యేలు సిద్దంగా ఉన్నారని చంద్రబాబు సిద్ధమేనా అంటూ ఎమ్మెల్యేలు గండికోట శ్రీకాంత్‌రెడ్డి, పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, నవాజ్ బాషా, చింతల రామచంద్రారెడ్డిలు సవాల్ విసిరారు. శనివారం వారు అంగళ్ళు మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రాజెక్టుల సందర్శన పేరిట పేపర్ ప్రెజెంటేషన్ ప్రకటించి అలా కాకుండా తంబళ్ళపల్లె, పుంగనూరులో అలజడులు సృష్టించేందుకు వ్యూహం పన్ని అంగళ్ళు, పుంగనూరులో సంఘటనలకు చంద్రబాబు కారణమని వారు ఆరోపించారు. చంద్రబాబునాయుడు నిర్ణయిత సమయానికి వెళ్లకుండా రౌడీలను పోగు చేసుకొని అంగళ్ళులో అలజడులు సృష్టించి పుంగనూరు రూట్‌మ్యాప్ ప్రకటించిన విధంగా పర్యటించకుండా అక్కడ అల్లర్లు సృష్టించి పోలీసులు, ప్రజలకు సుమారు 90మందికి గాయాలు అయ్యాయన్నారు. పోలీసు వాహనాలకు నిప్పుపెట్టి దారుణానికి ఆపార్టీ కార్యకర్తలు పాల్పడ్డారన్నారు. అందుకు చంద్రబాబు నాయుడును ఏ-1 ముద్దాయిగా చేసి క్రిమినల్ కేసులు పెట్టాలని పోలీసులను డిమాండ్ చేశారు. గాయపడిన వారికి రూ.10లక్షలు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. తంబళ్ళపల్లె, రాయచోటి, పుంగనూరు, మదనపల్లెలకు గండికోట నుంచి సాగు, తాగునీరు శాశ్విత పరిష్కారం కోసం ముదివేడు, అవులపల్లె, పెద్దపల్లె రిజర్వాయర్‌ల నిర్మాణాలను సాగనీయకుండా సుప్రీంకోర్టుకు వెళ్ళి పనులు ఆపివేయించారన్నారు. ప్రజాదరణ లేక మ్యాన్‌ప్యాక్టరింగ్ స్కిల్స్‌ను, ఎల్లోమీడియాను అడ్డుపెట్టుకొని జిమ్ముక్కులు చేసి గతంలో అధికారంలోకి వచ్చారన్నారు. ఇప్పుడుకూడా అదేవిధంగా అధికారంలోకి రావాలని కుతంత్రాలు పన్నుతున్నారని ఆరోపించారు. సొంతంగా పోటీకి నిలబడలేక ఇతర పార్టీలపై ఆధారపడాల్సి వస్తోందని భావించి ఇలాంటి అలజడులకు చంద్రబాబు శ్రీకారం చుట్టారని అన్నారు. జిల్లాలో పెద్దిరెడ్డి కుటుంబానికి ఉన్న ప్రజాదరణ చూసి ఓర్వలేక ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. 14సంవత్సరాలు సిఎంగా ఉన్న చంద్రబాబు ప్రాజెక్టుల రూపకల్పన చేయలేక వాటి స్థితిగతులను తెలుసుకోలేక బహిరంగంగా చెప్పే దైర్యంలేదని వారు ఎద్దేవాచేశారు. పవన్‌కల్యాణ్ ఇటీవల వాలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు మాజీ మంత్రి నారాయణ మరదలు ఘటనలపై ప్రజల దృష్టి మళ్లించేందుకు చంద్రబాబునాయుడు ప్రాజెక్టుల పేరిట డ్రామాలాడుతున్నారని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ప్రణాళిక బద్దంగా చంద్రబాబు వ్యవహరించలేక రెచ్చగొట్టే ప్రసంగాలు వల్లే కార్యకర్తలు రెచ్చిపోయి దాడులకు పాల్పడడంతో ప్రజలు, పోలీసులకు గాయాలైనా వారిని పరామర్శించక పోవడం శోచనీయమన్నారు. ఈ సమావేశంలో స్థానిక నాయకులు జింకాచలపతి, బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, దస్తగిరిసాబ్, డిఆర్. ఉమా పతిరెడ్డి, సోమిరెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న అనంతపురం రేంజ్ డిఐజి ఆర్ఎన్.అమ్మిరెడ్డి, ఎస్పీ రిశాంత్‌రెడ్డి

# పక్కా ప్రణాళికతోనే పోలీసులపై దాడులు

## ఇప్పటికే 40 మందిని గుర్తించి వారిపై కేసులు నమోదు

### అనంతపురం రేంజ్ డిఐజి ఆర్ఎన్. అమ్మిరెడ్డి

**చిత్తూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త:** ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు శుక్రవారం ఉమ్మడి చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా పుంగనూరులో పోలీసులపై టిడిపి నాయకుల ఆధ్వర్యంలో జరిగిన దాడులు పక్కా ప్రణాళికతో చేశారని అనంతపురం రేంజ్ డిఐజి ఆర్ఎన్.అమ్మిరెడ్డి పేర్కొన్నారు. చిత్తూరు పోలీస్ గెస్ట్‌హౌస్‌లో శనివారం అనంతపురం రేంజ్ డిఐజి ఆర్ఎన్. అమ్మిరెడ్డి చిత్తూరు జిల్లా ఎస్పీ రిశాంత్‌రెడ్డితో కలిసి శుక్రవారం పుంగనూరులో పోలీసులపై దాడుల వివరాలు వెల్లడించారు. పోలీసులపై జరిగిన దాడుల్లో ఎవ్వరిని వదలిపెట్టమని, ఇప్పటికే 40 మందిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. మరిన్ని వీడియో ఫూటేజ్‌లను పోలీసులు పరిశీలిస్తున్నారని పోలీసులపై దాడులు చేసిన వారందరినీ అరెస్టు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకొంటామని డిఐజి ఆర్ఎన్.అమ్మిరెడ్డి తెలిపారు. ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు పర్యటన రూట్ మ్యాప్‌లో పుంగనూరు పట్టణం లేదని, ఆయన నేరుగా జాతీయ రహదారి మీదుగా పలమనేరు చేరుకొని అక్కడి నుండి పూతలపట్టుకు వెళ్లాల్సి వుందన్నారు. అయితే దేశం నాయకులు, కార్యకర్తలు నిర్ణయించిన మార్గంలో వెళ్లకుండా అసస్మాత్తుగా దారి మార్చుకొని పుంగనూరు పట్టణంలోకి ప్రవేశించడానికి ప్రయత్నించి అక్కడ విధి నిర్వహణలో వున్న పోలీసులతో ఘర్షణ పడ్డారన్నారు. పోలీసుల విధులకు ఆటంకం కల్పించి అక్కడ వున్న బ్యారికేడ్లను తొలగించడంతో పోలీసులు వారిపై స్వల్ప లాఠీ ఛార్జీ చేశారన్నారు. ఇంత జరిగినప్పటికీ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అక్కడి నుండి వెళ్లకుండా విధి నిర్వహణలో వున్న పోలీసులపై బీర్ బాటిళ్లు, కర్రలు, రాళ్లతో దాడి చేశారన్నారు. అలాగే అక్కడ వున్న రెండు పోలీసు వాహనాలను ధ్వంసం చేసి వాటికి నిప్పు పెట్టడం జరిగిందన్నారు. అలాగే కొంతమంది అల్లరి మూకలు పోలీసులను వెంబడించి కర్రలతో దాడి చేశారన్నారు.

ఎస్పీ రిశాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షనేత నారా చంద్రబాబునాయుడు షెడ్యూల్ మేరకు పుంగనూరు పట్టణంలోకి రావడానికి ఎలాంటి అనుమతి తీసుకోలేదన్నారు. పుంగనూరు పట్టణంలోకి ప్రతిపక్ష నేత వెళ్ళకపోవడంతో 400 మంది పోలీసులపై బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు చంద్రబాబునాయుడు షెడ్యూల్ మేరకు హైవే మీదుగా చిత్తూరుకు వెళ్ళాల్సి వుండటంతో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని తగిన పోలీసు బందోబస్తుతో అక్కడ బ్యారికేడ్లను వుంచడం జరిగిందన్నారు. అయితే కొంతమంది అల్లరి మూకలు దౌర్జన్యంగా పుంగనూరు పట్టణంలోకి ప్రవేశించాలని పోలీసులపై వాగ్వివాదం చేశారన్నారు. ఎవరైతే అల్లర్లకు పాల్పడ్డారో అందరిని గుర్తించి త్వరలో అరెస్టు చేస్తామమని ఎస్పీ తెలిపారు.

# బోధన, పరిశోధనల్లో ఎస్ఆర్ఎం అగ్రగామి



గాంబియా దేశ హైకమీషనర్‌తో ఏంఒయు చేసుకున్న ఎస్ఆర్ఎం

## దౌత్యవేత్తల చర్చాగోష్టిలో నిపుణుల వెల్లడి

**మంగళగిరి, ఆగస్టు 5, ప్రభాతవార్త :** అంతర్జాతీయ విద్యాప్రమాణాలకు అనుగుణంగా ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో కొనసాగుతున్న విద్యావిధానం ప్రశంసనీయమని ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య కె.హేమచంద్రారెడ్డి కొనియాడారు. బోధన, పరిశోదనల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తున్న ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు కావడం అభినందనీయమని ఆయన అన్నారు. ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో శనివారం ఉదయం వివిధ దేశాల రాయబారులు, దౌత్య, విద్యావేత్తల ప్రత్యేక సమావేశం జరిగింది. ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఉన్నత విద్యామండలి ఛైర్మన్ హేమచంద్రారెడ్డి విద్యార్థులు, విద్యావేత్తల నుద్దేశించి ప్రసంగించారు. రాష్ట్ర సమాచార కమీషనర్ శామ్యూ జోనాధన్ మాట్లాడుతూ, డిజిటల్ టెక్నాలజీ రంగంలో భారత్ పురోగమిస్తుందని, దేశీయంగా ఉన్న ఎస్ఆర్ఎం వంటి విశ్వవిద్యాలయాలు ఇందుకోసం ఎంతో కృషిచేస్తున్నాయన్నారు. టెక్నాలజీ అభివృద్ధిని శామ్యూల్ పవర్ పాయింట్ ప్రజెండేషన్ ద్వారా వివరించారు. ప్రపంచంలో అత్యున్నత విద్యను భారతదేశం అందిసు_ందని గాంబియా హైకమీషనర్ ముస్తఫాజవర్ పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్నత విద్య అవకాశాలపై చర్చా గోష్టి నిర్వహించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో గాంబియా హైకమీషనర్ ముస్తఫా జవర్ మాట్లాడుతూ, భారత్‌లో చదువుకున్న గాంబియా విద్యార్థులు ఉన్నతస్థాయి ఉద్యోగాలు పొందడమే కాకుండా తమ దేశంలో ఎంతోమందికి కొలువులు అందించే స్థాయికి ఎదిగారన్నారు. గాంబియా, భారత్‌ల మధ్య ధృడ బంధం ఉందన్నారు.

# లంచం తీసుకుంటూ.. ఎసిబికి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ తహసీల్దార్, ఆర్ఐ

**రాయచోటి, ఆగస్టు 5 ప్రభాతవార్త :** అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండలం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మౌళి కిరణ్ ప్రభంజన్ రెడ్డి నుండి 40వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా కడప జిల్లా ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు తిరుపతి అడిషనల్ ఎస్పీ దేవి ప్రసాద్ తెలిపారు. విచారణలో లంచం తీసుకోవడంలో తాహసీల్దారు రవి ప్రమేయం ఉందని తెలిసి తహసీల్దాను అదుపులోకి తీసుకున్నారు. సుండుపల్లి మండలం ఎర్రమనేని పాలెం బాగంపల్లె గ్రామ పంచాయతీలలో ఎకరా 42 సెంట్లు భూమి గత నెల 12వ తేదీన మోటేషన్‌కు ప్రభంజన్ రెడ్డి తండ్రి దరఖాస్తు చేశారు. మోటేషన్ చేయడానికి తహసీల్దార్ రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ సకాలంలో పనిచేయడానికి డబ్బులు డిమాండ్ చేశారు. రైతు కుమారుడు ప్రభంజన్ రెడ్డి ఈ నెల రెండవ తేదీ ప్రభుత్వ అవినీతి నిరోధక శాఖ ప్రవేశపెట్టిన 14400కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు దారుడు శనివారం సుండుపల్లె తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌కు రూ.40000 లంచం ఇస్తుండగా కడప జిల్లా ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

**లంచాలు అడిగితే ఎసిబికి ఫిర్యాదు చేయండి**

ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులలు లంచాలు అడిగితే ప్రజలు ఎసిబి అధికారులకు 14400కు ఫోన్ చేసి ఆర్జీతో ఫిర్యాదు చేయాలని ఎసిబి అడిసనల్ ఎస్పీ దేవి ప్రసాద్ తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో కార్యాలయం, విద్యుత్ కార్యాలయం, సబ్ రిజిస్టర్ ఆఫీసు, తహసీల్దారు కార్యాలయాలు పోలీసు స్టేషన్, వాలెంటర్ సచివాలయ ఉద్యోగులు, హాస్పిటల్స్ 108, 104 సర్వీసులైన ఎవరైనా, ఎక్కడైనా లంచం అడిగితే ఫిర్యాదు చేయాలన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు కుటుంబ సభ్యులతో కూడిన సర్టిఫికెట్, జనన మరణ ధృవీకరణ పత్రం కులం ఆదాయం ఇలా అనేక సర్వీసులకు సంబంధించిన కార్యాలయాల్లో లంచం అడిగితే తమకు ఫిర్యాదు చేయాలన్నారు.

# రాహుల్‌గాంధీని తక్షణం పార్లమెంట్ సమావేశాలకు ఆహ్వానించాలి

### తిరుపతిలో కాంగ్రెస్‌నేతల డిమాండ్

**తిరుపతి,ఆగస్టు 5ప్రభాతవార్తప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ యువనేత రాహుల్‌గాంధీకి రెండు సంవత్సరాల జైలుశిక్షవిధిస్తూ హైకోర్టుఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు తాజాగా వెలువడించిన తీర్పునేపథ్యంలో తక్షణం ఆయనను పార్లమెంట్‌లోనికి ఆహ్వానించాలని తిరుపతి కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. దీనిపైలోక్‌సభ స్పీకర్‌కూడా సానుకూలంగా స్పందించాలని కోరారు. రాహుల్‌గాంధీ వ్యవహారంపై ఇటీవల సుప్రింకోర్టు స్టే ఇవ్వడంతో ఆనందం వ్యక్తంచేస్తూ శనివారం తిరుపతి నగరంలోని గాంధీ విగ్రహంముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి జిల్లా ఎస్‌సి సెల్ విభాగం అధ్యక్షుడు చిత్తూరు శివశంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాంగాటి గోపాల్‌రెడ్డి, ఎస్‌సి సెల్ విభాగం కోఛైర్మన్ గౌడపేరు చిట్టిబాబు ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. రాహుల్‌గాంధీని వెంటనే పార్లమెంట్‌లోకి ఆహ్వానించాలని కోరారు. దేశభక్తి కలిగిన కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయడానికి బిజెపి, ప్రధాని మోడీచేసిన కుట్రలు ఎంతోకాలం సాగవని, రాహుల్‌గాంధీ విషయంలో మోడీ కుట్రలకు బ్రేక్ వేస్తూ సుప్రీంకోర్టు స్టే విధించడమే ఇందుకు నిదర్శనమన్నారు. మణిపూర్‌లో జరుగుతున్న మారణకాండను పార్లమెంట్‌లో ప్రశ్నించే దమ్ము రాహుల్‌గాంధీకే ఉందని అన్నారు.

# ఆడికృత్తిక మహోత్సవాలకు ముస్తాబౌతున్న దక్షిణ కైలాసం



కుమారస్వామికి ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## ముమ్మరంగా జరుగుతున్న ఏర్పాట్లు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 5 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంలో మరో పండగకు సిద్ధమౌతుంది. నెల నెలా ఓ ఉత్సవంను శ్రీకాళహస్తీశ్వరాలయం పర్యవేక్షణలో నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో ఇటీవలే ద్రౌపదీసమేత ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలను సమర్థవంతంగా విజయవంతం చేసిన అధికారులు విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి ఆలయంలో మహోత్సవాలకు ముస్తాబు చేస్తున్నారు. గత ఏడాది సుబ్రమణ్యం స్వామి ఆలయంలో దాతల సహకారంతో కొత్త ధ్వజస్థంభంను అంజూరు తారక శ్రీనివాసులు ఏర్పాటు చేసారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. 23సంవత్సరాల తరువాత ఈ ఆలయానికి కుంభాభిషేకం నిర్వహించారు. ప్రస్తుతం ఆడికృత్తిక మహోత్సవాలకు ముస్తాబు చేస్తున్నారు. ధర్మకర్తలమండలి ఛైర్మెన్ అంజూరుశ్రీనివాసులు, స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సూచనలతో పలు అభివృద్ధి కార్యక్రమాల్ని రూపకల్పనచేసారు. వాటిని అమలు చేస్తున్నారు. ఈకొండ ఆధునీకరణకు రూ.8 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ఈ నెల ఆడికృత్తిక మహో త్సవాలు కన్నుల పండువగానిర్వహించుటకు ముస్తాబులు చేస్తున్నారు.

**ఉత్సవాలకు ఏర్పాట్లు**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధ ఆలయంగా బాబుఅగ్రహారంలోని విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లను అధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధాన ఉత్సవాలైన ఈనెల 8వ తేదీ నుంచి 14 వరకు జరుగుతాయి. ఈనేపథ్యంలో ప్రధాన ఉత్సవాలైన ఈనెల 8 మంగళవారం భరణి, 9 బుధవారం ఆడికృత్తిక, 10 గురువారం తెప్పోత్సవం, 11 శుక్రవారం కళ్యాణోత్సవం కార్యక్రమాలు ఉంటాయని ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు శనివారం తెలిపారు. ఇప్పటికే ఉత్సవాలకు సంబందించి ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఆడికృత్తిక పర్వదినంరోజున స్వామివారి దర్శనానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాట్లుచేస్తున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఆర్టీసి బస్టాండు వెళ్లేమార్గంలోని పూలదుకాణాల సమీపంలో ఉన్న మెట్లమార్గం ద్వారా వెళ్లాల్సి ఉండగా బాబుఅగ్రహారం వద్ద ఉన్న మెట్ల వద్ద నుంచి దర్శనం చేసుకున్న భక్తులు వచ్చేందుకు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే ఆలయంలో ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఇక ఆడికృత్తిక మహోత్సవం పక్కరోజున నారద పుష్కరిణిలో జరిగే స్వామివారి తెప్పోత్సవానికి కోనేరులో నీరు అడుగంటిపోవడంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసినపైపులు, ట్యాంకర్ల ద్వారా నీటిని నింపుతున్నారు. ఇంజనీరింగ్ అధికారులు ఇఇ నూకారత్నం పర్యవేక్షణలో ఏర్పాట్లును పర్యవేక్షిస్తున్నారు. ఇక కోనేరులో తలనీలాలు సమర్పించేందుకు ప్రత్యేకంగా చలువపందిళ్ళు వేస్తున్నారు. ప్రత్యేక స్నానపు గదులుతో పాటు తలనీలాలు సమర్పించేందుకు వచ్చే భక్తులు స్నానమాచరించేందుకు స్నానపు గదులు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. భరణి నుంచే భక్తులు కావళ్లతో మొక్కులు తీర్చుకోవడానికి వస్తారు కాబట్టి ఏర్పాట్లును ముమ్మరం చేయాలని ఆలయాధికారులు భావిస్తున్నారు. ప్రధాన ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత అటు ఆలయాధికారులు, ఇటు పోలీసులపై ఉంది. ఓప్రణాళికతో ముందుకెళితేనే అది సాధ్యమవుతుందని పలువురు పేర్కొంటున్నారు. ఎప్పటికప్పుడు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ వికెసాగర్‌బాబు ఇంజనీరింగ్ అధికారులు చర్చిస్తున్నారు.

# ప్రజాస్వామ్యానికి పాతరేసిన జగన్

## పల్నాడుజిల్లా బోదలవీడులో టిడిపి సానుభూతిపరుల కుటుంబంపై వైఎస్సార్సీ గూండాల దాడి

### ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ధ్వజం



**అమరావతి, ఆగస్టు 5, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రశాంతమైన రాష్ట్రాన్ని జగన్‌మోహన్‌రెడ్డి వల్లకాడుగా మారుస్తున్నారని ఎపి టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ఆరోపించారు.. వైఎస్సార్సీ ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నిస్తే దాడులకు తెగబడుతున్నారని దుయ్యబట్టారు. శనివారం పల్నాడు జిల్లా బోదవీడులో టిడిపి సానుభూతిపరుడు కోటయ్య తల పగలగొట్టారని, జగన్‌రెడ్డి పాలనలో ప్రజాస్వామ్యం మంటగలిసిందనటానికి ఇంతకంటే ఉదాహరణలు ఏం కావాలి? అని ప్రశ్నించారు. కోటయ్య కుటుంబంపై వైఎస్సార్సీ గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. పల్నాడును చంద్రబాబు అభివృద్ధి చేస్తే జగన్‌రెడ్డి మళ్లీ ఫ్యాక్షన్ రాజకీయాలను తీసుకొచ్చారన్నారు.. స్థానిక వైఎస్సార్సీ నేత కృష్ణమూర్తి కుటుంబం కోటయ్యపై రెండు రోజుల వ్యవధిలో దాడి చేయటం ఇది రెండోసారి అని అన్నారు. ఘటనపై బాధితులు పోలీసులకు ఫిర్యాదచేశారని కక్షతో దాడి తెగబడ్డారన్నారు. అకారణంగా వైఎస్సార్సీ నేతలు దాడులకు దిగుతున్నా పోలీసులు కనీసం కేసు కూడ నమోదు చేయకపోవటం దేనికి సంకేతం? అని ప్రశ్నించారు. జగన్‌రెడ్డి తాటాకు చప్పుళ్లకు భయపడమని, అరాచకాలను ఎదురొడ్డి పోరాడతామని అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని పేర్కొన్నారు.

# 7న టిటిడి ధర్మకర్తలమండలి చివరి సమావేశం

### 10న నూతన బోర్డు ఏర్పాటుకు అవకాశం!

**తిరుమల,ఆగస్టు 5ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి పాలనా వ్యవహారాలు, తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయం పర్యవేక్షణ సాగించే నూతన ధర్మకర్తల మండలి ఏర్పాటుకు రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. నూతన ధర్మకర్తలమండలి ఛైర్మన్‌గా తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డిని నియమిస్తూ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో దేవా దాయశాఖ ఉత్తర్వులు వెలువరించింది. ప్రస్తుతం టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, సభ్యుల పదవీకాలం ఈనెల 8వతేదీతో ముగియ నుంది. ఈ నేపధ్యంలో నూతన ధర్మకర్తలమండలి నియమాకంపై పలువురు ఆశలు పెట్టుకున్నారు. పలువురి నేతల పేర్లు గుప్పుమన్నాయి. అయితే విశ్వసనీయత, పరిపాలన దక్షత, అనుభవజ్ఞుడు, వివాదరహితుడు అయిన భూమన కరుణాకర్‌రెడ్డికే ఆఖరుకు అవకాశం కల్పించారు. గతంలో 2006-2008 మధ్య కాలంలో టిటిడి ఛైర్మన్‌గా పనిచేసిన అనుభవం ఇప్పుడు కలసివచ్చింది. గతనెలలో సభాహక్కుల కమిటీ ఛైర్మన్‌గా భూమన నియమితులయ్యారు. ప్రస్తుతం టిటిడి ఛైర్మన్‌గా నియమితులు కావడం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 10వతేదీ నూతన ధర్మకర్తలమండలి కొలువుదీరే అవకాశం ఉంది. రెండేళ్లపాటు టిటిడి ఛైర్మన్‌గా బాధ్యతలునిర్వహించనున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ధర్మకర్తలమండలి సోమవారం చివరి సమావేశం నిర్వహిస్తోంది. అదేరోజు సభ్యులు కూడా పదవీ కాలం ముగుస్తుంది.

# రాష్ట్రంలో గాడితప్పిన పోలీసు వ్యవస్థ

## అంగళ్లు ఘటనపై జాతీయ మానవహక్కుల కమిషన్‌కు ఫిర్యాదు

### ప్రతిపక్షనేత పర్యటనకు భద్రత కల్పించాలని డిజిపికి లేఖరాసినా ఫలితం శూన్యం

### మీడియా సమావేశంలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య



**అమరావతి, ఆగస్టు 5, ప్రభాతవార్త ప్రతినిధి:** అన్నమయ్య జిల్లా అంగళ్లులో చంద్రబాబు నాయుడుపై వైఎస్సార్సీ గూండాలు దాడికి పాల్పడ్డారని ఈ సంఘటనపై జాతీయ మానవహక్కుల కమీషన్‌కు ఫిర్యాదు చేసినట్టు టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య పేర్కొన్నారు. శనివారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ముందుగానే డిజిపికి లేఖ రాసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. అంగళ్లులో చంద్రబాబుకు స్వాగతం పలికేందుకు ఎదురుచూస్తున్న టిడిపి కార్యకర్తలపై వెయ్యి మంది వైఎస్సార్సీ గూండాలు దాడికి పాల్పడ్డారని ఆరోపించారు.. చంద్రబాబు కాన్వాయ్‌పై సైతం వైఎ స్సార్సీ గూండాలు రాళ్లు విసరటంతో ఎన్ఎస్‌జీ కమాండోలు చంద్రబాబుకు రక్షణగా నిలిచారని అన్నారు. పెద్దఎత్తున దాడి జరుగుతున్నా పోలీసులు విగ్రహాల్లా చూస్తూ ఉండిపోయారని అన్నారు. ప్రతిపక్షనేతపై జరుగుతున్నదాడిని అడ్డుకోకుండా నిస్తేజంగా చూస్తున్న పోలీసులను వీడియోలో చూడొచ్చని అన్నారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ తన విధినిర్వహణలో పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. పుంగనూరులో ప్రతిపక్షనేత పర్యటనను అడ్డుకునేందుకు చిత్తూరు జిల్లా ఎస్పీ నాయకత్వం వహించారనిఅన్నారు. పుంగనూరులో టిడిపి సభకు అనుమతి నిరాకరించి, వైఎస్సార్సీ నేతల నిరసన కార్యక్రమానికి అనుమతించారని అన్నారు. చంద్రబాబు యాత్రను అడ్డుకునేందుకు మార్గంలో వందలాది వాహనాలను పార్క్ చేశారని తెలిపారు. వాహనాలను తొలగించి దారి ఇవ్వాలని వేడుకున్న టిడిపి కార్యకర్తలపై పోలీసులు విచక్షణా రహితంగా దాడిచేశారని అన్నారు. స్థానిక మంత్రి, అధికార పార్టీ నేతల ఆదేశాలతో చిత్తూరు జిల్లా ఎస్పీ దాడికి ప్రణాళిక తయారుచేసి అమలు చేశారని దుయ్యబట్టారు. భాష్పవాయువు ప్రయోగం, గాలిలోకి కాల్పులు జరపటంతో ఆ ప్రాంతం భయానకంగా మారిపోయిందన్నారు. ఎన్ఎస్‌జీ కమాండోల భద్రతా వలయంలో ఉన్న ప్రతిపక్షనేత టూర్ మార్గంలో జిల్లా ఎస్పీ ఇటువంటి నిరసన ప్రదర్శనకు అనుమతివ్వటం ఆశ్చర్యం కల్గిస్తోందని పేర్కొన్నారు. వేకువ జామునుంచే సుమారు 60మంది టిడిపి సానుభూతిపరులను అదుపులోకి తీసుకున్నారని అన్నారు. వారు ఎక్కడ ఉన్నారో కుటుంబ సభ్యులకు కూడ చెప్పటం లేదన్నారు. కానీ చిత్తూరు ఎస్పీ ఎవరినీ అరెస్టు చేయలేదని అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. ఈమేరకు అరెస్టులపై సుప్రీం కోర్టు ఆదేశాలను పోలీసులు యధేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారని, పుంగనూరులో చట్టాన్ని అమలుచేసి శాంతి భద్రతల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమీషన్‌ను కోరారు.. అధికార పార్టీ ఆదేశాలకు తలొగ్గుతూ లాఅండ్ ఆర్డర్‌కు భంగం కలిగించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. రాజ్యాంగం కల్పించిన మానవహక్కుల భద్రత కల్పించాలని కోరారు.

# విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో అరుదైన శస్త్రచికిత్స

## 18 యేళ్ల విద్యార్థిని కడుపులో భారీగా చుట్టుకున్న వెంట్రుకల తీసివేత

**విజయవాడ,ఆగస్టు 5,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ జిజిహెచ్ ఆస్పత్రి వైద్యులు ఒక యువతి అరుదైన శస్త్రచికిత్స చేసారు. ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో పనిచేస్తున్న సుప్రసిద్ధ శస్త్రచికిత్స వైద్యనిపుణడు డాక్టర్ కందుల అప్పారావు యువతి పొట్టలో చుట్టుకుపోయి గొంతు వరకు వ్యాప్తి చెందిన వెంట్రుకలను తొలిగించారు. కృష్ణా జిల్లా పమిడిముక్కల మండలం గడిపాడు గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థిని(18) తరచు వెంట్రుకలు మింగుతుండేది. కొంత కాలానికి అవి పొట్టలో చుట్టుకుపోయి క్రమేణా గొంతులోకి వ్యాప్తి చెందాయి. దీంతో ఏమీ తినలేని, తాగలేని పరిస్థితుల్లో తీవ్రమైన కడుపు నొప్పి, వాంతులతో బాధితురాలు విజయవాడ ప్రభుత్వాస్పత్రికి వచ్చింది. తొలుత గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యుల పరీక్ష ఎండోస్కోపీద్వారా తొలిగించాలని ప్రయత్నించగా సాధ్యం కాలేదు. ఈ పరిస్థితులలో ఆస్పత్రిలో సీనియర్ సర్జన్ డాక్టర్ కందుల అప్పారావు ఆమెకు శస్త్ర చికిత్స చేయాలని నిర్ణయించుకున్నారు.

సహ సర్జన్‌లు దుర్గారాణి, చందనప్రియాంక, గాయత్రి, ప్రవీణ్‌కుమార్‌లతో పాటు ఎనస్తీషియన్‌లు ఏవీరావు, కిరణ్ బృందంతో కలిసి శస్త్రచికిత్స చేసారు. పొట్టలో చుట్టుకు పోయిన వెంట్రుకల చుట్టను తొలిగించారు. ఈ సందర్భంగా డాక్టర్ కందుల అప్పారావు మీడియాతో మాట్లాడుతూ గొంతు వరకు వ్యాప్తి చెందడంతో శస్త్రచికిత్స క్లిష్టతరంగా మారిందన్నారు. ఈ తరహా కేసులను ట్రైకెబెజారుగా పిలుస్తామని, ఇలాంటి వాటిని చూడటం చాలా అరుదని చెప్పారు. కార్పోరేట్ ఆస్పత్రిలో చేయలేని అత్యంత ఖరీదైన వైద్య చికిత్సలు, శస్త్రచికిత్స విజయవాడ జిజిహెచ్‌లో ఎటువంటి ఖర్చు లేకుండా చేస్తున్నారు. క్యాన్సర్ వంటి వ్యాధులకు ఈ ఆస్పత్రిలో ఖరీదైన వైద్యం ఉచితంగానే అందిస్తున్నారు.

డెంగ్యూ ఫీవర్‌పై ప్రజలు అవగాహన కల్పించడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. డెంగ్యూ ఫీవర్ ప్రధానంగా దోమల వలన వస్తుండటంతో.. దోమలు లేకుండా చూసేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రధానంగా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు చెబుతున్నారు. అలాగే దోమలు నిల్వ ఉండే ప్రాంతాలు.. బస్తీల్లో ఫాగింగ్‌ను చేపడుతున్నారు. గ్రామాల్లోనూ ఫాగింగ్ చేయడంతో పాటు నీరు నిల్వ ఉండకుండా పంచాయతీ రాజ్ శాఖ వారితో వైద్య, ఆరోగ్యశాఖ సమన్వయం తో పనిచేస్తుంది. అలాగేనీరు నిల్వ ఉండకుండా ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడేగా పాటించాలని ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. దోమలు కుట్టకుండా దోమ తెరలను వాడాలని ప్రచారం చేయడంతోపాటు ఏజెన్సీ ప్రాంతాల్లో దోమ తెరల పంపిణీ కూడా చేపడుతున్నారు. అలాగే డెంగ్యూ ఫీవర్‌పై పరీక్షలను నిర్వహించడంతో పాటు.. ప్రతి గ్రామంలోనూ జ్వర పరీక్షలను నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నారు. దగ్గు, జలుబు, జ్వరం,ఒళ్లు నొప్పులు ఉంటే వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్య చికిత్సలను తీసుకోవాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కురిసిన వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని.. డెంగ్యూ కేసులు నమోదవుతున్న జిల్లాల్లో వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ఆదేశించారు. డెంగ్యూ కేసులు నమోదవుతున్న జిల్లాల్లో అప్రమత్తంగా ఉండాలని, లక్షణాలు ఉన్న వారికి పరీక్షలు నిర్వహించి.. వెంటనే చికిత్స అందించాలన్నారు. డెంగ్యూపై అవగాహన పెంచుతూ సత్వర చికిత్సను అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడా చికిత్సకు ఆలస్యం కాకుండా చూడాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అత్యవసర సేవలు అవసరం ఉన్నచోట వైద్య సిబ్బందికి సెలవులను సైతం రద్దు చేశారు.

# పెరుగుతున్న సీజనల్ వ్యాధులు

**నాగమణీంద్ర పల్లాపు**

తెలంగాణ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా సీజనల్ వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షాలకు వరదలు తోడవడంతో సీజనల్ అంటు వ్యాధులు మరింత పెరుగుతున్నాయి. ప్రతి ఏడాది ఉండే డెంగ్యూ, మలేరియాతో పాటు ఈ సారి కొత్తగా కండ్లకలక కూడా రాష్ట్రంలో తోడైంది. కండ్ల కలక కూడా అంటు వ్యాధి కావడం.. సీజనల్ వ్యాధిగా ఉండటంతో ఇంట్లో ఒకరికి రాగానే.. త్వరగా అందరికీ అంటుకొని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కళ్ల కలక కేసులు కలవర పెడుతున్నాయి. రోజు రోజుకు కళ్ల కలక కేసులు పెరుగుతున్నాయి. హైరాబాద్‌లోని సరోజినీదేవి కంటి ఆసుపత్రితోపాటు ఎల్వీప్రసాద్ ఆసుపత్రిలోనూ కేసుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. ఒక్క సరోజిని ఆసుపత్రిలోనే రోజుకు 70 నుంచి 100 కేసులు నమోదవుతున్నట్టు తెలుస్తోంది. కళ్ల కలక కేసులు తెలంగాణలోనే కాకుండా అటు ఆంధ్రప్రదేశ్‌తోపాటు ఒడిశాలోనూ పెరుగుతున్నట్టు తెలుస్తోంది. నెల రోజుల్లో ఈ మూడు రాష్ట్రాల్లో 1300కి పైగా కేసులు నమోదైనట్టు తెలిసింది. వర్షాకాలంలో వైరస్‌తో వచ్చే వ్యాధుల సంఖ్య పెరుగుతుంటుంది. అందులో భాగంగా వర్షాకాలంలో వైరస్ ఇన్ఫెక్షన్స్‌లలో కళ్లకలక కూడా ఉందని వైద్యులు చెబుతున్నారు. వర్షాల వల్ల గాలిలో తేమ, చెమ్మ కారణంగా వైరస్, ఫంగల్ ఇన్ఫెక్షన్లు వ్యాపిస్తుంటాయని వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుతం కళ్ల కలకతో హాస్పిటల్‌కి వస్తున్న బాధితుల్లో ఎక్కువ మందికి అడెనో వైరస్ వంటి ప్రత్యేక వైరస్ కారణమని పరీక్షల్లో తేలినట్టు కంటివైద్యులు చెబుతున్నారు. వైరస్ వల్ల వచ్చే ఫోలిక్యులర్ కళ్లకలకతో కంటి చూపునకు ప్రమాదం లేదని వైద్యులు చెబుతున్నారు. అలాగని నిర్లక్ష్యం చేయకూడదని సూచిస్తున్నారు. ఈ సీజన్‌లో కళ్లను శుభ్రంగా ఉంచుకోవాలని వైద్యులు చెబుతున్నారు. బయట నుంచి వచ్చాక గోరువెచ్చని నీటితో కళ్లు, ముఖం కడుక్కోవాలని వైద్యులు సూచిస్తున్నారు. తీవ్రమైన కళ్ల కలక విషయంలో అప్రమత్తత అవసరమని డాక్టర్లు చెబుతున్నారు. కళ్ల కలక ఎక్కువ ఇబ్బందికరంగా ఉంటే తప్పకుండా వైద్యులను సంప్రదించాలని నిపుణులు చూపిస్తున్నారు. కళ్ల కలకకు సంబంధించిన లక్షణాల్లో కళ్లు ఎరుపెక్కడం, దురద రావడం, కాంతిని చూడలేకపోవడం.. జ్వరం గొంతునొప్పి తదితర లక్షణాలు ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. కళ్ల కలక అంటువ్యాధని డాక్టర్లు చెబుతున్నారు. కళ్ల కలక ఇంట్లో ఒకరికి వస్తే వెంటనే మిగతా వారికి అంటుకుంటుందని హెచ్చరిస్తున్నారు. దురదగా ఉందని కళ్లను నలపడం సొంత




వైద్యం చేసుకోవడం చేయకుండా వైద్యులను సంప్రదించి అవసరమైన చికిత్సను తీసుకోవాలని కంటి వైద్య నిపుణులు చెబుతున్నారు. దేశవ్యాప్తంగా కరోనా పాజిటివ్ కేసులు గత కొద్ది రోజులుగా స్థిరంగా ఉండంతోపాటు.. రాష్ట్రంలోనూ ఒకటి, రెండు తప్ప నమోదు కావడం లేదు. కానీ కరోనా కేసులు పెరగకపోయినప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా డెంగ్యూ, వైరల్ ఫీవర్, కండ్లకలక కేసులు పెరుగుతున్నాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తోపాటు.. అన్ని జిల్లాల్లోనూ డెంగ్యూ కేసులు నమోదవడంతోపాటు.. విష జ్వరాలు పెరుగుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తున్న ఔట్ పేషంట్లలో ఎక్కువ కేసులు డెంగ్యూవే ఉంటున్నాయి. ఆ తరువాత వైరల్ ఫీవర్ కేసులు ఎక్కువగా ఉంటున్నాయి.

ప్రైవేటు ఆసుపత్రుల్లోనూ చేరుతున్న వారిలో కూడా డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయి. రాష్ట్రంలో భారీవర్షాలు కురిసి ఆగిపోయినప్పటికీ రాష్ట్రంలోని ఎక్కువ జిల్లాల్లో ఇప్పటికీ వరద నీరునిలిచి ఉండటంతో వాటిలో పుట్టే దోమల కారణంగా డెంగ్యూ జ్వరాలు ప్రబలుతున్నాయి. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో అయితే చెప్పాల్సిన అవసరమేలేదు. వీటితోపాటు హైదరాబాద్‌లోని బస్తీల్లోనూ నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి రోజు డెంగ్యూ కేసులు 10వేల నుంచి 12వేలవరకు నమోదవుతున్నట్టు వైద్యశాఖ గణాంకాలద్వారా తెలుస్తోంది. నమోదైన కేసుల్లో డెంగ్యూ చికిత్స అందించాల్సిన కేసులు 40 శాతానికిపైగా ఉంటున్నాయి. రాష్ట్రంలో డెంగ్యూ కేసులు పెరగడానికి ప్రధాన కారణం గత కొద్ది రోజులుగా రాష్ట్రంలో కురిసిన భారీవర్షాలే. రాష్ట్రంలో కురిసిన భారీవర్షాలు, వరదల కారణంగా చాలా చోట్ల నీరునిల్వ ఉంది. నీరు నిల్వ ఉండటంతో ఆ నీటిలో పుట్టేదోమల ద్వారా డెంగ్యూ వ్యాధి ప్రబలు తుంది. డెంగ్యూ వ్యాధిపగలుకుట్టే దోమల వల్లనే వస్తుందని వైద్యులు చెబుతున్నారు. నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని నిల్వఉన్న నీటిలో లార్వా పెరగకుండా చర్యలు తీసుకుంటే డెంగ్యూను నివారించడానికి అవకాశం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఒకవేళ ఏదైనా పరిస్థితుల్లో డెంగ్యూ జ్వరం వస్తే వెంటనే చికిత్స తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చికిత్స తీసుకోవడంలో ఆలస్యం చేసినా చికిత్సలో అలసత్వం ప్రదర్శించినా డెంగ్యూ ఫీవర్ సీరియస్ అయ్యే ప్రమాదం ఉంటుందని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా డెంగ్యూ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు నీరునిల్వ ఉండకుండా చూసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. డెంగ్యూ లక్షణాల్లో ప్రధానంగా విపరీతమైన జ్వరం,ఒళ్లు నొప్పులు, కనుగుడ్లలో నొప్పులు ఉంటాయని అలాగే చర్మంపై దద్దర్లు వస్తుంటాయని వైద్యులు చెబు తున్నారు. డెంగ్యూగా గుర్తించిన వెంటనేచికిత్సను తీసుకోవల్సి ఉంటుంది. డెంగ్యూ ఫీవర్‌కు సాధారణ జ్వరం చికిత్స తీసుకుంటే సరిపోదని వైద్యులంటున్నారు. సాధారణ జ్వరం ఒకటి, రెండు రోజుల్లో తగ్గిపోతుందని.. కానీ డెంగ్యూ ఫీవర్ మాత్రం 3,4 రోజుల తరువాత పెరిగేఅవకాశం ఉంటుందని.. ఇంకా సిరియస్ అయితే బ్లడ్ ప్లేట్‌లెట్స్‌ను ఇవ్వాల్సి వస్తుందని డాక్టర్లుచెబుతున్నారు. డెంగ్యూ ఫీవర్‌ను వెంటనే గుర్తిం చకపోతే శరీరంలోని ఊపిరితిత్తులు, మూత్రపిండాలపై ప్రభా వంపడే అవకాశం ఉంటుందని.. ఇంకా ఎక్కువైతే మెదడుపై కూడా ఎఫెక్ట్‌పడే ప్రమాదం ఉంది. ఇది మరీ ఎక్కువైతేమృత్యువాతపడే అవకాశం కూడా ఉంటుందని వైద్యులంటున్నారు. డెంగ్యూ లక్షణాలను గుర్తించడంలో ప్రజలు ఇబ్బందిపడుతున్నట్టు చెబుతున్నారు. జ్వరం వస్తే సాధారణ జ్వరంగానే ప్రజలు భావిస్తున్నారని డాక్టర్లు అంటున్నారు. జ్వరం లక్షణాలు ఉంటేవారికి రాపిడ్ టెస్ట్ చేస్తే అందులో పాజిటివ్‌వస్తే వారికి డెంగ్యూ చికిత్స అందిస్తున్నారు. ఈ రాపిడ్‌టెస్టు ఇటుప్రభుత్వ ఆసుపత్రులతోపాటు ప్రైవేటు ఆసుపత్రుల్లోనూ అందుబాటులో ఉంది. ఇది కాకుండా సిరాలజీ టెస్టును చేస్తే కరెక్ట్‌గా ఉంటుందని.. కానీ సిరాలజీ టెస్ట్‌ఫలితాలు రావడానికి 24 గంటలు పడుతుందని ఈ సిరాలజీ టెస్ట్ కేవలం ప్రభుత్వఆసుపత్రుల్లోనే ఉంటుంది. సిరాలజీ టెస్ట్ చేయించుకోవడమే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ ఈపరీక్షను ఉచితంగా చేస్తారని వైద్యులు చెబుతున్నారు. డెంగ్యూ జ్వరంరావడం ప్రధాన కారణం ఎడిస్ దోమ కాటు. పగటి పూట ఉండే ఏడిస్ దోమ కాటు మూలంగా డెంగ్యూఫీవర్ వస్తుందని వైద్యులు చెబుతున్నారు. ఈ ఎడిస్ దోమను టైగర్ మస్కిటో అంటారు. టైగర్ మస్కిటో కుట్టడంవలన డెంగ్యూ ఫీవర్‌వస్తుంది. సాధారణంగా ఈ ఎడిస్ దోమలునిల్వ ఉన్ననీటిలో లార్వా పెరగడంతోవృద్ధి చెందుతాయి. డెంగ్యూ ఫీవర్ అనేది ఎక్కువ మంది ఒకే ప్రాంతంలో ఉన్న వారిలో ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది. ప్రధానంగా హాస్టల్స్‌లో ఉండే వారికి ఈ దోమలు కుట్టడంతో డెంగ్యూ ఫీవర్ వచ్చే అవకాశం ఉంటుంది. ●

# ఆరని మంటలు!

**ఎ.వి.వి ప్రసాద్**

హర్యానా

మణిపూర్‌లో మంటలు ఇంకా చల్లారనే లేదు.. హర్యానాలో అంటుకున్నాయి. గత వారమంతా హర్యానాలోని పలు ప్రాంతాలు అట్టుడుకుతూనే ఉన్నాయి. తొలుత అతి సాధారణమైన సంఘటనగానే మొదలైనా చినికి చినికి గాలివానగా మారుతున్నాయి. ఖట్టర్ ప్రభుత్వానికి కంటిపై కునుకు రాకుండా చేస్తున్నాయి. ఎక్కడ మొదలైందో, ఎందుకు మొదలైందో తెలియకుండానే పలు ప్రాంతాలకు వ్యాపిస్తున్నాయి. గత సోమవారం (31,జులై) నుహ్‌జిల్లాలోని నంద్ గ్రామంలో హఠాత్తుగా అల్లర్లు మొదలయ్యాయి. కొద్ది గంటల్లోనే అవి జిల్లా అంతటా వ్యాపించాయి. మర్నాడు గురుగావ్‌ను తాకాయి. ఆ తర్వాత ఢిల్లీ సరిహద్దుల దాకా వెళ్లాయి. ఈ లోగా ఆరుగురు మరణించారు, కొన్ని వందల మంది గాయపడ్డారు. అక్కడితో ఆగకుండా, దగ్ధకాండ కూడా పెద్ద ఎత్తునే చెలరేగింది. ఇళ్లు బూడిదయ్యాయి. ఆ సెగలు ఇంకా తగులుతూనే ఉన్నాయి. విశ్వహిందూపరిషత్ (విహెచ్‌పి) ఆధ్వర్యంలో చేపట్టిన బ్రిజ్‌మండల్ జలాభిషేక యాత్ర గురుగావ్ అల్వార్ జాతీయ రహదారి మీదుగా నుహ్‌జిల్లా నంద్ గ్రామానికి చేరుకోగానే ఓ వర్గానికి చెందిన యువకులు అడ్డుకొన్నారట. దానితో ఇరువర్గాల మధ్య ఘర్షణలు చెలరేగాయి. బజరంగ్‌దళ్‌కు చెందిన మెనూ మనేసర్ అనే కార్యకర్త ఆ సమయంలోనే ఓ విడియో విడుదల చేస్తూ, శోభయాత్రలో అందరూ పాల్గొనాలనీ, ఎవరు ఆపగలరో చూస్తాననీ అంటూ పిలుపు నిచ్చాడట. అతడిని 'గో రక్షక్'గా కూడా అంటారు. అతడు మరో వర్గానికి చెందిన జంటహత్యల కేసులో నిందితుడుగా కూడా ఉన్నాడు. ఆ ఊరేగింపు సందర్భంగా అతడు విడుదల చేసిన ఆ విడియో వల్లనే అల్లర్లు చెలరేగాయని కూడా అందరూ భావిస్తున్నారు. అతడు యాత్రలో పాల్గొన్నాడో లేదో తెలియదుగాని అతడి విడియో మాత్రం పెద్ద ప్రభావాన్నే చూపింది. అల్లర్లు ఢిల్లీ సరిహద్దుల దాకా వ్యాపించే సరికి కేంద్రం వెంటనే 15 కంపెనీల పారామిలటరీ బలగాలను కూడా పంపించింది. అయినా ఫలితం స్వల్పమే. అల్లర్లు వ్యాపిస్తూనే ఉన్నాయి. ఘటనలు పెరుగుతూనే ఉన్నాయి. ఘటన చిన్నదిగానే కనిపించినా, దాని నేపథ్యం మాత్రం పెద్దదే. సాధారణంగా అంత చిన్నకారణానికే ఇంత భారీ ఘర్షణలు జరగాలా? అనే ప్రశ్నకూడా తలెత్తుతుంది. ఆ హింసాకాండ వెనుక పెద్దకుట్రే ఉన్నదని చాలా మంది అనుమానం. కొద్ది కాలం నుండి ఎటువంటి ప్రదర్శనలు, యాత్రలు జరగకుండా నిషేధం విధించినప్పుడు పోలీసు యంత్రాంగం ఈ ఊరేగింపునకు మాత్రం ఎందుకు అనుమతి ఇచ్చిందో తెలియవలసి ఉంది. పైగా ఊరేగింపులోకత్తులు, కటారాలతో కనిపించారు. కొంత మంది వద్ద నాటుబాంబులు ఉన్నట్లు భోగట్టా. ఈ విషయం ముందుగా పోలీసు యంత్రాంగానికి తెలియదా? లేక కావాలనే అనుమతించిందా? ఇది మరో సందేహం.


దగ్ధకాండ

అధికారంలో ఉన్నదిబిజెపి ప్రభుత్వం గనుక విహెచ్‌పి తలపెట్టిన యాత్రకు తేలికగానే అనుమతి లభిస్తుందని అనుకోవచ్చు. కానీ ఊరేగింపులో పాల్గొన్నవారు 'సాయుధులు' కావలసిన అవ సరం ఏముంది? ఆవుల అక్రమ రవాణా నుహ్, గురుగావ్, తదితర ప్రాంతాల్లో ఎక్కువైనట్లుగా ఇటీవల వార్తలు వస్తున్నాయి. గోవులను అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యాపారులు హత్యకు గురైన సంఘటన నాలుగైదు నెలలక్రితమే జరిగింది. ఆ ఘటన తర్వాత రెండు వర్గాల మధ్య తరచుగా ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి. అవి జోరందుకుంటుండగా, విహెచ్‌పి నిర్వ హించిన ఈఊరేగింపు సహజంగానే మరోవర్గాన్ని రెచ్చగొట్టినట్లయింది. మనేసర్ విడియో కూడా మరి కొంత రెచ్చగొట్టింది. అన్నీ కలిపి భారీ ఘర్షణలు వ్యాపించడానికి కారణమయ్యాయి. ఇక్కడ అనుమానించవలసిన విషయం మరొకటి కూడా ఉంది. సాధారణంగా ఎలాంటి ఉద్రిక్తతనైనా ముందే పసిగట్టగలిగిన నిఘా యంత్రాంగం కాని, పోలీసులు కాని నుహ్‌లో జరగబోయే ఘటనలను ఎందుకు తెలుసుకోలేకపోయారు? లేక కావాలనే వదిలేశారా? ఒక ప్రార్థనా మందిరంతో పాటు, పెద్ద సంఖ్యలో దుకాణాలు దగ్ధమయ్యాక ఏమీఎరుగనట్లు పోలీసులు రంగప్రవేశం చేశారు. భివానీలో ఇద్దరు యువకుల మృతికి కారణమైన మనేసర్ ఆయాత్రలో పాల్గొంటాడని ముందు ప్రచారమైంది. అయినా పోలీసులు ప్రత్యేక భద్రత ఏదీ కల్పించకలేకపోయారు. అంటే పోలీసు వర్గాల కనుసన్నల్లోనే ఈ యాత్ర జరిగి ఉండవచ్చని కూడా అనుకోవచ్చు. సాఫ్ట్‌వేర్, ఎన్నో బహుళజాతి సంస్థలు కొలువై ఉన్న హర్యానాలో ఇలాంటి అల్లర్లు చెలరేగితే నష్టం భారీగానే ఉంటుంది గనుక, కొన్ని విషయాలు పైకిరాకుండా పోలీసులు ప్రయత్నించారు గాని, ఒక ఇమామ్ కూడా హత్యకు గురయ్యారనే సమాచారం తెలియగానే సరిహద్దులు సైతం కంపించాయి. ఆ ప్రాంతాలలో 144 సెక్షన్ విధించినా ఫలితం లేకపోయింది. దుకాణాల దహనం, లూటీలు పోలీసుల కళ్లముందే జరిగిపోయాయి. నుహ్ సమీపంలోని ఒక ఆలయంలో అనేకమంది యాత్రికులను నిర్బంధించారని హర్యానా హోంమంత్రి అనిల్‌విజ్ చేసిన ఓ ప్రకటన కూడా ఒక వర్గం వారిలో ఉద్రిక్తతలను పెంచింది. ఈ ఉద్రిక్తతలు రకరకాలుగా ఉన్నా, ఒక వర్గం మరో వర్గాన్ని అణచివేయడమే లక్ష్యంగా సాగాయి. ఫరీదాబాద్ రేవారి ప్రాంతాలుకూడా గత రెండు రోజులుగా అట్టుడికిపోతున్నాయి. చివరికి నుహ్‌లో కర్ఫ్యూ కూడా పెట్టవలసి వచ్చింది. ఉద్రిక్తతలు పెరుగుతాయనే సమాచారం ముందుగానే పోలీసు యంత్రాంగానికి తప్పక తెలుస్తుంది. అటువంటప్పుడు ఆ యాత్రలను కొంతకాలం వాయిదావేసి ఉంటే పరిస్థితి ఇంతలా క్షీణించి ఉండేదికాదు. అంతా పోలీసుల చేతుల్లోనే ఉంది. సమస్య మూలాన్ని పక్కనపెడితే, ఏ సమాజమైనా కృశించిపోతుంది. అధికార యంత్రాంగం దానికి తగినట్లుగా వ్యవహరించడం చాలాఅవసరం. ●

# ఐసిస్‌చీఫ్‌గా ఐదో అధినేత!

**గన్ని మోహన్**

సిరియా

ఉగ్రవాద సంస్థల్లో అత్యంతప్రమాదకరమైన సంస్థగాను, అత్యంత క్రూరత్వం నిండిన సంస్థగా ఐసిస్‌కు ప్రపంచదేశాల్లో పేరుంది. ఐక్యరాజ్య సమితి నిషేధిత జాబితాలో ఐసిస్ ఉగ్రవాదసంస్థపేరు ముందుంటుంది. ఇస్లామ్ రాజ్యస్థాపన కోసమే జీహాది పేరిట నిర్వహిస్తున్న మారణహోమంలో ప్రజలు శలభాల్లా నలిగిపోయారు. సిరియాను కేంద్రంగా చేసుకుని కొనసాగిన ఈ సంస్థకు దేశవిదేశాల్లోసైతం సానుభూతిపరులు, మద్దతుదారులు నిండి ఉండటంతో సంస్థ కార్యకలాపాలు యధేచ్ఛగాసాగాయి. సంస్థకు మొట్టమొదటి వ్యవస్థాపకుడుగా అబూబాకర్ బాగ్దాది వచ్చినప్పటినుంచి ఇస్లామ్ వ్యతిరేక సంస్థలు, దేశాలనే లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపారు. ప్రత్యేకించి శ్వేతజాతి ప్రభుత్వాలు పాలకులపైనే దృష్టిపెట్టి పాశ్చాత్య దేశాలవల్లనే తమ సామ్రాజ్యస్థాపనకు గండిపడుతున్నదని చెపుతూ బాగ్దాది ఆనాడు యుద్ధంచేసాడు. చివరకు అమెరికా సేనల చేతిలోనే హతుడయ్యాడు. విచిత్రం ఏమిటంటే 2014నుంచి ఉనికిలోనికి వచ్చిన ఇస్లామిక్‌స్టేట్‌ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా (ఐసిస్) స్వల్ప వ్యవధిలోనే అధిపతులను కోల్పోయింది. ఉగ్రవాద కార్యకలాపాలను ఏరూపంలో ఉన్నా నిర్మూలించాల్సిందేనన్న సంకీర్ణ సేనల శపథంతో ఐసిస్ నిర్మూలన లక్ష్యంగా కొనసాగింది. ఈ సంస్థకు నియమితుడయిన నాలుగో అధిపతి అబూ అల్‌హుసేన్ ఆల్‌హుస్సేని అల్‌ఖురాషి వాయవ్య సిరియాలో హతుడయినట్లు ఇటలీ అధ్యక్షుడు తయ్యిబ్ ఎర్డొగాన్ ప్రకటించారు. ఈ జీహాది నేత మరో జీహాదిగ్రూపు హయత్ తహ్రీర్ అల్ షామ్‌తో జరుగుతున్న యుద్ధంలో ఇడ్లిబ్‌ప్రావిన్స్‌లోనే హతుడయినట్లు తేలింది. ఇందుకు తగినట్లే ఐఎస్ ప్రతినిధికూడా ముందుగా రికార్డుచేసిన సందేశాన్ని టెలిగ్రామ్ మెసేజింగ్ యాప్‌లలో విడుదలచేసారు. అయితే ఎప్పుడు చనిపోయాడన్న అంశాన్ని మాత్రం స్పష్టం చేయలేకపోయారు. దానితో వెంటనే ఆ గ్రూప్‌నకు ఒక అధినేత అత్యవసరం అయింది. అందువల్లనే అప్పటికప్పుడు అబూ హఫ్స్ అల్‌హషిమి అల్‌ఖురాషిని ఐసిస్ అధినేతగా ప్రకటించారు. తుర్కియేకు చెందిన ఎంఐటి ఇంటెలిజెన్స్ ఏజెన్సీ కొనసాగించిన ఆపరేషన్‌లోనే వాయవ్య సిరియాలో అంతమొందినట్లు వెల్లడించారు. అల్ ఖురాషిని తమ సేనలే సిరియాలో మట్టుబెట్టాయని చెప్పిన ఎర్డొగాన్ ఈసందర్భంగా ఐఎస్‌కు ఉన్న అరబిక్‌పేరు దాయెష్ పదం వినియోగించడంతో ఐసిస్ అధినేత హతుడయ్యాడని బాహ్యప్రపంచం విశ్వసించింది. నిర్ధారణకోసం ఒక కంచెవేసి ఉన్న భవనం దృశ్యాలు టర్కీ మీడియా విడుదలచేసింది. వ్యవసాయ క్షేత్రం మధ్యలో ఉన్న భవనంలోనే ఐసిస్ అధినేత తలదాచుకుంటూ ఆపరేషన్ కొనసాగించారని ప్రకటించింది. విచిత్రం ఏమిటంటే ఐసిస్ అధినేతలందరూ కూడా ఇంచుమించుగా ఇడ్లిబ్‌ప్రావిన్స్‌లోనే హతమయ్యారు. ఈప్రాంతం టర్కీ మద్దతున్న రెబెల్స్‌పర్యవేక్షణలో ఉంటుంది. గ్రూప్‌చీఫ్ నుంచి ఇప్పటివరకూ కూడా ఇక్కడే ఈప్రాంతంలోనే హతులయ్యారు. ఐసిస్ తన ప్రత్యర్థి హెచ్‌టిఎస్‌నే ఈ ఆపరేషన్ నిర్వహించిందని ప్రకటించింది. అయితే ఆ సంస్థపరంగా ఎలాంటి ప్రకటన విడుదల కాలేదు. అమెరికా, ఇతర పాశ్చాత్య ప్రభుత్వాలు హెచ్‌టిఎస్‌ను కూడా బ్లాక్‌లిస్ట్‌లోనే ఉంచాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే ప్రస్తుత ఐసిస్ అధినేతను మట్టుబెట్టేందుకు టర్కీ ఎంఐటి ఏజెన్సీ నాలుగు గంటలపాటు ఆపరేషన్ నిర్వహించిందని వెల్లడించింది. టర్కీ దళాలు తనను మట్టుబెడతాయని గ్రహించినవెంటనే ఐసిస్ అధినేత తాను ధరించిన స్యూసైడ్‌కోట్‌ను కూడా తొలగించేసాడని ఈఆపరేషన్‌లో టర్కీ దళాలకు ఎలాంటి నష్టం జరగలేదని కూడా ఎర్డొగాన్ ప్రభుత్వం ప్రకటించింది. 2014నుంచి ఉనికిలోకి వచ్చిన ఇరాక్ అండ్ సిరియాల్లో ఐసిస్ అనేక లోయప్రాంతాలను స్వాధీనంచేసుకుంది. తనకు తానుగా ఒక మతసామ్రాజ్యాన్ని ప్రకటించుకుంది. అప్పటినుంచి వరుసగా ఐసిస్ కార్యకలాపాలు నిర్విఘ్నంగా కొనసాగించింది. 2017లో ఇరాక్‌లో ఈ సంస్థకు గడ్డుకాలం ఏర్పడింది. ఈ రెండేళ్ల తర్వాత సిరియాలోకూడా సంస్థ మనుగడ కష్టంగా మారింది. అయితే ఇప్పటికీ స్లీపర్‌సెల్స్ ఈరెండు దేశాల్లోను దాడులు నిర్వహిస్తున్నాయి. గత ఏడాది నవంబరులోనే ఐఎస్ తమ నేత అబుహసన్ అల్‌హషిమి అల్‌ఖురేషిని పాశ్చాత్య మద్దతున్న దళాలు హతమార్చాయని ప్రకటించింది. ఒకప్పుడు అబూబాకర్ బాగ్దాదిని అంతంచేయడంలో అతడు తలదాచుకున్న స్థావరంలోనికి అమెరికా జాగిలాలను ముందు పంపించి ఆపై దాడులు నిర్వహించి మట్టుబెట్టిన సంగతి తెలిసిందే. ఇపుడు అల్‌ఖురాషికి ముందున్న అధినేత అబు ఇబ్రహీమ్ ఆల్‌ఖురాషిని కూడా ఇడ్లిబ్‌ప్రాంతంలోనే అమెరికా దళాల దాడుల్లో హతుడయ్యాడు. అలాగే ఈ సంస్థ వ్యవస్థాపక చీఫ్ అబూబాకర్ ఆల్ బాగ్దాదిని కూడా 2019లో టర్కీ మద్దతున్న ఇడ్లిబ్‌ప్రాంతంలోనే అంతమొందించారు. ఇపుడు కొత్తగా వచ్చిన ఐదో అధినేత అబూ హఫ్స్ అల్‌హష్మి, అల్‌ఖురాషి సంస్థ విస్తరణలో పాలుపంచుకుంటారని కూడా ఐసిస్ ప్రకటించుకుంది. ఈక్రమంలో ఐసిస్‌ను మట్టుబెట్టాలన్న పాశ్చాత్యదేశాల వ్యూహం ఎంతమేర సత్ఫలితాలిస్తుందనేది చెప్పడం కష్టమే. ఇప్పటికీ స్లీపర్ సెల్స్ ఎక్కడో ఒకచోట దాడులు నిర్వహిస్తూనే ఉన్నాయి. అత్యంత ఉగ్రవాద సంస్థలుగా ప్రపంచంలో ఇపుడు అల్‌ఖైదా, ఐసిస్‌లనే ప్రపంచదేశాలు పేర్కొంటున్నాయి. వీటిలో అల్‌ఖైదా నుంచి కూడా అధిపతులను అమెరికా సేనలు ఇదే విధంగా మట్టుబెట్టాయి. ఇపుడు ఐసిస్‌ను కూడా కట్టడిచేసేందుకుపొరుగుననే ఉన్న దేశాల మద్దతును తీసుకుంటున్న అగ్రరాజ్యాలు కొత్తఅధినేతపైనా ఫోకస్ పెంచుతుందనడంలో ఎలాంటి సందేహంలేదు. ●


ఐసిస్

# కొత్త ఓటు బ్యాంకుతో గెలిచే వ్యూహం!


డాక్టర్ తిరుణహరి శేషు

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత మూడోసారి జరగబోతున్న రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలవడానికి అధికార భారత రాష్ట్ర సమితి ప్రధాన ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ బిజెపిలు గెలుపు వ్యూహాలను సిద్ధం చేసుకున్నట్లుగా కనిపిస్తుంది. గతరెండు శాసనసభ ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ మూడోసారి గెలిచి హ్యాట్రిక్ విజయం సాధించాలనే వ్యూహాలను సిద్ధం చేసుకుంటుంటే గత రెండు పర్యాయాలు ఎదురైన పరాభవానికి బదులు తీర్చుకునే విధంగా మూడోసారి అయినా గెలవాలనే పట్టుదలతో కాంగ్రెస్ పార్టీ ముందుకెళుతుంది. పెరిగిన బలంతో ఎలాగైనా గెలిచి తన సత్తా చాటి దక్షిణాదిలో కూడా బలమైన పార్టీగా ఎదగాలని బిజెపి తన వ్యూహాలకు పదును పెడుతున్నట్లుగా కనిపిస్తుంది. గత రెండు శాసనసభ ఎన్నికలలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య ముఖాముఖిపోరు జరిగింది. కానీ రాబోయే శాసనసభ ఎన్నికలలో తెలంగాణ రాజకీయ ముఖచిత్రంపై మొదటిసారిగా టిఆర్ఎస్ కాంగ్రెస్, బిజెపి పార్టీల మధ్యత్రిముఖ పోటీ జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత శాసనసభ ఎన్నికలలో 6.9 శాతం ఓట్లు సాధించి ఒకే ఒక శాసనసభ స్థానంలో గెలిచిన బిజెపి లోక్‌సభ ఎన్నికల నాటికి బలపడి నాలుగు లోక్‌సభ స్థానాలు గెలవడంతో బలం పెంచుకున్న బిజెపి ఈసారి జరిగే శాసనసభ ఎన్నికలలో బలమైన పోటీదారుగా రాజకీయ క్షేత్రంలో నిలబడటంతో మూడు పార్టీల మధ్య త్రిముఖ పోటీ అనివార్యంగా కనిపిస్తుంది. మూడోసారి అధికారం నిలబెట్టుకుని దేశవ్యాప్తంగా జాతీయ పార్టీగా విస్తరించి లోక్‌సభ ఎన్నికల నాటికి జాతీయ రాజకీయాలలో కీలకం కావాలని బిఆర్ఎస్ తెలంగాణలో గెలవటం ద్వారా బలం పెంచుకొని రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్ రాష్ట్ర శాసనసభ ఎన్నికలతోపాటు లోక్‌సభ ఎన్నికలలో కూడా సానుకూలమైన ఫలితాలు సాధించాలని కాంగ్రెస్‌పార్టీ కర్ణాటక ఎన్నికలలో ఓటమి తర్వాత వస్తున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో తన అదృష్టాన్ని పరీక్షించుకుని దక్షిణాదిలో తమబలం పెంచుకోవడం ద్వారా మరొకసారి కేంద్రంలో అధికారంలోకి రావాలని బిజెపి ప్రయత్నిస్తున్న తరుణంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలుపు మూడు పార్టీలకు కీలకంగా మారింది. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలిచిన పార్టీకి జాతీయ రాజకీయాలలో పట్టు చిక్కటమే కాదు తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు దేశ రాజకీయాలను ప్రభావితం చేసే అవకాశం కూడా ఉంది. కాబట్టి తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలుపుమూడు పార్టీలకు కీలకంగా మారింది. కర్ణాటక రాష్ట్ర శాసనసభ ఎన్నికల తర్వాత తెలంగాణ రాష్ట్రరాజకీయాలలో చాలా స్పష్టమైన మార్పు కనిపిస్తుంది. కర్ణాటక ఎన్నికల ఫలితాలు ఒక విధంగా కాంగ్రెస్ పార్టీకి ఊపిరి పోశాయనే చెప్పాలి. కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి సద్దుమనగటం బలమైన వ్యక్తిగత చరిష్మా కలిగిన నేతలు కాంగ్రెస్‌పార్టీలో చేరటం కాంగ్రెస్ పార్టీ పట్ల వివిధ వర్గాల ప్రజలలో సానుకూలమైన దృక్పథం ఏర్పడటంతో కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్‌ని ఎదుర్కొనే బలమైన పార్టీగా కనపడుతుంది. కర్ణాటక ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌పార్టీ బలాన్ని తక్కువగా అంచనా వేసిన కెసిఆర్ గెలుపుపై ధీమాగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఒక్కసారిగా రాష్ట్రంలో బలపడుతున్న కాంగ్రెస్ పార్టీని ఎదుర్కోవడానికి వరుసగా రెండుసార్లు అధికారంలో ఉండటం వలన సహజంగా ఏర్పడే ప్రభుత్వ ప్రజా వ్యతిరేకత నుండి బయటపడి హ్యాట్రిక్ విజయం సాధించడానికి టిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ వేస్తున్న కొత్త ఎత్తుగడ కొత్త ఓటు



***వరుసగా రెండుసార్లు అధికారంలో ఉండటం వలన ఏర్పడే సహజ ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓటు అటుకాంగ్రెస్, ఇటు బిజెపి పార్టీల మధ్య చీలిపోవడం ద్వారా వచ్చే అనుకూల తతో గతంలో పార్టీకి ఉన్న ఓటు బ్యాంకుని సుస్థిరం చేసుకుని కొత్త ఓటు బ్యాంకుని సృష్టించి ఎన్నికలలో గట్టెక్కాలనేది కెసిఆర్ రాజకీయ వ్యూహంగా కనిపిస్తుంది. కొత్త పథకాల ద్వారా ఏర్పాటయ్యే కొత్త ఓటు బ్యాంకుతో ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓటుని అధిగమించి గెలుపు తీరాలకు చేరాలని కెసిఆర్ వేస్తున్న ఎన్నికల ఎత్తుగడగా చూడాలి. బిఆర్ఎస్ పార్టీ సంస్థగతంగా బలంగా ఉండటం అధికారంలో ఉండటం కలిసి వచ్చే అంశంతోపాటు మహాభారత యుద్ధంలో పాండవులు బలహీనంగా ఉన్నా శ్రీ కృష్ణుడి ఎత్తుగడలతో విజయం సాధించిన విధంగానే రాజకీయ ఎత్తుగడలతో కెసిఆర్ ఎలాగైనా విజయం సాధించి పెడతారని బిఆర్ఎస్ పార్టీ నేతలు బలంగా విశ్వసిస్తున్నారు.***

బ్యాంకుని తయారు చేసుకోవడం. తమ పార్టీకి ఉన్న నాయకులు కార్యకర్తల బలంతోపాటు పాత ఓటు బ్యాంకుని సానుభూతి పరులను కాపాడుకోవడంతోపాటు కొత్త పథకాల ద్వారా కొత్త ఓటు బ్యాంకుని తయారు చేసుకుని ఎన్నికలలో గెలవాలనేది కెసిఆర్ కొత్త ఎత్తుగడగా కనిపిస్తుంది. గత కొన్నిరోజులుగా కెసిఆర్ ప్రకటిస్తున్న కొత్త పథకాలు కొత్త ఓటు బ్యాంకుని తయారుచేసుకోవడంలో భాగమే అని విశ్లేషకులు భావిస్తున్నారు. పోడు పట్టాల పంపిణీ, గృహలక్ష్మీ బిసి వృత్తిదారులకు మైనార్టీలకు లక్ష రూపాయల సహాయం, విఆర్ఏలను ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా అవకాశం కల్పించడం, బిడి టేకిదారులకు పెన్షన్ అవకాశంకల్పించడం, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడం లాంటి కార్యక్రమాల ద్వారా 20 నుండి 25 లక్షల కొత్త ఓటు బ్యాంకుని తయారుచేసుకోవడం, రైతు రుణమాఫీ వికలాంగులకి పెన్షన్‌పెంపు, సామాజిక పెన్షన్ల పెంపు దళిత బంధు, రైతుబంధు, కళ్యాణ లక్ష్మి రెండో విడత, గొర్రెల పంపిణీ లాంటి పథకాల లబ్ధిదారుల ద్వారా తన ఓటు బ్యాంకుని సుస్థిరం చేసుకోవడం, ఉద్యోగులకు రెండవ పిఆర్‌సికి కమిటీ మధ్యంతర భృతి బదలీలు చేపట్టడం, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాల పెంపు ద్వారా ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను తగ్గించుకొని మరికొన్ని కొత్త పథకాల ద్వారా హామీల ద్వారా మూడోసారి గెలుపు గుర్రం ఎక్కాలనేది కెసిఆర్ వ్యూహంగా కనిపిస్తుంది. రైతు రుణమాఫీ, ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వఉద్యోగులుగా గుర్తించడం, పోడు భూములకు పట్టాలివ్వడం ద్వారా ప్రతిపక్షాలకు నోట మాట రావడం లేదని హరీష్‌రావు వ్యాఖ్యానించారు. మరో మంత్రి ఎన్నికల కోసమే ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తున్నామన్నారు. దీనిబట్టి కొత్త ఓటు బ్యాంకు ద్వారా మరొకసారి అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తున్నారనేది తేటతెల్లమవుతుంది. వరుసగా రెండుసార్లు అధికారంలో ఉండటం వలన ఏర్పడే సహజ ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓటు అటుకాంగ్రెస్, ఇటు బిజెపి పార్టీల మధ్య చీలిపోవడం ద్వారా వచ్చే అనుకూలతతో గతంలో పార్టీకి ఉన్న ఓటు బ్యాంకుని సుస్థిరం చేసుకుని కొత్త ఓటు బ్యాంకుని సృష్టించి ఎన్నికలలో గట్టెక్కాలనేది కెసిఆర్ రాజకీయ వ్యూహంగా కనిపిస్తుంది. కొత్త పథకాల ద్వారా ఏర్పాటయ్యే కొత్త ఓటు బ్యాంకుతో ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓటుని అధిగమించి గెలుపు తీరాలకు చేరాలని కెసిఆర్ వేస్తున్న ఎన్నికల ఎత్తుగడగా చూడాలి. బిఆర్ఎస్ పార్టీ సంస్థగతంగా బలంగా ఉండటం అధికారంలో ఉండటం కలిసి వచ్చే అంశంతోపాటు మహాభారత యుద్ధంలో పాండవులు బలహీనంగా ఉన్నా శ్రీ కృష్ణుడి ఎత్తుగడలతో విజయం సాధించిన విధంగానే రాజకీయ ఎత్తుగడలతో కెసిఆర్ ఎలాగైనా విజయం సాధించి పెడతారని బిఆర్ఎస్ పార్టీ నేతలు బలంగా విశ్వసిస్తున్నారు. ఏదిఏమైనా ప్రభుత్వ ప్రజావ్యతిరేకతను తట్టుకొని పెరిగిన ప్రతిపక్షాల బలాన్ని ఎదుర్కొని గత రెండు ఎన్నికలలో విజయం సాధించినంత సులువుగా మూడోసారి బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించలేదనే అభిప్రాయం క్షేత్రస్థాయిలో వ్యక్తమవుతుంది. త్రిముఖ పోటీలో భాగంగా రాబోయే శాసనసభ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ మెజార్టీకి కావలసిన 60 శాసనసభ స్థానాలు గెలవలేని పక్షంలో ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన మెజార్టీని కూడగట్టడానికి కెసిఆర్ ఇప్పటి నుండే ప్రణాళికలు రూపొందిస్తున్నారనే అభిప్రాయాలు కూడా ఉన్నాయి. మొదటి శాసనసభ ఎన్నికలలో తెలంగాణ అంశం రెండవ శాసనసభ ఎన్నికలలో ఆంధ్రపార్టీలు తెలంగాణలో దొడ్డిదారిన అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తున్నాయనే అంశం ఓటర్లను ప్రభావితం చేసింది. మూడోసారి జరగబోయే ఎన్నికలలో ఆ విధమైన భావోద్వేగమైన ప్రభావిత అంశాలు లేకపోవడం వల్ల అన్ని రాజకీయపార్టీలు గెలుపుపై అపనమ్మకంతో కనిపించడం కొసమెరుపు. ●

# విజయవాడ వార్త



## ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ నియామకం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్టు5, ప్రభాతవార్త: వర్సిటీలోని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నూతన కమిటీని నియమించినట్లు గుంటూరు జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి ఎం. కిరణ్‌కుమార్ తెలిపారు. నూతన అధ్యక్షునిగా సంతోష్, కార్యదర్శిగా ఆదిశేషు, ఉపాధ్యక్షులుగా ప్రవీణ్, శామ్, సహాయ కార్యదర్శిగా మనోజ్ బాలాజీ, శ్రావణ్, పవన్‌సాయి, కన్వీనర్‌గా సురేఖా, మహిళా కన్వీనర్‌గా ఊర్మిళ, సుస్మితలను నియమించినట్లు వివరించారు. నూతన కమిటీ విద్యార్థి సమస్యలపై స్పందించి పరిష్కారమార్గాలను చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కె.రూపాస్ భరత్‌చంద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వార్షిక సర్వసభ్య సమావేశం

గుంటూరు కల్చరల్, ఆగస్టు 5, ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని బాలాజీ కళ్యాణమండపం లో శనివారం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వార్షిక సర్వసభ్య సమావేశం మరియు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం విజయవంతంగా జరిగింది.మానవత వ్యవస్థాపకులు ఎన్ రామచంద్రారెడ్డి ఉపనిషత్తుల సారాంశాన్ని,విలువలు,ధర్మం,శాంతి,ఆనందరం యొక్క ఔన్నత్యాన్ని తెలియజేశారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ సేవాతత్పరులు చుక్కపల్లి రమేష్ మానవతా సంస్థ ఆశయాలను,అందిస్తున్న సేవలను కొనియాడారు.మానవత సేవా కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తామని గుంటూరు చైర్మన్ పావులూరి రమేష్ తెలిపారు.2023-24సంవత్సరానికి గాను అధ్యక్షురాలుగా పి.విమలకుమారి,కార్యదర్శిగా సుబ్రహ్మణ్యం,కోశాధికారిగా టివి సాయిరాం మరియు ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకొని వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు.మానవతా సంస్థకు స్వచ్ఛందంగా విరాణాలు అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో గోలి లక్ష్మయ్య,నూతలపాటి తిరుపతయ్య,భారతి ధార్మిక విజ్ఞాన పరిషత్ సంస్థ అధ్యక్షులు బొల్లేపల్లి సత్యనారాయణ,వెంకటేశ్వర దేవాలయ ఆలయ కమిటి చైర్మన్ మస్తానయ్య,మానవతా సెంట్రల్ కమిటీ చైర్మన్ రామానుజులు రెడ్డి,డైరెక్టర్లు,గౌరవ సలహాదారులు,సభ్యులు,శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## జూనియర్ ఇంటర్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

గుంటూరు విద్య, ఆగస్టు 5, ప్రభాతవార్త : 2023ఏప్రిల్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన జూనియర్ ఇంటర్ విద్యార్థులకు మాస్టర్ మైండ్స్ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలను అందించనున్నట్లు సంస్థ డైరెక్టర్ మట్టుపల్లి మోహన్ తెలిపారు.ఈనెల 6 ఆదివారం సాయంత్రం 5గంటలకు అద్దంకిలోని శ్రీవెంకటేశ్వర కళ్యాణ మండపం (గీత మందిరం)చిరునామాలో జరిగే ప్రతిభా పురస్కారాల కార్యక్రమానికి హాజరు కావాలన్నారు.ఎంపిసీ విద్యార్థులు 430మార్కులకు పైగా బైపిసి విద్యార్థులు 400మార్కులకు పైగా ఎంఈసీ విద్యార్థులు 470మార్కులకు పైగా సిఇసి విద్యార్థులు 450మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు ఈ ప్రతిభా పురస్కారాలు పొందడానికి అర్హులని ఆయన పేర్కొన్నారు.ఆయా విద్యార్థులకు మెమోంటోతో పాటు నగదు పురస్కారం ప్రశంసా పత్రం అందజేయడం జరుగుతుందన్నారు.విద్యార్థులు కార్యక్రమానికి హాజరయ్యేటప్పుడు ఇంటర్ మార్కులు మెమో ఇంటర్నేట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుంది తీసుకురావాలని,అలాగే ఆధార్ కార్డు,కళాశాల ఐడి కార్డు కూడా వెంట తెచ్చుకోవాలని సూచించారు.ప్రతిభావంతులైన విద్యార్థులు 89784 80385, 8555830687 సెల్ నంబర్లలో సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని,అర్హులైన ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మట్టుపల్లి మోహన్ కోరారు.

## వేదయ్య సంస్మరణ సభలో ప్రముఖుల నివాళి

గుంటూరు కల్చరల్, ఆగస్టు 5, ప్రభాతవార్త : సాహితీవేత్త,కవి,కళాపోషకుడు,సీనియర్ సిటిజన్స్ నేత,కుల వివక్ష వ్యతిరేక ఉద్యమనాయకుడుగా వేదయ్య అనేక రంగాల్లో సేవలందించిన అందరి అభిమానం పొందారని స్థానిక లక్ష్మీపురంలోని ఆయన స్వగృహ ఆవరణలో జరిగిన సంస్మరణ సభలో పాల్గొన్న వివిధ రంగాల ప్రముఖులు నివాళులర్పించారు.సంస్మరణ సభకు అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి అధ్యక్షత వహించారు.సభలో ఏపి పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వేంకటేశ్వర్లు మాట్లాడుతూ వేదయ్య సమాజానికి,తమ పెన్షనర్స్‌కి అందించిన సేవలు ఎప్పటికి మర్చిపోలేనివన్నారు.సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు,ప్రజానాట్యమండలి నేత కాళిదాసు,విప్లవ రచయితల సంఘం నాయకులు రుక్మిణి,సీనియర్ న్యాయవాది వై.కోటేశ్వరరావు,ప్రొఫెసర్ శామ్యూల్,సీనియర్ సిటిజన్స్ నాయకులు తిరుపతయ్య తదితరులు నివాళులర్పించారు.

## అభిమాన తారలు కుటుంబాలతో సందడి

విజయవాడ, ఆగస్టు 5, ప్రభాతవార్త: తెలుగు ప్రేక్షకులను అలరించేలా, నూతనకాన్సెప్ట్‌తో రియాలిటీ షోలను అందిస్తున్న జీ చానల్ తెలుగు ఆదివారం మరింత వినోదాన్ని అందించబోతోందని తెలిపారు.. సూపర్‌క్వీన్, లేడీస్ అండ్ జెంటిల్మన్‌వంటి షోలతో అలరించిన జీ తెలుగు ఈవారం సరికొత్త షోతో రాబోతోందని పేర్కొన్నారు. బుల్లితెర, వెండితెరపై అలరిస్తున్న తారలు తమ కుటుంబాలతో కలిసి సందడి చేయనున్న షో ఫ్యామిలీ నెం.1. ప్రముఖ యాంకర్ రవి, రోహిణి హోస్ట్‌చేయనున్నారని తెలిపారు. ఆగస్టు 6న ప్రారంభమై ప్రతిఆదివారం ఉదయం 11 గంటలకు జీ తెలుగులోప్రసారం కానుందని తెలిపారు.

## సభల్లో సంయమనం పాటించాలి

గుంటూరు కల్చరల్, ఆగస్టు 5, ప్రభాతవార్త : రాహుల్‌గాంధీకి సూరత్ కోర్టు విధించిన రెండేళ్ళ జైలు శిక్ష అమలును నిలిపివేస్తూ సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు అందర్ని ఉద్దేశించి చేసినవేనని ప్రజా జీవితంలో ఉన్నవారు బహిరంగ సభలో ప్రసంగించేటప్పుడు సంయమనం పాటించాల్స ఉందని న్యాయమూర్తుల సూచనలను అందరూ గుర్తుంచుకోవాలని అవగాహన సంస్థ సభ్యులు విజ్ఞప్తి చేశారు. సు ప్రీం "స్టే" రాహుల్ కీ,కాంగ్రెస్ నాయకులందరికీ నైతిక స్థయిర్యాన్ని ఇచ్చే విషయమైన రాహుల్ వ్యాఖ్యలను సుప్రీంకోర్టు సమర్థించలేదన్న విషయాన్ని గుర్తెరిగా ప్రవర్తించాలని కోరారు.

## ప్రపంచ కప్ జావో ప్రచారం ప్రారంభం

విజయవాడ, ఆగస్టు 5, ప్రభాతవార్త: కోకోకోలా కంపెనీకి చెందిన దేశపు స్వదేశీ పానీయాల బ్రాండ్ థమ్స్అప్, ఐసిసి అధికారిక పానీయ భాగస్వామిగా తన తాజా ప్రచారం తూఫాన్ ఉఠావో.. ప్రపంచ కప్ జావో..తో క్రికెట్ ప్రేమికుల అభిరుచిని రేకెత్తించటానికి సిద్ధమైంది. ఐసిసి పురుషుల క్రికెట్ ప్రపంచ కప్ 2023కోసం ఎదురుచూపులు దేశంలో కొతన ఎత్తుకు చేరుకున్నందున థమ్స్అప్ వినూత్న ప్రచార కార్యక్రమం ఈ ఏడాది ఐసిసి క్రికెట్ ప్రపంచ కప్‌ను ఏ జట్టు గెలుస్తుందో అని భావించే ప్రతి క్రికెట్ అభిమాని అంతర్గత గందరగోళాన్ని పరిష్కరిచటం లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు.

## రాష్ట్ర,జిల్లాస్థాయి ఉత్తమ ప్రైవేట్ లెక్చరర్స్, ఉపాధ్యాయుల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

### --సమైక్య ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్

గుంటూరు కల్చరల్, ఆగస్టు 5, ప్రభాతవార్త : రాష్ట్రంలో నూతనంగా ఆవిర్భవించిన "సమైక్య ప్రైవేట్ లెక్చరర్స్,టీచర్స్ ఆర్గనైజేషన్"ఆధ్వర్యంలో సెప్టెంబర్‌లో నిర్వహించనున్న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రైవేట్ కళాశాలలు,పాఠశాలల నుండి జిల్లా,రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపకులు,ఉపాధ్యాయులు నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఆ సంస్థ గౌరవ చైర్మన్ శాసనమండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు, అధ్యక్షులు డాక్టర్ పి.నాగయ్య పేర్కొన్నారు.ఉత్తమ లెక్చరర్ టీచర్స్ ఎంపిక ప్రక్రియకు సంబంధించి విధి విధానాలను ఎమ్మెల్సీ లక్ష్మణరావు అధ్యక్షతన ఒక జ్యూరీ కమిటీ ఏర్పాటైందని సభ్యులుగా గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల సంఘాలైన ఆపుస్మ నుంచి కాటూరి వెంకటేశ్వరరావు,అప్సా ఆర్గనైజేషన్ నుంచి మేకల రవీంద్రబాబు ఆంధ్రక్రైస్తవ విద్యా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పిఆర్ఎస్ అమృత వర్షిణిలను సభ్యులుగా నియమించామని చెప్పారు.ధరఖాస్తుల స్వీకరణకు ఆగస్టు 20వ తేదీలోగా ఆన్‌లైన్ ద్వారా 99499 29674వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సురేష్ 8466840040, కోఆర్డినేటర్ పి.శ్రీనివాసరెడ్డి 9490604729 ఫోన్ నెంబర్‌లకు వాట్సాప్ ద్వారా పంపించాలని కోరారు.సెప్టెంబర్ మూడవ తేది ఆదివారం స్థానిక బ్రాడీపేట సిపిఎం కార్యాలయం,గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ లెక్చరర్స్,టీచర్లను నగదు పురస్కారంతో పాటు,శాలువా,జ్ఞాపికలతో సత్కరించనున్నట్లు చైర్మన్ లక్ష్మణరావు అధ్యక్షులు డాక్టర్ పి.నాగయ్యలు తెలియజేశారు.

## వైఎస్సార్ అవార్డుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

గుంటూరు స్పోర్ట్స్, ఆగస్టు 5, ప్రభాతవార్త : వైఎస్సార్ లైఫ్ టైమ్ అవార్డు-2023,వైఎస్సార్ అవార్డుల కోసం ఆసక్తిగల వారి నుంచి దరఖాస్తుల్ని ఆహ్వానిస్తున్నట్లు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ జి.వేంకటేశ్వరరావు తెలిపారు. కళలు, సామాజిక, సేవ,సైన్స్ /ఇంజనీరింగ్, వ్యాపారం,వైద్యం,విద్య,పబ్లిక్ ఆఫైర్స్,సివిల్ సర్వీసెస్,క్రీడలు ఇతర రంగాల్లో జాతీయ/అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారు,స్వచ్ఛంద సంస్థల ద్వారా సేవలు చేసినవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.తమ ప్రతిభను ఒకపేజిలో క్లుప్తంగా తెలియజేస్తూ ఆగస్టు 20వ లేది లోపు incentives.schemes@gmail.com, secy-political@ap.gov.in .కు పంపించాలని సూచించారు.

# పారదర్శక ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలి

### - కృష్ణా జిల్లా కలెక్టర్ రాజాబాబు



మచిలీపట్నం, ఆగస్టు 5, ప్రభాత వార్త : జిల్లాలో పారదర్శకంగా ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని చేపట్టి, స్వచ్ఛమైన జాబితాను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి పి.రాజాబాబు ఎన్నికల అధికారులను ఆదేశించారు. ఆయన శనివారం జిల్లా కలెక్టరేట్ నందు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి సంయుక్త కలెక్టర్ డా. అపరాజిత సింగ్, డీఆర్ఓ ఎం.వెంకటేశ్వర్లు, ఎన్నికల అధికారులు, క్షేత్రాధికారులతో ఓటర్ల జాబితా సవరణ, నులి పురుగుల నివారణ కార్యక్రమాల గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మంగళవారం తప్పనిసరిగా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, ఓటర్ల జాబితా సవరణ వివరాలు తెలియచేయాలని, ఏమైనా అభ్యంతరాలు ఉంటే వారి నుండి స్వీకరించి, భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీల నుండి ఓటర్ల తొలగింపు కోసం గుట్టుగా దరఖాస్తులు అందిన పక్షంలో వాటిని సరైన పద్ధతిలో విచారించి, నూటికి నూరు శాతం పారదర్శకంగా అన్ని రకాల ఆధార పత్రాలతో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి ఆధారపత్రాలు తీసుకోకుండా ఉన్న ఓట్లను తొలగిస్తే బాధ్యులైన వారిపై క్రమశిక్షణ చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. యువ ఓటర్ల నమోదులో ఎ.ఇ.ఆర్.ఓలు వ్యక్తిగత బాధ్యత వహించాలని, ఎన్నికల విధుల నుండి ఏ ఒక్కరినీ కూడా మినహాయించేది లేదని, ప్రతి ఒక్కరూ వారికి అప్పచెప్పిన పనిని సమర్థవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ నెల 10వ తేదీ నుండి జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున చేపట్టాలని, ఇందులో భాగంగా అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు అవసరమైన అల్బెండజోల్ మాత్రలను సంబంధిత ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలకు పంపిణీ చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ, విద్యా శాఖ ఎమ్.పి.డి.ఓలు సమన్వయంతో కృషి చేయాలని తెలియచేశారు. అనంతరం కలెక్టర్ గారు విజయవాడ క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టరేట్ నుండి పాల్గొని, హౌసింగ్, రెవిన్యూ, పంచాయితీరాజ్, హ్యాండ్లూమ్ దే, వ్యవసాయ అనుబంధ, జగనన్న సురక్ష, జె.కె.సి, ఆడుదాం ఆంధ్రా, తదితర అంశాల గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ కృష్ణాజిల్లాలో ప్రాధాన్యతా భవనాల నిర్మాణాలకు సంబంధించి 378 రైతుభరోసా భవనాల్లో 103 భవనాలు పూర్తయ్యాయని, అలాగే 268 వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ భవనాలలో 70 పూర్తి కాగా.. మిగిలినవి పురోగతిలో ఉన్నాయని, వాటిని సెప్టెంబర్ నెలలోపు పూర్తి చేస్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో చర్చిస్తూ.. నేషనల్ డి వార్మింగ్‌లో భాగంగా నులి పురుగుల నివారణకు జిల్లాలోని అన్ని స్కూళ్లల్లో ఈ నెల 10వ తేదీన పంపిణీ చేయనున్న అల్బెంజాల్ మందులు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో ఓటర్ల నమోదు అధికారులు, ఎ.ఇ.ఆర్.ఓలు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఇంక్రిమెంట్లు విడుదల చేయాలి

గుంటూరు క్రైమ్, ఆగస్టు 5, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు రెండు పెండింగ్ ఇంక్రిమెంట్లు వెంటనే రిలీజ్ చేయాలని,ఏపి ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్ -110) రాష్ట్ర కో-ఆర్డినేటర్,జిల్లా అధ్యక్షులు కోటిరత్నం డిమాండ్ చేశారు.శనివారం డిస్ట్రిక్ మెడికల అండ్ హెల్త్ కార్యాలయం నందు జిల్లా టిబి,లేప్రసీ ఎయిడ్స్ కంట్రోల్ ఆఫీసర్,డాక్టర్ బి.సుబ్బారావుకు యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కోటిరత్నం మాట్లాడుతూ జాతీయ మరియు రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి అధికారులు ప్రతి సంవత్సరం ఇంక్రిమెంట్ మంజూరు చేసేవారు గత రెండు సంవత్సరాలుగా 2022-23,2023-24ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఇంక్రిమెంట్లు ఇప్పటికీ ఇవ్వలేదని అన్నారు.అధికారులు వారికి కావలసిన పనిని మాత్రం ఉద్యోగులను ఒత్తిడి చేసి పని చేయించుకుంటున్నారు కానీ ఉద్యోగుల గ్రీవెన్స్‌ను పరిష్కరించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా వెంటనే నిధులు మంజూరు చేయాలని లేని పక్షంలో విడతల వారీగా ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జ్యోతుల వీరాసామి,రాష్ట్ర మహిళా నాయకురాలు ఏ.స్వర్ణలత,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ సైదావలి,జిల్లా వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ,ట్రేజరర్ రేవతి,జిల్లా జాయింట్ సెక్రటరీ భాగ్యలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## కంచికచర్ల మండల సమావేశం

కంచికచర్ల, ఆగస్టు 5, ప్రభాతవార్త : కంచికచర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం మండల పరిషత్ అధ్యక్షులు షేక్ మలక్ బషీర్ అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులు, వారి వారి శాఖల ద్వారా నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించడమే కాక.. ఎమ్‌పిటిసి సభ్యుల అభిప్రాయాలు, వారి సలహాలు, సూచనలు కూడా అధికారులు తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో గని ఆత్కూరు ఎమ్‌పిటిసి సభ్యులు వెంపరాలవెంకటేశ్వరరావు రైతులు, డ్వాక్రా మహిళల గురించి కొన్ని సూచనలు చేశారు. అదే విధంగా కంచికచర్ల ఎమ్‌పిటిసి బర్రె ఉదయ్‌కిరణ్ ప్రోటోకాల్ పాటించడం లేదని, తమ సెగ్మెంట్ పరిధిలో జరిగే కల్వర్టులు, సిమెంట్ రోడ్లు, పలు అభివృద్ధి కార్యక్రమాలకు సమాచారం ఇవ్వడం లేదని సర్వ సభ్య సమావేశంలోనే కుర్చీని వదిలి నేలపై కూర్చుని నిరసన వ్యక్తం చేయగా.. ఈ విషయంలో కొంత గందరగోళం తలెత్తింది. అయితే తహశీల్దార్ శంకర్‌బాబు జోక్యం చేసుకుని, ప్రోటోకాల్ తప్పక పాటిస్తామని సర్దిచెప్పి

ఉదయ్‌కిరణ్‌ను కుర్చీలో కూర్చోబెట్టారు. ఎంపిపి మలక్ మరియు ఎంపిటిసిలు ఉదయ్‌కిరణ్, వెంపరాల వెంకటేశ్వరరావుల మధ్య జరిగిన సవాళ్లు ప్రతి సవాళ్ల నడుమ సర్వ సభ్య సమావేశం ముగిసింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బండి మల్లిఖార్జునరావు, జడ్‌పిటిసి వేల్పుల ప్రశాంతి, సర్పంచ్ వేల్పుల సునీత, ఎంపిడిఓ బాలశంకరావు, అగ్రికల్చర్ ఏడి ఏ.కె.శ్రీనివాస్, డిప్యూటీ తహశీల్దార్ నాగుల్ మీరా, గ్రామ సర్పంచ్‌లు, పత్రికా విలేకరులు, తదితరులు పాల్గొన్నారు.

## అవిశ్వాస తీర్మానానికి అందరూ మద్దతు ఇవ్వాలి

### -రౌండ్‌టేబుల్ సమావేశంలో రాజకీయ ప్రజాసంఘాల వక్తలు

గుంటూరు విద్య, ఆగస్టు 5, ప్రభాతవార్త : మణిపూర్,హర్యానాలో జరుగుతున్న దాడులకు నిరసనగా పార్లమెంటులో ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి అన్ని పార్టీలు మద్దతివ్వాలని అంశంపై పలు రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు వివిధ ఉద్యమ సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం స్థానిక అంబేడ్కర్ భవన్‌లో బిసిపి పార్టీ మహిళా అధ్యక్షురాలు కైలా జయసుధ అధ్యక్షతన జరిగింది.సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌కె మస్తాన్ వలి మాట్లాడుతూ మణిపూర్ హర్యానాలో జరిగిన సంఘటనలు మానవ హృదయాలను కదిలిస్తున్నాయని బాధ్యత మహిళలు ప్రజలకు న్యాయం చేయలేని అసమర్థత కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజీనామా చేయాలని,ఏపి ప్రభుత్వం,సీఎం జగన్మోహనరెడ్డి ఎలాంటి స్పందన లేకపోవడం అత్యంత దుర్మార్గం అని అన్నారు.

## బ్రాండ్ అంబాసిడర్‌గా దీపికా పడుకొణె

విజయవాడ, ఆగస్టు 5, ప్రభాతవార్త: గ్లోబల్ టెక్నాలజీ కంపెనీ డైసన్, తన హెయిర్ కేర్ టెక్నాలజీస్ బ్రాండ్ అంబాసిడర్‌గా దీపికా పడుకొణెను ప్రకటించింది.. ఈ భాగస్వామ్యం ద్వారా డైసన్ సాంకేతికంగా అధునాత స్టైలింగ్ సాధానాల ద్వారా ఔచిత్యాన్ని కొనసాగిస్తూనే శిరోజాల ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించనుందని పేర్కొన్నారు. డైసన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అంకిత్ జైన్ మాట్లాడుతూ, దీపికా పడుకొణెతోభాగస్వామిగా ఉన్నందుకు సంతోషిస్తున్నామని తెలిపారు.

## హూడీ. మ్యూజిక్ వీడియో

విజయవాడ, ఆగస్టు 5, ప్రభాతవార్త: వయాకామ్ 18 సహకార సమన్వయంతో రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్, బాలీవుడ్ సుమధుర సంగీత భారీ తరం యొక్క ఒరిజినల్ ధ్వనిని సృష్టిస్తూ హిప్ హాప్ లోతును పూడుస్తూ సంగీత కళా ప్రక్రియలను తీసుకురావటానికి సర్వం సిద్ధం చేసుకుంది. లివింగ్ ఇట్ లార్జ్ స్ఫూర్తిని సంబరంగా జరుపుకుంటూ రాయల్‌స్టాగ్ బూమ్‌బాక్స్ నాలుగు ఒరిజినల్ సంగీత గీతాల ఆవిష్కరణలతో తన తర్వాతి దశకు ప్రవేశిస్తోంది. ఒక చమత్కార మిశ్రమంగా, ఇద్దరుకళాకారులతో కూడిన ఒక తమాషా మ్యూజిక్ వీడియో సంపూర్ణంగా ఉందని పేర్కొన్నారు.

## రోడ్ షోలో రాళ్లు రువ్వడం పిరికిపందల చర్య - దేవదత్

ఎ.కొండూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు పుంగనూరు నందు నిర్వహించిన రోడ్ షోలో రాష్ట్ర మంత్రి టి.రామచంద్రారెడ్డికి చెందిన వైసిపి గుండాలు ప్రచార వాహనంపై రాళ్ల దాడి చేయడం, రోడ్డు షోను భగ్నం చేయాలని ప్రయత్నించడం పిరికిపందల చర్య అని, దీనితో రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని, దీనికి సంబంధించి రాష్ట్ర డిజిపిని వెంటనే సస్పెండ్ చేయాలని ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ శేవల దేవదత్ డిమాండ్ చేశారు. చంద్రబాబునాయుడు రోడ్ షోలో వైసిపి గుండాల రాళ్ల దాడిని వ్యతిరేకిస్తూ టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గద్దె కృష్ణారెడ్డి నేతృత్వంలో శనివారం ఎ.కొండూరు మండలం చీమలపాడు మెయిన్ సెంటర్ నందు టిడిపి నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు.



ఈ సందర్భంగా దేవదత్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజావేదిక కూల్చివేతతో ప్రారంభించిన విధ్వంసాలు, అరాచక పాలనతో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని, దాని వలన అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని దేవదత్ పేర్కొన్నారు. పుంగనూరులో చంద్రబాబు నిర్వహించిన రోడ్ షోలో ప్రజాదరణ చూసి ఓర్వలేని మంత్రి రామచంద్రారెడ్డి తన గుండాల ద్వారా ప్రచార వాహనంపై రాళ్లదాడికి పాల్పడ్డారని, ఈ చర్యతోనే అతని రాజకీయ పతనం ప్రారంభమైందని, అలాగే పులివెందులలో కూడా టిడిపి గెలుపు ఖాయమని అన్నారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వనపర్ల డేవిడ్‌రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు బెజవాడ శంకర్, మాజీ సర్పంచ్ మోర్ల తిరుపతిరావు, సోడిశెట్టి సుబ్బారావు, మేకల రామారావు (జాన్), సి.హెచ్.కిషోర్, సి.హెచ్.స్టాలిన్, మైనారిటీ నాయకులు ఎస్.కె.కరీముల్లా, ఎస్.కె.బాజీ, ఎస్.కె.బాబు, బీమానాయక్, టిట్లానాయక్, పాదాల ఆంజనేయులు, జోగి రమేష్, బెజవాడ ఆదిశేషు, వేములకొండ సాంబశివరావు, ఎ.కొండూరు మాజీ సర్పంచ్, టిడిపి నియోజకవర్గ మహిళా ప్రధాన కార్యదర్శి పలుమూరి నాగపద్మ, రమేష్, జె.మంగమ్మ, ఎమ్.ఉషారాణి, రాణి, పరోతు సురేష్, సీతారామయ్య, చంచయ్య, కె.ఆనందస్వరూప్, పార్టీశ్రేణులు, కార్యకర్తలు, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళలు రాజకీయాల్లో చురుగ్గా ఉంటేనే సమస్యలకు పరిష్కారం

గుంటూరు కల్చరల్, ఆగస్టు 5, ప్రభాతవార్త : రాజకీయాల్లో మహిళలు చురుకైన పాత్ర వహిస్తేనే దేశంలోని మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని భారత రాష్ట్ర సమితి నాయకులు షేక్ ఖాజావాలి అన్నారు.శనివారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో గుంటూరు నగరానికి చెందిన మహిళా పారిశ్రామికవేత్త మహ్మద్ ఫర్జానా భారత రాష్ట్ర సమితిలో చేరిన సందర్భంలో ఖాజావలి మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి దేశంలో నానాటికి బలపడుతుందని ఏపిలో రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఐఎఎస్ అధికారి తోట చంద్రశేఖర్ రావు ఆశయాల కనుగుణంగా పార్టీని రాష్ట్రవ్యాప్తంగా విస్తరింపచేస్తున్నామని అనేక మంది మేధావులు మైనార్టీలు ప్రత్యేకించి మహిళలు భారత రాష్ట్ర సమితిలో చేరడానికి ఆసక్తి చూపడం ఎంతో సంతోషపడవలసిన విషయమని ఆయన అన్నారు. మహిళలకు భారత రాష్ట్ర సమితిలో సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని తమ రాష్ట్ర అధ్యక్షులు తోట చంద్రశేఖర్ రావు ఎప్పుడూ చెబుతుంటారని తప్పనిసరిగా మహ్మద్‌ఫర్జానా పార్టీలో సముచిత స్థానం దక్కే విధంగా కృషిచేస్తావని ఖాజావలి అన్నారు.ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితిలో చేరిన మహ్మద్ ఫర్జానా మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు తెలంగాణా ముఖ్యమంత్రి కేసిఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి భారత రాష్ట్ర సమితిలో చేరాలని నిర్ణయించుకున్నట్టు తెలియజేశారు.మాజీ ఐఎఎస్ అధికారి ఆంధ్రప్రదేశ్ భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు తోట చంద్రశేఖర్‌రావు ఆదేశాల మేరకు పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తామని మహిళలను ఎక్కువమందిని భారత రాష్ట్ర సమితిలో చేర్పించడానికి కృషిచేస్తానని తెలియజేశారు.దేశంలో లౌకిక విలువల కోసం కృషిచేస్తున్న కే.చంద్రశేఖర్ రావు కి అందరూ అండగా నిలబడాలని ఆమె పిలుపునిచ్చారు.కార్యక్రమంలో షేక్ కుదిరి షేక్ మహబూబ్,షేక్ సిరాజ్,షేక్ షాకీర్ పాల్గొన్నారు.

## అలరించిన భక్తి సంగీత విభావరి

గుంటూరు కల్చరల్, ఆగస్టు 5, ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై శనివారం సాయంత్రం హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీవాణి కళానికేతన్ నిర్వాహకులు,ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ విశ్రాంత సీనియర్ బ్రాంచ్ మేనేజర్,ఆకాశవాణి,దూరదర్శన్ కళాకారులు భాగి నారాయణశాస్త్రి చే అనేక భక్తిగీతాలు, అన్నమాచార్యుల సంకీర్తనలు గానం చేసి ఆహుతులను ఆకట్టుకున్నారు.తొలుత ఆలయ అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య,సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.భాగి నారాయణశాస్త్రిచే తిరుపతి వెంకటరమణ,హరే వేంకట రమణ బ్రోవరా,సప్తగిరులపై వెలసి వెంకటేశ,నామేను పులకించే అంటూ అనేక భక్తిగీతాలతో పాటు అన్నమయ్య కీర్తనలు శ్రవణానందకరంగా ఆలాపించి కచేరిని రక్తికట్టించారు.వయోలిన్‌పై పాలపర్తి సీతారామాంజనేయశాస్త్రి,కీబోర్డుపై బిఎస్ సత్యదేవ్,తబలపై శివరామకృష్ణ,చక్కటి వాయిద్య సహకారం అందించారు.

# కార్మికులకు అండగా సిఎం



**రేపల్లె, ఆగస్టు 5, ప్రభాతవార్త :** కార్మికులకు అండగా సి.యం జగన్‌మోహన్‌రెడ్డి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారనటంలో ఎటువంటి సందేహ ం లేదని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. శనివారం మండలంలోని అడవులదీవిలో గీత కార్మికులతో మమేకమయ్యారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని నాయకులు, రేపల్లె పట్టణ వైసిపి కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు జన్మదిన వేడుకలను నియోజకవర్గంలోని వైసిపి నాయకులు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. ఉప్పూడి రోడ్డులో ఉన్న మోపిదేవి స్వగృహం వద్ద జన్మదిన వేడుకలను నిర్వహిస్తారని ప్రజలందరూ ఈ కార్యక్రమానికి హాజరు కావల్సిందిగా కోరుతున్నామన్నారు.

# చంద్రబాబుపై వైసిపి నాయకుల దాడి హేయమైన చర్య



**రేపల్లె, ఆగస్టు 5, ప్రభాతవార్త :** అధికార వైయస్ఆర్‌సిపి పార్టీ ప్రతిపక్ష పార్టీ నాయకులపై వ్యవహరిస్తున్న తీరు అప్రజాస్వామికమని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాచంశెట్టి మహేష్ అన్నారు. శనివారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారాచంద్ర బాబునాయుడు పై పుంగనూరులో వైపిపి మూకలు చేసిన రాళ్ళదాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజకీయ పార్టీలు ప్రచారంలో భాగంగా ఎక్కడైనా తిరిగే హకు ్క ప్రజాస్వామ్యంలో ఉంటుందని అధికార పార్టీ అప్రజాస్వామికంగా, రాజ్యాంగ విరుద్ధంగా ప్రజలను రెచ్చగొట్టడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉండి పాదయాత్ర చేస్తున్న సమయంలో చంద్రబాబునాయుడు మీలా ప్రవర్తించివుంటే ముఖ్యమంత్రి అయ్యేవారని ప్రశ్నించారు. క్రమశిక్షణతో రాజకీయాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నాగరాజు, బత్తుల మల్లి, రాజశేఖర్, దేవగిరి శంకర్, పవనకళ్యాణ్, పల్లపు బాలయ్య పాల్గొన్నారు.

# మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు,సర్టిఫికేట్స్ పంపిణీ

**మంగళగిరి, ఆగస్టు 5, ప్రభాతవార్త :**

మంగళగిరి నియోజకవర్గంలో మహిళలను ఆర్థికంగా ఎదిగేవిధంగా చేయడమే నారా లోకేష్ లక్ష్యమని నియోజకవర్గ టిడిపి మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ అన్నారు.స్త్రీశక్తి కార్యక్రమంలో భాగంగా 20వ బ్యాచ్‌లో తాడేపల్లి పట ్టణం, మండలానికి చెందిన 40మంది మహిళలు 60రోజులపాటు శిక్షణ పూర్తి చేసుకున్నారు.వీరికి మంగళగిరి టిడిపి కార్యాలయం డాక్టర్ ఎమ్మెస్సె స్ భవన్‌లో శనివారం సర్టిఫికెట్లు,ఉచితంగా కుట్టుమిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆరుద్ర భూలక్ష్మీ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి మహిళా సాధికారత కోసం,ఆర ి్థక పరిపుష్టిత కోసం నారా లోకేష్ స్త్రీశక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు.టిడిపితోనే మహిళాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.టిడిపి అధికారంలోనికి వస్తూనే 18ఏళ్ళు నిండిన ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500లు,దీపం పథకం కింద ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇవ్వడంతోపాటు "తల్లికి వందనం" పథకం కింద ఇంట్లో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15000,మహిళలకు ఆర్టీసీ బసు ్సల్లో ఉచిత ప్రయాణం వంటి సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య,మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి,తాడేపల్లి పట్టణ టిడిపి మహిళా అధ్యక్షురాలు అన్నె కుసుమా,తాడేపల్లి మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు బొర్ర కృష్ణవందన తదితరులు పాల్గొన్నారు.



# పుంగనూరులో టిడిపి నాయకులపై దాడిని ఖండిస్తూ టిడిపి ఆధ్వర్యంలో నిరసన

**మంగళగిరి, ఆగస్టు 5, ప్రభాతవార్త :** దాడులతో ప్రతిపక్ష పార్టీల్ని భయపెట్టేందుకు వైసీపీ గుండాలు దాడులు,అరాచకాలకు పాల్పడుతున్నారని టిడిపి నాయకులు మండిపడ్డారు.పుంగనూరులో టిడిపి నాయకులపై దాడిని ఖండిస్తూ మంగళగిరి రూరల్,పట్టణ టిడిపి ఆధ్వర్యంలో శనివారం పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు.పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బైఠాయించి టిడిపి శ్రేణులతో కలసి నిరసన తెలిపారు.మంత్రి పెద్దిరెడ్డిని వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.అంతకు ముందు టిడిపి కార్యాలయం నుంచి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.--ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ.....పుంగనూరులో సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిన వైకాపా ప్రభుత్వ తీరును ఎండగట్టేందుకు వెళ్ళిన చంద్రబాబుపై రాళ్ళదాడి చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు.చంద్రబాబు పర్యటనతో వైకాపా నేతలకు ఓటమి భయం పట్టుకుందని వ్యాఖ్యానించారు.ఒక మాజీ ముఖ్యమంత్రి,ప్రతిపక్ష నాయకుడిపైనే దాడులు చేసు ్తంటే ఇక రాష్ట్రంలో ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో అర్థమవుతుందన్నారు.కార ్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి,గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు,ఆరుద్ర భూలక్ష్మీ,జవ్వాది కిరణ్‌చంద్,దామర్ల రాజు,తోట పార్థసారథి,గోవాడ దుర్గారావు,షేక్ రియాజ్,మల్లవరపు వెంకట్,ఆకుల జయసత్య,కాం ద్రు శ్రీనివాసరావు,గుత్తికొండ ధనుంజయరావు,రంగిశెట్టి నరేంద్ర,ఎర్రగుంట్ల భాగ్యరావు,రుద్రు కోటేశ్వరరావు,దానబోయిన రామారావు పాల్గొన్నారు.



# మనం-మన గ్రంథాలయం నిర్వహించాలి



**పొన్నూరు, ఆగస్టు 5,ప్రభాతవార్త:** ప్రతి గ్రంథాలయంలో ప్రతి నెలా మొదటి శనివారం మనం-మన గ్రంథాలయం కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు సూచించారు. డిజిటల్ గ్రంథాలయ సృష్టికర్త, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్ఫూర్తితో ప్రతి నెలా మనం-మన గ్రంథాలయం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రంథాలయాధికారులు గ్రంథాలయాన్ని, గ్రంథాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యతను గుర్తెరగాలన్నారు. పాఠకులకు ప్రశాంత వాతావరణం ఉండే విధంగా చూడాలన్నారు. యధావిధిగా గ్రంథాలయానికి సంబంధించిన బూజును దులిపి, పుస్తకాలను సర్దిపెట్టి పలువురికి మందపాటి శేషగిరిరావు ఆదర్శంగా నిలిచారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగి త్రిమూర్తులురెడ్డి, మురళి, ప్రభాకర్, లైబ్రేరియన్ దమయంతి, నగర వైకాపా అధ్యక్షుడు శివ తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత చంద్రబాబుకు లేదు

**- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య**

**పొన్నూరు, ఆగస్టు 5,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని, దీంతో రాబోయే ఎన్నికల్లో ఓటమి తప్పదనే భయంతోనే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ రాష్ట్రంలో అలజడులు, అరాచకాలు సృష్టిస్తున్నారని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ఆరోపించారు. స్థానిక వైకాపా కార్యాలయంలో శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబునాయుడు అధికారంలో వున్నప్పుడు ఒక విధంగా, తాను అధికారంలో లేకపోతే మరో విధంగా మాట్లాడుతూ, ప్రజలకు అబద్దాలు చెప్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న చంద్రబాబునాయుడికి ప్రజా స్వామ్యం గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. పుంగనూరులో రోడ్డు మ్యాప్ ప్రకారం తన ర్యాలీని కొనసాగించకుండా కావాలనే దురుద్దేశంతోనే పుంగనూరు పట్టణంలోకి వచ్చి అందుకు అడ్డుకున్న పోలీసులపై దౌర్జన్యానికి దిగడం టిడిపి అభద్రతా భావానికి నిదర్శనమన్నారు. పోలీసులపై అతి కిరాతకంగా టిడిపి గూండాలు దాడులు చేశారని, ఇది సరైన విధానం కాదన్నారు. పోలీసులకు వైకాపా పార్టీని అంటగట్టడం విడ్డూరంగా ఉందన్నారు. పోలీసులను వైకాపా ప్రభుత్వ నియమించలేదని, గత ప్రభుత్వాల హయాంలో కూడా పోలీసులు ఉన్న విషయాన్ని చంద్రబాబునాయుడు గుర్తించాలన్నారు. అబద్దాలతో కాలం వెళ్ళబుచ్చుతున్న బాబు భవిష్యత్‌లో కూడా అధికారంలోకి రావడం కల్ల అని చెప్పారు. ఇప్పటికై ప్రజలంతా టిడిపిని విస్మరిస్తున్నారన్నారు. రానున్న కాలంలో టిడిపి చాప చుట్టక తప్పదన్నారు. వైకాపాకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. జగనన్న సురక్షా కార్యక్రమం ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు. 1.69లక్షల మంది వాలంటీర్లు 1.46కోట్ల కుటుంబాలను కలిసి వారికి అవసరమైన వివిధ సర్టిఫికెట్లను ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు. సుమారు 93.50లక్షల మందికి సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగిందన్నారు. జూలై 18వ తేదీ ఒక్కరోజే 7.4లక్షల మందికి రికార్డుస్థాయిలో సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైకాపా పారదర్శకంగా పాలన అందిస్తుందన్నారు. గతంలో ఎన్నడూలే విధంగా పాలనను ప్రజలకు చేరవ చేశామన్నారు. జగనన్న సురక్షా కార్యక్రమంతో ప్రభుత్వంపై ప్రజాదరణ ఎక్కువైందన్నారు. మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడు ఫ్రస్టేషన్‌లో ఏమి మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని ప్రజలు చెప్పుకొంటున్నారన్నారు. సమావేశంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, నాయకులు అమిరినేని సాంబశివరావు, బొద్దులూరి రంగారావు, కొల్లేరు శ్రీనివాసరావు, దేవరకొండ గోపి, మల్లెల రాజు, యందేటి వెంకట సుబ్బయ్య, చుండూరు వీరయ్య, మూకిరి అనీల్‌కుమారి, నాగసూరి ప్రతాప్‌కుమార్, షేక్ షకీల్, షేక్ అల్లాభక్షు, నూతనలపాటి మనోహరప్రసాద్, గోపిశెట్టి వాసు తదితరులున్నారు.



# రోడ్డు విస్తరణపై అధికారులు రహస్య సమావేశం

**పొన్నూరు, ఆగస్టు 5,ప్రభాతవార్త:** పట్టణంలో ఎన్నో ఏళ్ళుగా అపరిష్కృతంగా వున్న రోడ్ల విస్తరణ పనులకు సంబంధించి చేపట్టాల్సిన పనులు, తీసుకోవాల్సిన చర్యలపై మునిసిపల్ కమిషనర్ సీఎంఏ నయీం అహ్మద్ అధ్యక్షతన మునిసిపల్ కార్యాలయంలో వివిధశాఖల అధికారులతో రహస్య సమావేశం జరిగింది. ఈ సమావేశం వివరాలు మీడియాకు చెప్పేందుకు మునిసిపల్ కమిషనర్ అంగీకరించలేదు. అయితే ఈ రహస్య సమావేశం పై పట్టణం లోని పలువురు వివిధ రకాలుగా చర్చించుకొంటున్నారు. విస్తరణకు సంబంధించి కొంత మంది కోర్టును ఆశ్రయించడంతో వారి పట్ల ఏ విధంగా ముందుకు వెళ్ళాలి. విస్తరణ పనులకు సంబంధించి ఎంత మంది సుముఖంగా ఉన్నారు. సముఖత వ్యక్తం చేయనివారి పట్ల ఏవిధంగా వ్యవహరించాలన్న వాటిపై చర్చించి ఉంటారని పలువురు పౌరులు వ్యాఖ్యానిస్తున్నారు. అయితే రోడ్డు విస్తరణ పనులపై అధికారులకే ఒక క్లారిటీ లేదని కూడా కొంత మంది వ్యక్తం చేస్తున్నారు. ఈ మొత్తం చేపట్టాల్సిన మున్సిపల్ అధికారులకే సరైన అవగాహన లేదని కొంత మంది భవన యజమానులు కూడా చెప్తున్నారు. ఈ రోడ్డు విస్తరణ పనులు అసలు పూర్తిస్థాయిలో ముందుకు సాగుతాయా..? మధ్యలోనే హంసపాదులాగా ఆగిపోతాయా అనే అనుమానం కూడా ప్రజల్లో ఉంది. అసలు మునిసిపల్ అధికారులకే సరైన అవగాహన లేదని కూడా ప్రజలు చెప్తున్నారు. ఇటాంటి అవగాహన లేని పనులతో ఏ విధంగా ముందుకెళ్తారోననే అనుమానం ప్రజల్లో ఉంది. ఏది ఏమైనా ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాత్రం రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు దృఢ నిశ్చయంతో ఉన్నట్లు తెలుస్తుంది. భవన యజమానులతో పర్సనల్‌గా స్వయంగా మాట్లాడుతూ అందరినీ ఒప్పిస్తూ విస్తరణ పనులను వేగవంతం చేస్తున్నప్పటికీ అధికారులకు అవగాహన లేకపోవడంతో సరిగ్గా ముందుకు సాగడంలేదనేది జగమెరిగిన సత్యమని పలువురు చెప్తున్నారు. అసలు అధికారుల రహస్య సమావేశం వెనుక ఆంతర్యమేమై ఉంటుందనేది ప్రజలకు అంతుపట్టని ప్రశ్నగా మారింది.



# సర్దుబాటు జరిగిన ఉపాధ్యాయులు జీతాలు చెల్లించాలి

**పొన్నూరు, ఆగస్టు 5,ప్రభాతవార్త:** బదిలీలు, పదోన్నతలు, రీ అపోర్షన్ ద్వారా సర్దుబాటు అయిన ఉపాధ్యాయుల జీతాలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఎపిటిఎఫ్ నాయకులు ధర్నా నిర్వహించారు. గత నెలలో సుమారు 55వేల మంది ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు జరిగాయన్నారు. వీరిలో అనేకమంది రీ అపోర్షన్ ద్వారా సర్దుబాటు చేయడం జరిగినట్లు చెప్పారు. వందలాది పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుల పోస్టులు రద్దు చేయడం జరిగిందన్నారు. ఆ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు నెలవారీ జీతాలు కూడా ఇంకా చెల్లించలేదన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఎంఈఓ-2 పోస్టులు మంజూరు చేసి నియామకాలు జరిగాయన్నరు. వారికి కూడా జీతాలు చెల్లించడానికి సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నట్లు చెప్పారు. సుమారు రెండు నెలలు కావస్తున్నా ప్రభుత్వం పై సమస్యలను పరిష్కరించకపోవడంతో ప్రభుత్వ నిర్లక్ష్య విధానాన్ని నిరసిస్తూ ధర్నా నిర్వహించినట్లు చెప్పారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ నాయకులు చెన్నుపాటిమంజుల,కె.భానుమూర్తి ఎం.ఎం.ఖుద్దూస్, మల్లంపాటి వెంకటేశ్వర్లు, జి.శివరామకృష్ణ, పి.బాలకృష్ణ, షేక్ బద్రుద్దీన్, కె.సరళకుమారి, పి.పావని, కె.కస్తూరి, కె.నరసింహారావు తదితరులున్నారు.



# సేవా భావాలు చాటుకున్న గంజి చిరంజీవి అభిమానులు

**-ఘనంగా ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి పుట్టినరోజు వేడుకలు**

**మంగళగిరి, ఆగస్టు 5, ప్రభాతవార్త :** ఆప్కో చైర్మన్,వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షులు గంజి చిరంజీవి జన్మదినోత్సవ వేడుకలను ఆయన అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

**-పాతమంగళగిరి వృద్ధాశ్రమంలో దుప్పట్ల పంపిణీ :**

పాతమంగళగిరి వృద్ధాశ్రమంలో వృద్ధులచే కేక్ కట్‌చేయించి గంజి చిరంజీవి జన్మదినం వేడుకలను ఘనంగా చేశారు.ఈ సందర్భంగా వానకాలం చలికాలం వస్తున్న కారణంగా ఆలోచించి మానవత్వంతో వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులందరికి దుప్పట్లు పంపిణీ చేశారు.

**--పేద విద్యార్థినికి రూ.10,000ల ఆర్థిక సాయం**

ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా జగనన్న కాలనీ హౌసెస్ ఏ2 బ్లాక్‌నందు నివాసముంటున్న ఇంటర్మీడియట్ చదువుతున్న పేద విద్యార్థిని "రాజనాల కావ్య"కు గంజి చిరంజీవి యూత్ అభిమానులు రూ.10,000లు ఆర్థిక సహాయాన్ని అందించారు.

**--ఫైన్ ఆనంద్ అనాధ శరణాలయంలో**

చినకాకాని ఫైన్ ఆనంద్ అనాధ శరణాలయంలో చిన్నారులచే కేక్‌కట్ చేశారు.అనంతరం ఆ శరణాలయంలో ఉన్న పిల్లలందరికి పుస్తకాలు,పెన్సిల్ కిట్లు,బిస్కట్ ప్యాకెట్లను అందించారు.అనంతరం రుచికరంగా వండిన భోజన పదార్థాలను పిల్లలకు వడ్డించి చిన్నారులతో ఆనందంగా గడిపారు.ఆ పిల్లలు చిరంజీవికి,ఆయన అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు.అలాగే మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలం పెద కొండూరు గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమాని,యువకుడు గత కొ ంతకాలం క్రితం యాక్సిడెంట్లో గాయపడగా ఆ యువకుడ్ని కొన్ని రోజుల క్రితం పరామరి ్శంచిన చిరంజీవి వారి కుటుంబ పరిస్థితుల దృశ్యం చిరంజీవి ని ఆర్థికి సాయం కోరగా శనివారం గంజి చిరంజీవి యూత్ అభిమానులు గంజి చిరంజీవి పుట్టినరోజును పురస్కరించుకొని ఆ యువకునికి రూ.10,000లు ఆర్థికసాయం అందించారు.



**--పెద్ద కొండూరు యువతకు వాలీబాల్ కిట్**

పెదకొండూరు యువకులు వాలీబాల్ కిట్‌ను యువకులకు అందించడం జరిగింది.ఈ సందర్భంగా గంజి చిరంజీవి టీమ్‌కి యువకులు ధన్యవాదాలు తెలిపారు.

# పోలీసుల చర్యకు నిరసన ర్యాలీ



**పొన్నూరు, ఆగస్టు 5,ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనను వైకాపా నేతలు అడ్డుకోవడం, అందుకు పోలీసులు వత్తాసుపలకడం విడ్డూరమని టిడిపి నాయకులు అన్నారు. పోలీసులు టిడిపి నాయకులు, కార్యకర్తలపై జరిపిన దాడికి నిరసనగా శనివారం పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ఐలాండ్ సెంటర్ నుంచి సాగిన ర్యాలీ కూరగాయల మార్కెట్, గాంధీ బొమ్మసెంటర్, ఎస్పీపీరోడ్డు గుండా సాగింది. ఈ సందర్భంగా వైకాపా నాయకుల, పోలీసుల దాష్టీకాలను టిడిపి నాయులు ఎండగట్టారు. రాష్ట్ర ప్రజానీకం వైకాపాకు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పఠాన్ అహ్మద్‌ఖాన్, మాదల వెంకటేశ్వరరావు, పటాన్ ఫిరోజ్‌ఖాన్,షేక్ బాజిసాహెబ్, బండ్లమూడి బాబూరావు, బొర్రు రామారావు, కరిముల్లా బాజి, ఆరె వరప్రసాద్, చెన్నుపాటి భాస్కర్, లాడెన్ తదితరులున్నారు.

# ఘనంగా ప్రీ క్యాబినెట్ సమావేశం



**పొన్నూరు, ఆగస్టు 5,ప్రభాతవార్త:** స్థానిక లయన్స్‌పాలీ సర్వీస్ సెంటర్‌లో లయన్స్ జిల్లా గవర్నర్ మేళం కృపానందం అధ్యక్షతన ప్రీ క్యాబినెట్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో పలువురు లయన్స్‌క్లబ్ నాయకులు పాల్గొన్నారు. లయన్స్‌క్లబ్‌ల ద్వారా అందిస్తున్న సేవా కార్యక్రమాల గురించి వివరించారు. మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఎక్కువమందికి ఉపయోగపడవచ్చన్నారు. లయన్స్‌క్లబ్‌ల నిర్వాహకులు సేవా దృక్పథంతో పనిచేయాలన్నారు. క్లబ్‌ల బలోపేతానికి అత్యధికంగా సభ్యులను చేర్పించాలన్నారు. సమాజాభివృద్ధికి అవసరమైన పనులను చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా లక్కీ డిప్ నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఎఫ్‌విడిజి పి.గోపిచంద్,ఎంజెఎఫ్ సిహెచ్ హరిప్రసాద్, పిడిజి పి.విజయ్‌కుమార్‌రెడ్డి, జిఎస్టీ కోఆర్డినేటర్ డి.శ్రీశాంతి, ఎఫ్‌డిఐ డాక్టర్ వై.గాంధీ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు వల్లంశెట్టి శ్రీధర్, మాజీ అధ్యక్షుడు కోటా శ్రీనివాసరావు, దుర్గారాణి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధే వైకాపా ధ్యేయం

**- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య**



**పొన్నూరు, ఆగస్టు 5,ప్రభాతవార్త:** గ్రామ సీమల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. మండల పరిధిలోని ఉప్పరపాలెం నుండి భారతీనగర్‌కు రూ.25లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన బిటి రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా పనిచేస్తోందన్నారు. గత ప్రభుత్వాలు పల్లెటూళ్ళ అభివృద్ధిని నిర్లక్ష్యం చేశాయన్నారు. పల్లెటూళ్ళ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భవనం పద్మలీల, వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచి ముద్రబోయిన తిరుపతయ్య, సొసైటీ అధ్యక్షుడు చిన వెంకటస్వామి(బుజ్జి), పరమాత్మ, సుధాకర్, రాధాకృష్ణ, దుర్గారావు, వెంకటరమణ పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్‌లో ఘనంగా ట్రైన్ ది ట్రైనర్ వర్క్‌షాప్

**పొన్నూరు, ఆగస్టు 5,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్ సెల్(డబ్ల్యూఈడీసి) ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించనున్న ట్రైన్ ది ట్రైనర్ వర్క్‌షాప్‌ను శనివారం ఘనంగా ప్రారంభించారు. హైదరాబాదుకు చెందిన గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సహకారంతో క్యాన్సర్‌పై అవగాహన, యంగ్ ఇండియా అమరావతి సహకారంతో జెండర్ సెన్సిటైజేషన్‌పై 150మంది విద్యార్థులకు ట్రైనింగ్ ఇవ్వడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ముగించుకున్న ఈ విద్యార్థులందరూ పల్నాడు ప్రాంత ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు జెండర్ సెన్సిటైజేషన్, క్యాన్సర్‌పై అవగాహన కల్పించాలి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యశోద హాస్పిటల్స్ సర్జికల్ ఆంకాలజిస్ట్, రోబోటిక్ సర్జన్ డాక్టర్ హరీష్ ఎన్.ఎల్ మాట్లాడుతూ గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రాణాలను కాపాడుతుందని రుజువు ఉన్నప్పటికీ, అవగాహన లోపం కారణంగా ప్రజలు చురుకుగా పాల్గొనడం లేదన్నారు. గర్భాశయ క్యాన్సర్‌తో ప్రతి సంవత్సరం వేల మంది భారతీయ స్త్రీలు చనిపోతున్నారని చెప్పారు. విద్యార్థులకు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్‌ను ఎలా గుర్తించి, ఎదుర్కోవాలో అవగాహన కల్పించారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన నేషనల్ చైల్డ్ ప్రొటెక్షన్ సెల్ కన్సల్టెంట్ పూజా కందుల విద్యార్థులకు జెండర్, పాట్రియార్కి, పిల్లలపై లైంగిక వేధింపుల నివారణ, అండ్ స్టాండింగ్ అండ్ హ్యాండ్లింగ్ డిస్మోసెర్స్, టీన్, అడోలసెంట్ ప్రెగ్నన్సీస్ గురించి వివరించారు. కార్యక్రమంలో అమరావతి చాప్టర్ యంగ్ ఇండియా చైర్ వందన వెలగపూడి, కో-చైర్ డాక్టర్ భవన్ చంద్, హారిక మన్నెం, బాలక్రిష్ట చిట్టినేని, వర్సిటీలోని ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఏసు దయమ్మకు ఘన నివాళి

**పొన్నూరు, ఆగస్టు 5,ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంగా రాజేష్ తల్లి జంగా దయమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ పొన్నూరు వచ్చి దయమ్మ మృత దేహానికి నివాళులర్పించారు. జంగా రాజేష్‌తో మాట్లాడారు. దయమ్మ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రావి వెంకటరమణ వెంట గేరా సుబ్బయ్య, నన్నపనేని అంకినీడు చౌదరి, మర్రెడ్డి సురేందర్‌రెడ్డి, నామా డేవిడ్, నాగళ్ళ శ్రీనివాసరావు, షేక్ తజ్మూల్‌బేగ్, అన్నవరపు కృష్ణచైతన్య, మహేష్‌పాల్ తదితరులున్నారు.

# రాష్ట్రాన్ని రక్షించడండి దేశాన్ని కాపాడండి నినాదంతో బస్సు యాత్ర

**సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్**

**తెనాలి, ఆగస్టు 5, ప్రభాత వార్త :**

భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో కేంద్రంలోను, రాష్ట్రంలోను అరాచక పాలన కొనసాగిస్తున్న పాలకుల తీరును ప్రతి ఘటిస్తూ వారికి మద్దతు పలుకున్న ప్రతిపక్షాల తీరును ఎండగడుతూ ఈనెల 17నుండి విశాఖ స్టీల్ ప్లాంట్ దగ్గర నుండి నిరసన బయస్సుయాత్ర ప్రారంభం కానున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ అన్నారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో పట్టణ కార్యదర్శి మద్దినేని కిరణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి రాగానే పేద వర్గాలకు విద్య, వైద్యం, ఉచితంగా అందజేస్తామని హామీలు గుప్పించారని ప్రస్తుతం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో నాయకుల తీరును వివరిస్తూ బిజెపి అంటే బి బాబు, జె.జగన్, పి.పవన్‌కళ్యాణ్ ఈ ముగ్గురు కలిసి మన రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేక హోదాను ప్యాకేజీలుగా మార్చారని అవి కూడా కేంద్రం సక్రమంగా అమలు చేయలేదన్నారు. ప్రజావ్యతిరేక పాలకుల తీరును నిరశిస్తూ విశాఖ స్టీల్ ప్లాంట్ వద్ద నుండి బస్సు యాత్రను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం నలుమూలల బస్సు యాత్ర కొనసాగుతుందని, తిరుపతిలో బారీ బహిరంగ సభ కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సభలో యువత, కార్మిక, కర్షక, రైతాంగం పాల్గొని జయప్రదం చేయాలన్నారు. అదే విధంగా ఈనెల 26న రేపల్లె దగ్గర మొదలైన బస్సు యాత్ర తెనాలి మీదుగా మంగళగిరి, తుళ్ళూరు చేరుకుంటుందని, అక్కడ బహిరంగ సభ ఏర్పాటు చేస్తామన్నారు. తెనాలిలో జరిగే బస్సు యాత్ర జయప్రదం చేయాలని జంగాల పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ తెనాలి నియోజకవర్గ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు, ఎడిసి తెనాలి కార్యదర్శి గురుబ్రహ్మం, విద్యార్థి సంఘ నాయకులు పాశం వెంకటేష్, బొల్లిముంత కృష్ణ, కొల్లిపర మండల కార్యదర్శి బాలస్వామి, తెనాలి నియోజకవర్గ కార్యదర్శి పల్నాటి నాగరాజు, బిల్లా రాజేష్, చెన్నూరి రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలంపాడులో రూ.10కోట్లతో అభివృద్ధి

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

**దాచేపల్లి, ఆగష్టు 5, ప్రభాతవార్త:** వైయస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముత్యాలంపాడు గ్రామంలో రూ.10కోట్ల రూపాయలతో అభివృద్ధి చెందిందని గురజాల శాసనసభ్యులు కాసు మహేష్‌రెడ్డి అన్నారు.ముత్యాలంపాడు గ్రామంలో శనివారం రెండవ రోజు గడప గడప కార్యక్రమంలో పాల్గొన్న ఆయన సచివాలయం పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్ళి సంక్షేమ పథకాలు వస్తున్నాయ అని అడిగి తెలుగుకొని ఇంకా సమస్యలు యేమేనా వుంటే వాటిని కూడా పరిస్కరిస్తామని భరోసా ఇచ్చారు.అనంతరం సచివలయంలో



విలేకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్లు,చర్చిలు,ఎస్‌సి కాలనీలో కమ్యూనిటి హాల్,అలాడే స్ధానిక బస్టాండ వద్ద కమ్యూనిటి హాల్ సచివాలయాలు,ఆరోగ్యకేంద్రం ఇలా అన్ని కలుపుకొని 10కోట్లతో గ్రామాన్ని అభివృద్ధి చేసామని,మన ప్రభుత్వం అందిస్తున్న నవరత్నాలు సంక్షేమ పథకాలు వల్ల గ్రామ ప్రజలకు నేరుగా వారి బ్యాంకు ఖాతాలలోకి 8కోట్ల రూపాయలు అందించడం జరిగిందన్నారు. తేదేపా,జనసేన నేతలు ప్రజలను రెచ్చగొడుతున్నారు.మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఒక కొత్త రాజకీయ వాతావరణాన్ని దేశంలో ఎక్కడా లేని విధంగా తీసుకొచ్చి కులాలకు,మతాలకు,పార్టీలకు అతీతంగా లబ్దిదారులకు నేరుగా సంక్షేమ పథకాలు నేరుగా వారి వారి అకౌంట్లలో డబ్బులు వేయడం చేస్తున్నారని,ఇవన్ని గమనించిన తులుగుదేశం,జనసేన నేతలు ప్రజలను రెచ్చగొట్టండి..గొడవలు పెట్టుకొండి అంటూ రాజకీయాన్ని పక్కదొం పట్టించే విధంగా చేస్తున్నారన్నారు.మొన్న వినుకొండ సంఘటనలో బొల్లా బ్రహ్మనాయుడు కారు పంపించుకుంటే గొడవ లేదుకాదా ఎమ్మెల్యేను దుషించి కారు అద్దాలు పగులగొడితే ఎవ్వరైనా ఉకుంటారా అన్నారు.మాజీ సిఎం జెడ క్యాటగిరి ఉందని చంద్రబాబే పదే పదే చెప్తుంటారు.చంద్రబాబు రూటు మార్చి గొడవలు పెట్టుకునేది చంద్రబాబు అన్నారు.గతంలో లాగా గ్రామాలలో నక్సలిజం ఫ్యాక్షనిజం లేదని,రాంధ్రరాష్ట్రంలో ప్రజలు వైయస్సార్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ఆనందంగా ఉంటున్నారని అన్నారు.ఈ కార్యాక్రమంలో జెడ్పీటిసీ మూలగొండ్ల కృష్ణకుమారి ప్రకాష్‌రెడ్డి,ఎంపపి కటకం జయశ్రీ,దాచేపల్లి నగరపంచాయితీ ఛైర్పర్సన్ కొప్పుల సుబ్బమ్మసాంబయ్య,మార్కెట్‌యార్డు ఛైర్మన్ ముత్యాలంపాడు గ్రామ వైకాపా నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంతగుడిపాడు సొసైటి అధ్యక్షునిగా చింతగుంట అంజిరెడ్డి

**రొంపిచర్ల, ఆగష్టు 5 ప్రభాతవార్త :** మండలంలోని సంతగుడిపాడు సొసైటి అధ్యక్షునిగా చింతగుంట అంజిరెడ్డి ఎంపికయ్యారు.ఆయన గ్రామ పెద్దలు, పార్టీ నాయకులతో కలిసి శనివారం స్ధానిక పార్టీ కార్యాలయంలో



ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని కలిసారు. తనకు సొసైటి అధ్యక్ష పదవి అవకాశం కలిప్ంచిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ రొంపిచర్ల మండలంలో సంతగుడిపాడు ప్రత్యేకమైందని తెలిపారు. అదే విధంగా రైతులకు మంచి చేసే అవకాశం ఎంతో ఉంటుందని తెలిపారు. గ్రామంలో అందరి పెద్దలు ఏకగ్రీవంగా అంజిరెడ్డిని సొసైటీ ప్రెసిడెంట్‌గా ఎన్నుకోవడం సంతోషమన్నారు. పార్టీకి, సొసైటీకి, గ్రామానికి మంచి పేరు తెచ్చే విధంగా సేవలందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పిల్లి ఓబుల్‌రెడ్డి, మార్కెట్‌యార్డు ఛైర్మన్ రామకృష్ణ, చింతగుంట అంజిరెడ్డి, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డిని కలిసిన ఎక్సైజ్ ఈఎస్ బి వెంకటేశ్వర్లు

**నరసరావుపేట, ఆగష్టు 5 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలోని నరసరావుపేట ఎక్సైజ్ కార్యాలయం సూపరిండెంట్ ఈ ఎస్‌డిఎం బి వెంకటేశ్వర్లు శనివారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.నూతనంగా ఉద్యోగ బాధ్యతలను స్వీకరించిన ఈఎస్ ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి సత్కారించారు. నరసరావుపేట కార్యలయానికి రావటం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేసారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



మాట్లాడుతూ విజయవంతంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించేందుకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. నూతన ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుభకాంక్షలను ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో స్ధానిక ఎక్సైజ్ శాఖ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ ఏర్పాట్ల పై సమీక్ష

**నరసరావుపేట, ఆగష్టు 5 ప్రభాతవార్త :** ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీని విజయవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ అన్నారు. శనివారం స్ధానిక కలెక్టరేట్‌లో ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ ఏర్పాట్ల పై సమీక్ష నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా అభ్యర్ధులు తరలి వచ్చే అవకాశం ఉందని వారి కోసం అన్ని వసతులు ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. పట్టణంలోని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో ర్యాలీకి సంబంధించి కార్యక్రమాలు పూర్తి



చేయటం జరిగిందన్నారు. ఆర్మీ అధికారుల వసతిని ఎస్‌ఎస్‌అండ్‌ఎన్ కళాశాల వసతి గృహంలో ఏర్పాటు చేసామని తెలిపారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆయా శాఖల అధికారులు పర్యవేక్షించి విజయవంతం చేయాలని జేసి శ్యాంప్రసాద్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూఅధికారి వినాయకం వైద్య ఆరోగ్యశాఖ, రహదారుల అండ్ భవనాల శాఖ, మున్సిపల్ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ర్యాగింగ్ పై సదస్సు

**నరసరావుపేట, ఆగష్టు 5 ప్రభాతవార్త :** కృష్ణవేణి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ర్యాగింగ్ పై విద్యార్ధినులకు అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి ఆశీర్వాదంపాల్, కళాశాల డైరెక్టర్ దరువురి శ్రావ్య, చైర్మన్ ఎంఆర్ శేషగిరి రావు, ప్రిన్సిపాల్ ఎస్ రామారావు, వైద్య నిపుణులు డాక్టర్




పార్ధసారథి రాజు, డేవిడ్ తదితరులు పాల్గొని మాట్లాడారు. విద్యార్ధినులు ఒకరితో మరొకరు స్నేహభావంతో ఉండాలన్నారు. ర్యాగింగ్ చేయడం వలన విధించే శిక్షలు గురించి తెలిపారు. దాని వలన జరిగే నష్టాలు, ర్యాగింగ్ చేసేవారికి కలిగే ఇబ్బందులు వారు వివరించారు. నూతనంగా కళాశాలలో చేరే విద్యార్ధునులకు సీనియర్లు సూచనలు, సబ్జెక్ట్ పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపాలని పేర్కొన్నారు. కళాశాలలో ర్యాగింగ్ నిరోధానికి తీసుకోన్న చర్యలు యాజమాన్యం తెలిపింది. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్ధినులు పాల్గొన్నారు.

# కుప్పగంజివాగును పరిశీలించిన తహశీల్దార్

**నరసరావుపేట, ఆగష్టు 5 ప్రభాతవార్త :** మండలంలోని ములకలూరు గ్రామంలో ఉన్న కుప్పగంజి వాగులో జరుగుతున్నమైనింగ్‌ను శనివారం తహశీల్దార్ ఆర్‌వి రమణానాయక్ తమ సిబ్బందితో పరిశీలించారు. వాగును సొరంగం లాగా తవ్విమట్టిని తీస్తున్న వారిపై వెంటనే విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని



ఎంఆర్‌పిఎస్ నాయకులు చింతారాలమీరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు తహశీల్దార్ పరిశీలన చేసారు. పూర్తి వివరాలను ఆర్డీవోకు నివేదిక రూపంలో అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మీరయ్య మాట్లాడుతూ ఇస్సప్పాలెం సర్వే నెంబర్లతో అనుమతులు తీసుకుని కుప్పగంజి వాగులో తవ్వాకాలు జరుపుతున్నారని ఆరోపించారు. అక్రమ మైనింగ్ పై సరైన చర్యలు తీసుకోకుంటే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని మీరయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్వేయర్ సుభాని, గ్రామ విఆర్ఓ, ఎంఆర్‌పిఎస్ ప్రతినిధులు అంబేద్కర్, అంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# విజయనగరంలో మెడికల్ కళాశాల పనుల పరిశీలన

మంత్రి విడదల రజిని

**చిలకలూరిపేట, ఆగస్టు5, ప్రభాతవార్త:** విజయనగరం పట్టణ కేంద్రంలో రూ 500 కోట్లతో నూతనంగా నిర్మాణం జరుగుతున్న మెడికల్ కళాశాల పనులను శనివారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పరిశీలించారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్సా సత్యనారాయణ, శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి, జాయింట్ కలెక్టర్



మయూర్, అశోక్, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పేదలకు, కార్మికులకు ఉచిత భోజనం

**చిలకలూరిపేట, ఆగస్టు5, ప్రభాతవార్త:** ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో 2 అన్నక్యాంటీన్ల సేవలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. గడియారస్థంభం సెంటర్, నరసరావుపేట సెంటర్లలో ఎర్పాటుచేసిన ఈ రెండు అన్న క్యాంటీన్ల ద్వారా నిత్యం పేదలకు, కార్మికులకు, యాచకులకు రుచికరమైన భోజనాలను మాజీమంత్రి



ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో అందిస్తున్నారు. రెండు అన్న క్యాంటిన్లకు నిరుపేదలనుంచి విశేష స్పందన లభిస్తుంది. 62వ రోజు 2 అన్న క్యాంటీన్ల ద్వారా 970మందికి ఉచిత భోజనవసతి కల్పించారు. ఈ క్యాంటీన్ల వద్ద టిడిపి నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా తమ సేవలు అందిస్తున్నారు. కాగా ఈ క్యాంటీన్ల వద్ద శనివారం టిడిపి నాయకులు జవ్వాజి బుచ్చిబాబు, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, అద్దంకి ఉదయ్ శంకర్‌సింగ్, పార్టీ కార్యకర్తలు పాల్గొని తమ సహయ సహకారాలు అందచేశారు.

# నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్న క్యాంటిన్లద్వారా పేదలకు అన్నదానం

**చిలకలూరిపేట, ఆగస్టు5, ప్రభాతవార్త:** నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో భాష్యం ప్రవీణ్ ఆర్ధిక సహకారంతో పట్టణంలో 2 అన్నక్యాంటీన్ల ద్వారా ఉచితంగా పేదలకు అన్నదానం చేస్తున్నారు. కళామందిర్ సెంటర్, రైతుబజారుకు ఎదురుగా ఉన్న అన్న క్యాంటీన్ల ద్వారా పేదలకు, కార్మికులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో




బి. పరమేశ్వరరావు, జి శివదుర్గ, గొట్టిపాటి రామారావు, వెంకటేశ్వర్లు, దగ్గుమల్లి కోటేశ్వరరావు, పొన్నం రామాంజనేయులు, చుండి సురేష్‌కుమార్, పందు శ్రీను, కె వసంత్, గాలం కోటేశ్వరరావు, కె రమేష్, షేక్ బాబు, ఆంజనేయులు, వెంకటేశ్వరరావు, షేక అబ్దుల్ మజీద్, కందిమళ్ల హరిబాబు, కే సదాశివరావు, యం సదాశివ రావు తదితరులు పాల్గొని సహకారం అందచేశారు.

# వృద్ధాశ్రమంలో అన్నదానం

**నాదెండ్ల, ఆగస్టు5, ప్రభాతవార్త:** గణపవరం గ్రామ వైసిపి అధ్యక్షుడు, గణపవరం సొసైటీ మాజీ చైర్మన్ కాట్రు రమేష్ మాతృమూర్తి అయిన కాట్రు అన్నపూర్ణ 3వ వర్ధంతి సందర్భంగా శనివారం గణపవరంలోని తులసీవనం వృద్ధాశ్రమనందు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాట్రు సాంబశివరావు, కాట్రు రమేష్ ఫ్రెండ్‌సర్కిల్ సభ్యులు పాల్గొన్నారు.



# సత్యం గెలిచింది- న్యాయం గెలిపించింది

: పిసిసి అధికార ప్రతినిధి యం రాధాకృష్ణ

**చిలకలూరిపేట, ఆగస్టు5, ప్రభాతవార్త:** నమ్మిన సత్యంకోసం తలవంచని వీరుడిలా నిలబడిన రాహుల్‌గాంధీ సత్యమేవజయతే సిద్దాంతాన్ని న్యాయదేవత ఆశీర్వదించిదని రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి, చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ అన్నారు. రాహుల్‌గాంధీ విషయంలో దిగువ కోర్టులు విధించిన శిక్షలు నిలిపివేయాని దేశ అత్యున్నత న్యాయస్ధానం నిర్ణయించడంతో అసత్యం మీద సత్యం, అధర్మంమీద ధర్మం గెలిచినట్లయిందని రాధాకృష్ణ తెలిపారు. ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు మౌలానా అబ్దుల్‌కలాం ఆజాద్‌వలే తాను తప్పు చేయనుప్పుడు క్షమాపణలు చెప్పి తలవంచే ప్రసక్తేలేదన్న రాహుల్ గాంధీ నిజాయితి సత్యసంధతను యువత ఆదర్శప్రాయంగా తీసుకోవాలని అన్నారు. ఆమొదయోగ్యంకానీ భాష, అసభ్యకరమైన ప్రవర్తనతో చట్టసభల విలువలు



దిగజార్చేవారిమీద ఏలాంటి చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్నవారు ఎన్నికల బహిరంగసభలో చేసిన విమర్శకు అంతపెద్ద శిక్ష విదించడం సహేతుకం కాదన్న సుప్రీం కోర్టు తీర్పును దేశ ప్రజలంతా హర్షిస్తున్నారని తెలిపారు. నాడు సూరత్ కోర్టు చెపిన్దే తడవుగా పార్లమెంట్ సభ్యత్వానికి ఆఘమేఘాలమీద అనర్హత వేటు వేసి పార్లమెంట్‌నుంచే కాక బంగాళానుండి కూడా ఖాళీ చేయించి, సదుపాయాలు రద్దు చేసిన ప్రభుత్వం సుప్రీం కోర్టు తీర్పు ప్రకటించిన వెంటనే పార్లమెంట్ సభ్యత్వాన్ని పునరుద్ధరించి తీసివేసిన సదుపాయాలు కల్పించడంతో ఎందుకు జాప్యం చేస్తుందని రాధాకృష్ణ ప్రశ్నించారు. అవిశ్వాస తీర్మానం చర్చలలో,ఓటింగ్‌లో రాహుల్ గాంధీని పాలో అవకుండా చేయాలనే కుట్రతో పార్లమెంట్ సభ్యత్వ పునరుద్ధరణ విషయంలో జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా కుట్రలు, కుతంత్రాలు మాని సత్యం, ధర్మం, న్యాయాలను గౌరవించాలని కేంద్ర ప్రభుత్వానికి రాదాకృష్ణ విజ్ఞప్తి చేశారు.

# 9న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను ఉపయోగించుకోండి

**చిలకలూరిపేట, ఆగస్టు5, ప్రభాతవార్త:** జాతీయ న్యాయసేవాధికార సంస్ధ న్యూఢిల్లీ, న్యాయసేవాధికార సంస్ధ అమరావతి, జిల్లా న్యాయాధికార సేవాసంస్ధ గుంటూరు వారి ఆదేశాల ప్రకారం ఈ నెల 9వ తేదీన చిలకలూరిపేట మండల న్యాయాసేవాధికార సంస్ధ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని మండల న్యాయసేవాధికార సంస్ధ చైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె నరేంద్రరెడ్డి శనివారం జరిగిన సమావేశంలో తెలిపారు.




ఈ లోక్ అదాలత్‌లో రాజీపడదగిన క్రిమినల్, సివిల్, భరణం, చెక్‌బౌన్స్ మరియు ముందస్తు రాజీకేసులు దీని ద్వారా పరిష్కరించబడునని తెలియచేశారు. కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని చిలకలూరిపేట పట్టణంలోని రెండు కోర్టులలో పెండింగ్‌లో ఉన్న రాజీపడదగిన కేసులను పరిష్కరించుకోవలసినదిగా న్యాయమూర్తి తెలియచేశారు.పట్టణంలోని చైతన్యజూనియర్ కళాశాలలో జరిగిన ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యం నాగబాబు, కార్యదర్శి టి వెంకటేశ్వరరావు, సైక్రియాటిస్ట్ డాక్టర్ వై మధులత, యంయల్‌ఎస్‌సి ప్యానల్ న్యాయవాది యం భానుప్రసాద్, సోషల్ వర్కర్, న్యాయవాది టి రామాంజనేయులు, పట్టణ ఎస్‌ఐ ఎల్ లోకేష్, కళాశాల ప్రిన్సిపల్ పి అంజయ్య, కళాశాల విద్యార్ధిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైకాపా దొంగలకు గుండుకొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి

**ఈపూరు, ఆగస్టు5, ప్రభాతవార్త:** ప్రకృతి సంపదను యధేచ్చగా దోచేస్తున్న జగన్ అండ్ కో దొంగల బ్యాచ్‌కు రాష్ట్ర ప్రజలు బోడిగుండు కొట్టి తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని యువగళాధిపతి నారా లోకేష్ అన్నారు. మండలంలోని పుచ్చకాయల బోడులోని సర్వే నెంబరు 174/2లో ఉన్న కొండ ప్రాంతం 3.16 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న



కొండబోడును ఎమెమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆయన అనుచరులు ఇష్టారాజ్యం తవ్వి గ్రావెల్ దోపిడి చేశారని ఆరోపించారు. వైకాపా దొంగలకు వాగులు, వంకలు కొండలు, గుట్టలు మాయమవుతున్నాయన్నారు. ఈ మేరకు ఆ ప్రాంతాన్ని చూపిస్తూ సెల్ఫీ తీసుకొని మాట్లాడారు.

# నిరుద్యోగులకు స్కిల్ డెవలప్‌మెంట్‌లో శిక్షణ

**వినుకొండ, ఆగస్టు5, ప్రభాతవార్త:** జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సీడ్ ఆఫ్ వారి ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచిత స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ అందిస్తున్నట్లు నూజెండ్ల మండల ఎంపిడివో వీరభద్రాచారి తెలిపారు. ట్రైనింగ్ పూర్తి



చేసుకున్న వారికి ఉపాధి అవకాశాలు చూపించడం జరుగుతుందని ఆసక్తి గల నిరుద్యోగులకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 7288059665 సంప్రదించాలన్నారు.

# ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా శివశక్తి ఫౌండేషన్ సేవలు

**నూజెండ్ల, ఆగస్టు5, ప్రభాతవార్త:** శివశక్తి ఫౌండేషన్ ద్వారా ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తున్నామని ఫౌండేషన్ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు సతీమణి గోనుగుంట్ల లీలావతి అన్నారు. మండలంలోని



కంభంపాడులో ప్రమాదంలో ఇల్లు కాలిపోయిన కుటుంబానికి ఫౌండేషన్ తరుపున ఆర్ధిక సాయం, బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

# వైఎస్సార్‌సీపీలో చేరిన యర్రబాలెం వాసులు

**క్రోసూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త :** క్రోసూరు మండలంలోని యర్రబాలెం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలు శనివారం పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. యర్రబాలెం గ్రామానికి చెందిన గంటెల సిమోను, గంటెల



గోపయ్యలు ఎమ్మెల్యే శంకరరావు సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. జగనన్న పాలనలో, శంకరరావు హయాంలో జరుగుతున్న మంచిని చూసి పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే శంకరరావు వారికి సూచించారు.

# శ్రీదత్త వైద్యశాలలో క్లిష్టతర స్టెంట్ అమరిక

**నరసరావుపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీదత్త వైద్యశాలలో క్లిష్టతరమైన స్టెంట్ అమరికను విజయవంతంగా హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ ఆధ్వర్యంలో అమర్చారు. వివరాలను వైద్యశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో డాక్టర్ కృష్ణకాంత్ తెలియజేశారు. నరసరావుపేటకు చెందిన శివనాగేశ్వరరావు రక్తనాళాలలో గడ్డలు ఏర్పడ్డాయి. వైద్యపరంగా రక్తం పలుచన చేసేందుకు మందులు అధిక మోతాదులో వాడుతున్నారు. సాధారణంగా ఇటువంటి వారికి తీవ్రమైన గుండెపోటు అవకాశాలు తక్కువగా ఉంటాయన్నారు. అయితే శివనాగేశ్వరరావు తీవ్రమైన గుండెపోటుతో వైద్యశాలకు రావడం జరిగిందన్నారు. రక్తం గడ్డకట్టడంతో గుండె అప్పటికే పాక్షికంగా దెబ్బతిందని తెలిపారు. రక్తం గడ్డలు కరిగించే మందులు ఇవ్వడం వలన బ్లీడింగ్ పెరిగి ఎక్కువ రిస్క్ శస్త్ర చికిత్సలో ఎదురైందని తెలిపారు. అత్యవసర స్టెంట్‌ను విజయవంతంగా అమర్చడం జరిగిందని ఈ సందర్భంగా డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ తెలియజేశారు.

# టిడిపి ఆధ్వర్యంలో నిరసన

**నరసరావుపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీరు పట్ల ప్రజలలో ఎంతో వ్యతిరేకత ఉందన్నారు. ప్రభుత్వ చర్యలతో అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారని తెలిపారు. పుంగనూరులో



చంద్రబాబు పర్యటనపై దాడి చేయడం శోచనీయమన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా ఎక్కడికైనా వెళ్ళి సమస్యలు తెలుసుకోవచ్చన్నారు. అధికారం ఉంది కదా అని ఉన్మాదంతో వైకాపా దాడులు చేస్తే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. శాంతియుతంగా జరుగుతున్న కార్యక్రమంలో ఉన్మాదంతో దాడి చేయడం శోచనీయమన్నారు. ప్రజాస్వామ్యంలో దాడి సంఘటన చీకటి రోజు అన్నారు. నాలుగేళ్ళ పాలనలో రాష్ట్ర అభివృద్ధి జరగలేదన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలు వైకాపాను ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని డాక్టర్ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొట్టా కిరణ్‌కుమార్, వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

# పాఠశాలలో సైన్స్ ప్రయోగశాలలను సద్వినియోగం చేసుకోవాలి

**రొంపిచర్ల, ఆగస్టు 5 ప్రభాతవార్త :** ప్రతి పాఠశాలలో సైన్స్ క్లబ్ ఏర్పాటు చేసుకోవాలని, ఈ నెల 31లోపు ఇన్‌స్పైర్ మనాక్ అవార్డుకు ప్రాజెక్టులు అప్‌లోడ్ చేయాలని రాష్ట్ర విద్యాశాఖ కమీషనర్ ఎస్ సురేష్ కుమార్ అన్నారు. శనివారం జరిగిన కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఎస్పీ బి శ్రీనివాసరావులు పాల్గొని మాట్లాడారు. జిల్లా సైన్స్ ఆఫీసర్‌లకు పలు సూచనలు చేసారు. సైన్స్ ప్రయోగశాలలు లేని



పాఠశాలలను గుర్తించి వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్ధులలో శాస్త్రీయ దృక్పథాలు అలవర్చేందుకు కృషి చేయాలని తెలిపారు. ప్రయోగాత్మక విద్యను అందించాలని వారు సూచించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఏఎస్పీడీ డా,కెవి శ్రీనివాసులు రెడ్డి, డైరెక్టర్ డా.బి ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర సైన్స్ అధికారి ఆర్ భాగ్యశ్రీ, ఆర్ అరుణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్‌స్పైర్ మనాక్ అవార్డు ప్రాజెక్టు ప్రోగాం-2023 పోస్టరును అవిష్కరించారు. పల్నాడు జిల్లా సైన్స్ అధికారి ఏఏ మధుకుమార్‌తో పాటు పలు జిల్లాల సైన్స్ అధికారులు, సంస్ధల ప్రతినిధులు హాజరయ్యారు.

# రద్దుచేసిన ఆర్టీసీ బస్‌లను వెంటనే పునరుద్ధరించాలి

**చిలకలూరిపేటటౌన్, ఆగస్టు5, ప్రభాతవార్త:** చిలకలూరిపేట ఆర్‌టిసి డిపోనుంచి గుంటూరు, విజయవాడ రూట్‌లో ఇటీవల కాలంలో ఆర్‌టిసి వారు 7 బస్‌లను రద్దుచేశారు. దీనివలన నిత్యం గుంటూరు, విజయవాడ వెళ్లే ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురిఅవుతాన్నారు. ఇవి రద్దుచేయనప్పుడు నేరుగా చిలకలూరిపేట డిపో నుంచి ఆ 2 పట్టణాలకు ప్రజలు సులభంగా తక్కువ సమయంలో వెళ్లేవారు. కాగా ఈ బస్‌లను రద్దుచేయడంతో అక్కడకు వెళ్లే ప్రయాణీకులు ఒంగోలు, నెల్లూరు, తిరుపతి డిపోలనుంచి వచ్చే బస్‌లకోసం ఎదురుచూడవలసి వస్తుంది. దీనితో వారి విలువైన సమయం ఎంతో వృధా అవ్వడమే కాకుండా, ఆబస్‌లలో కొన్నిసార్లు నిలబడి తాము గమ్యస్ధానాలకు వెళ్లవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. వీటని న్నంటిని గమనించిన వినియోగదారుల హక్కుల పరిరక్షణ ఫోరం కమిటి సభ్యులు, పల్నాడుజిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మురికిపూడి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి రవినాయక్, సహాయ కార్యదర్శి విక్రం శనివారం బస్టాండ్‌లో పలువురు ప్రయాణికులను కలసి వారి సమస్యలు తెలుసుకోవడమే కాకుండా, ఆ సమస్యలను ఒక వినతిపత్రం రూపంలో తయారుచేసి ప్రయాణికుల చేత సంతకాలు చేయించి డిపో మేనేజర్‌కు అందచేయడం జరిగింది.

# నాగ్‌చే మిస్టర్ ప్రెగ్నెంట్... ట్రైలర్ రిలీజ్




యంగ్ హీరో సోహైల్, రూపా కొడవయూర్ హీరో, హీరోయిన్లుగా మైక్ మూవీస్ బ్యానర్‌పై అప్పిరెడ్డి, రవి రెడ్డి సజ్జల, వెంకట్ అన్నపరెడ్డి నిర్మిస్తున్న చిత్రం మిస్టర్ ప్రెగ్నెంట్.. ఈసినిమాను దర్శకుడు శ్రీనివాస్ వింజనంపాటి రూపొందిస్తున్నారు. ఈనెల 18న విడుదలకు సిద్ధమవుతోంది.. తాజాగా ట్రైలర్‌ను కింగ్ నాగార్జున చేతుల మీదుగా ఆవిష్కరించారు.. నిర్మాత రవిరెడ్డి సజ్జల మాట్లాడారు. మా ట్రైలర రిలీజ్‌కు వచ్చిన అతిథులకుధన్యవాదాలు అన్నారు. కొత్తవాళ్లను ఎంకరేజ్ చేయటంలో ఆయన ఎపుడూ ముందుంటారని అన్నారు. మా సినిమాకు పవన్‌కల్యాణ్ కాస్ట్ అండ్ క్రూ అందరికీ థ్యాంక్ అన్నారు. కార్యక్రమంలో నిర్మాత వెంకట్ అన్నపరెడ్డి, నిర్మాత అప్పిరెడ్డి, నిర్మాత బెక్కెం వేణుగోపాల్, దర్శకుడు శ్రీనివాస్ వింజనంపాటి, హీరోయిన్ రూపా కొడవయూర్, హీరో సోహైల్ మాట్లాడారు.కింగ్ నాగార్జున మాట్లాడుతూ బిగ్‌బాస్‌లో కప్పు గెలవకుండానే సోహైల్ విన్నర్ అయ్యాడని అన్నారు.. చాలా తెలివైన వాడు అన్నారు. మగవాళ్లు ప్రెగ్నెంట్ ఎలా అవుతారు. అదే సినిమాలో ఎలా చూపించారని అన్నారు. మైక్ మూవీస్‌లో ఇది నాల్గవ సినిమా.

# నిజంగా నా అదృష్టం:

మెగాస్టార్ చిరంజీవి హీరోగా తమన్నా హీరోయిన్‌గా మెహర్ రమేష్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం భోళాశంకర్.. ఈమూవీని ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర నిర్మించారు.



ఈచిత్రంలో మెగాస్టార్‌కు సోదరిగా కీర్తిసురేష్ నటించారు.. ఆగస్టు 11న ఈచిత్రం విడుదల కానున్న నేపథ్యంలో ఆమె మీడియాతో మాట్లాడారు. ఆమె మాటల్లోనే.. ఇద్దరు స్టార్ హీరోలతో కలిసి నటించటం ఆనందంగా ఉంది.. నిజంగా గొప్ప అదృష్టం.. నాకు రజనీకాంత్ గారిసినిమా పూర్తి చేసిన తర్వాత భోళాశంకర్ నుంచి ఆఫర్ వచ్చింది. అయితే విశేషం ఏంటంటే చిరంజీవిగారితో కలిసి డ్యాన్స్ చేయటం ఎప్పటిక మర్చిపోలేని మధురానుభూతి.. అమ్మ ఆయనతో పున్నమినాగులో నటించారు. ఆసినిమా సమయంలో ఆమెకు సంబంధించి ప్రతి విషయంలో చిరంజీవిగారు పలు సలహాలు అందించారు.. అలాగే ఆయనకి కెరీర్ పట్ల ఉన్న డెడికేషన్, హార్డ్ వర్క్ గురించి అమ్మ ఎంతో చెప్పారు.. అయితే ఆ విషయాలు చిరంజీవిగారితో చెప్పినపుడు ఆమె నీకు ఇంతే చెప్పారా? అని అంటూ సరదాగా నవ్వేశారు.. ఇక నువ్వు మీ అమ్మలా కాదు. ఆమె అమాయకురాలు. అయితే నువ్వు చాలా స్మార్ట్ అంటూ సెట్స్‌లో సరదాగా మాట్లాడుతూ, చలాకీగా అందరినీ నవ్విస్తుంటారు. తమన్నాగారు ఈమూవీలో అద్భుతంగా నటించారు. ఆమె కామెడీ, అయితే సూపర్.. ముఖ్యంగా చిరంజీవిగారి కాంబినేషన్‌లో ఆమెకు వచ్చే సీన్స్ అద్భుతంగా ఉన్నాయి. ఆటు సూపర్‌స్టార్ రజనీకాంత్‌గారితో జైలర్, ఇటు మెగాస్టార్‌తో భోళాశంకర్ మూవీస్ చేస్తూ హీరోయిన్‌గా మంచి పేరుతో కొనసాగుతున్నారు.

# ‘చంద్రముఖి-2’ టైటిల్ పాత్రలో కంగనా

టాలీవడ్ స్టార్ హీరోయిన్ కంగనా రనౌత్‌టైటిల్ పాత్రలో నటిస్తున్న భారీ చిత్రం ‘చంద్రముఖి-2.. స్టార్ కొరియోగ్రాఫర్,డైరెక్టర్, యాక్టర్ రాఘవ లారెన్స్ హీరోగా నటిస్తున్నారు. భారి బడ్జెట్ చిత్రాలతో పాటు కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలను అందిస్తూ తనదైన గుర్తింపు తెచ్చుకున్న అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్‌ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని అన్ కాంప్రమైజ్డ్‌గా సమయం ఉంటుంది. సీనియర్ ప్రొడ్యూసర్ పి.వాసు ఈచిత్రాన్ని తెరకెక్కి



స్తున్నారు. హారర్ జోనర్‌లో సరికొత్త సెన్సేషన్‌ను క్రియేట్ చేసిన చంద్రముఖి చిత్రానికి కొనసాగింపుగా ఇపుడు చంద్రముఖి-2 సినిమాను రూపొందిస్తున్న సంగతి తెలిసిందే.. బంగారు ఆభరణాలు , పలు వస్త్రాలతో చంద్రముఖీ సినిమా బ్లాక్ బస్టర్ అయ్యిందో తెలిసిందే అన్నారు. ఈచిత్రాన్ని వినాయకచవితి సందర్భంగా విడుదల చేయనున్నామని తెలిపారు.




# పోస్ట్ ప్రొడక్షన్‌లో ‘తికమక తాండ’

రామకృష్ణ, హరికృష్ణ హీరోలుగా నటిస్తున్న చిత్రం ‘తికమక తాండ’.. టిఎస్‌ఆర్ గ్రూప్ అధినేత టిఎస్‌ఆర్ మూవీ మేకర్స్ ప్రొడ్యూసర్ తిరుపతి శ్రీనివాసరావు నిర్మిస్తున్నారు.గౌతమ్‌మీనన్ , చేరన్ విక్రమ్ కె.కుమార్ వంటి దర్శకుల వద్ద కోడైరెక్టర్‌గా పనిచేసిన వెంకట్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఎన్నో చిత్రాల్లో బాలనటిగా అలరించిన అని హీరోయిన్‌గా పరిచయం అవుతోంది.. రామకృష్ణ, హరికృష్ణ ఇద్దరు కవలలు హీరోలుగా నటించటం విశేషం... ఈసందర్భంగా నిర్మాత



తిరుపతి శ్రీనివాసరావు మాట్లాడారు.. అర్ధవంతమైన చిత్రాలు చేయాలని సినిమాల్లోకి వచ్చానని తెలిపారు. తొలి చిత్రానికి మంచి కథ కుదిరిందని అన్నారు. నిరూప్‌కుమార్ ఇచ్చిన కథ , వెంకట్ ఎగ్జిక్యూషన్‌కు ఫిదా అయి ఈసినిమాను చేస్తున్నానని తెలిపారు.. మాటలు, సన్నివేశాలు ఎక్కడా అసభ్యత లేని కథ అన్నారు. కుటుంబ ప్రేక్షకులతోపాటు అన్నివర్గాల ప్రేక్షకులను ఈచిత్రం అలరిస్తుందని తెలిపారు. సురేష్ బొబ్బిలి సంగీతం ప్రత్యేకం అన్నారు. ఈచిత్రానికి సంబంధించి ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు .జరుగుతున్నాయని తెలిపారు. దర్శకుడు వెంకట్ మాట్లాడుతూ, 1990లో గ్రామీణ నేపథ్యంలో సాగే కథ అన్నారు. సమాజంలో ఎప్పటి నుంచో ఉన్న ఒక సమస్య , ఆ సమస్య వల్ల ఒక గ్రామం అంతా మతిమరుపు సమస్యతో బాధపడుతుంటారని, ఆ సమస్య నుంచి ఎలా బయటపడ్డారనే సామాజిక అంశంతో ఈచిత్రం తెరకెక్కుతోందని తెలిపారు. వరంగల్ జిల్లాలోని మార్మూల గ్రామంలో అందమైన లొకేషన్లలో చిత్రీకరణ చేశామన్నారు. రామకృష్ణ, హరకృష్ణ తమ పాత్రల్లో ఒదిగిపోయారని అన్నారు. వారి నటన ఈచిత్రానికి ప్రత్యేకంగా నిలుస్తుందని తెలిపారు.

# ‘ప్రేమ్ కుమార్’ అందరినీ నవ్విస్తుంది: సంతోష్ శోభన్

కెరీర్ ప్రారంభం నుంచి డిఫరెంట్ రోల్స్ చేస్తూ మరింత సమయం కేటాయిస్తానని, రైటర్ అభిషేక్ మహర్షి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. సారంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై.లి. పతాకంపై శివప్రసాద్ ఈసనిమాను నిర్మిస్తున్నారు.. కాశీసింగ్, రుచిత సాదినేని హీరోయిన్లుగా నటిస్తున్నారు. కార్యకర్త చూపించటం రోల్ రైడా మాట్లాడుతూ, నాకు అడెక్షర్ అభిషేక్ అగవర్గాలతో .. నా




పాటకు కాకశ్య మరిపించారు. సంతోష్ శోభన్ , హీరోయిన్లు రుచిత ప్రసాద్, హీరోయిన్లు రుచితా ప్రసాద్ రాశీసింగ్,నిర్మాత సింగర్ సింగిల్ ధ్రువన్ తదితరులు పాల్గొన్నారు. రోల్ రైడా మాట్లాడుతూ, నాకు డైరెక్టు చేసిన అభిషేక్ హర్షితో సంగీత దర్శకుడు మ్యూజిక్ డైరెక్టర్ అభిషేక్ అన్నారు. గుంటూరు జిల్లా విజ్ఞానానికి నాకు డైరెక్టర్ అభిషేక్ కొంత సమయం పడుతుందని నమ్మారు. కార్యక్రమంలో రోల్ లైడా మన్నింటిపాక అభిషేక్ బచ్చన్‌మహర్షితో 2012 నుంచి పరిచయం ఉంది.. ఈసినిమాలో ప్రమోషనల్ ఖర్చుచేశారని అన్నారు. కార్యక్రమంలో రోల్‌రైడా, ఆర్‌ఆర్ ధ్రువన్, కాసర్ల శ్యామ్, సంగీత దర్శకుడు అనంత్ శ్రీకర్, రైటర్ అనిరుధ్ కృష్ణమూర్తి, రుచితా సాధినేని, నిర్మాత శివప్రసాద్, హీరోయిన్ రాశీ సింగ్, దర్శకుడు అభిషేక్ మహర్షి, హీరో సంతోష్ శోభన్ తదితరులు మాట్లాడారు.ఆగస్టు 19న వస్తున్న ప్రేమ్‌కుమార్ సినిమా విజయ వంతం కావాలని కోరుకుంటున్నానని అన్నారు.

# ‘దేవుడులాంటి మనిషి’ పుస్తకావిష్కరణ

సూపర్‌స్టార్ కృష్ణ విగ్రహావిష్కరణ , దేవుడి లాంటి మనిషి పుస్తకావిష్కరణ. సూపర్‌స్టార్ కృష్ణ విగ్రహావిష్కరణ కార్యక్రమం శనివారం ఉదయం ఎపిలోని గుంటూరు జిల్లా బుర్రిపాలెంలో జరిగింది. బుర్రిపాలెం గ్రామ ప్రజలు ఏర్పాటుచేసిన ఈ విగ్రహాన్ని ఆయన సోదరుడు ఘట్టమనేని ఆదిశేషగిరిరావు ఆవిష్కరించారు.. హీరో సుధీర్‌బాబు, కృష్ణ కుమార్తెలు పద్మావతి, మంజుల, ప్రియదర్శిని, జయ, రమేష్‌బాబు భార్య మృదుల, మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి, నిర్మాతలు అచ్చిరెడ్డి, శాఖమూరి మల్లికార్జునరావు దర్శకుడు ఎస్వీకృష్ణారెడ్డి తదితరుల పాల్గొన్నారు. ఈసందర్భంగా సీనియర్ ఫిల్మ్ జర్నలిస్టు వినాయకరావు రచించిన ‘దేవుడి లాంటి మనిషి’ పుస్తకాన్ని సుధీర్ బాబు ఆవిష్కరించి ఆదిశేషగిరిరావుకు తొలి కాపీని అందించారు. అనంతరం సుధీర్‌బాబు మాట్లాడారు. కృష్ణగారిలా నేను కూడ సినిమాను ఇష్టపడి, కష్టపడి ఈ రంగంలోకి వచ్చి మీ అందరి అభిమానాన్ని పొందానని అన్నారు. బుర్రిపాలెంలో జరిగిన కృష్ణ గారి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనటం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. అలాగే వినాయకరావు గారు రాసిన ఈ అద్భుతమైన పుస్తకం తన చేతులమీదుగా విడుదల కావటం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రముఖ దర్శకుడు ఎస్వీకృష్ణారెడ్డి మాట్లాడుతూ, కృష్ణగారు ఎప్పటికీ నెంబర్ వన్ అన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి గురించి వినాయకరావుగారు ఈ పుస్తకం రాయటం అభినందనీయం అన్నారు. ప్రముఖ నిర్మాత అచ్చిరెడ్డి మాట్లాడుతూ, కృష్ణగారునిర్మాతల హీరో అర్నారు.. ఆయన నిజంగానే దేవుడులాంటి మనిషి అన్నారు. ఈ విషయాన్ని వినాయకరావు ఆ




పుస్తకంలో చక్కగా ఆవిష్కరించారిన అన్నారు.. నిర్మాత ఆదిశేష గిరిరావు మాట్లాడుతూ, బుర్రిపాలెం గ్రామంలో అన్నయ్య విగ్రహాన్ని ఆవిష్కరించటం ఆనందంగా ఉందన్నారు. అలాగే సీనియర్ జర్నలిస్టు వినాయకరావు గారు మూడేళ్లపాటు శ్రమించి అద్భుత సమాచారంతో ‘దేవుడు లాంటి మనిషి’ పుస్తకం రాశారన్నారు.. చరిత్రకు అద్దపటేటన ఇలాంటి పుస్తకాల అవసరం ఎంతైనా ఉందన్నారు. పుస్తక రచయిత వినాయకరావు మాట్లాడుతూ, కృష్ణగారి కోరిక మీదే ఈ పుస్తకాన్ని అదనపు హంగులతో రెండోసారి తీసుకొచ్చానని అన్నారు. అయితే ఈ పుస్తకాన్ని చూడకుండా ఆయన మనకు దూరం కావటం విచారకరమని అన్నారు. కృష్ణగారి విగ్రహావిష్కరణ సందర్భంగా ఈ పుస్తకం విడుదల అవుతున్నందుకు ఆనందంగా ఉందన్నారు.

# ‘రాజుగారి కోడిపులావ్’ సక్సెస్‌మీట్

ఏఎంఎఫ్, కోన సినిమా బ్యానర్లపై అనిల్ మోదుగ, శివ కోన సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం రాజుగారి కోడిపులావ్.. శివ కోన ఈవ్య దర్శకత్వంలో ఈ టీవీ ప్రభాకర్ నేహాదేశ్ పాండే , కునాల్ కౌశిక్, ప్రాచీ థాకేర్, రమ్య దేవ్, అభిలాష్ తదితరుల నటిస్తున్నారు.. సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ ఆగస్టు 4న విడుదలైంది.. ఈ సందర్భంగా యూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహించింది.. కార్యక్రమంలో యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. ప్రభాకర్ మాట్లాడుతూ, విడుదలైన దగ్గర నుంచిసినిమాకు పాజిటివ్ టాక్ వస్తుందంటే దానికి కారణం మీడియానే అన్నారు. సినిమా చూడనివారు కచ్చితంగా థియేటర్లలోరాజుగారి కోడిపులావ్ ను రుచిచూస్తే కచ్చితంగా థ్రిల్‌గా ఫీలవుతారని అన్నారు. హీరోయిన్ నేహాదేశ్ పాండే మాట్లాడుతూ, అన్నిచోట్ల నుంచి సినిమాకు పాజిటివ్ స్పందన వస్తోందన్నారు. చాల సంతోషంగా ఉందన్నారు. చిత్ర నిర్మాత శివ కోన మాట్లాడుతూ, తాము ఇండిపెండెంట్లా ఇండస్ట్రీకి వచ్చి సినిమా తీశామని, వారు వెనుకపెద్ద ప్రొడక్షన్ అవధులు కానీ బడా నిర్మాతలు కానీ లేరన్నారు.



# నుహ్ అల్లర్లలో 202 మంది అరెస్టు, 102 ఎఫ్ఐఆర్‌ల నమోదు: హోంమంత్రి అనిల్‌విజ్



**ఛండీగర్, ఆగస్టు 5:** హర్యానాలోని నుహ్‌లో జరిగిన అల్లర్లకు సంబంధించి ఇప్పటివరకూ 202 మందిని అరెస్టు చేసామని, మరో 80 మందిని ముందస్తు జాగ్రత్తగా అదుపులోనికి తీసుకున్నట్లు హోంమంత్రి అనిల్‌విజ్ తెలిపారు. ఇళ్లపైనుంచి బుల్లెట్ కాల్పులు కూడా వచ్చాయని, భవనాల పైకప్పులనుంచి రాళ్లను కూడా స్వాధీనం చేసుకున్నట్లు మంత్రి వివరించారు. మొత్తంగా నుహ్ అల్లర్లకు సంబమంధించి 102 ఎఫ్ఐఆర్‌లు వెల్లడించారు. ఈ సంఘటనలో బాధ్యులైన ఏ ఒక్కరినీ ఉపేక్షించేదిలేదని అంబాలాలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు. ఇదొక పెద్ద కుట్ర అని ప్రతి ఒక్కరిచేతిలో లాఠీతో ఉన్నారని, వాటిని ఎవరు ఉచితంగా ఇచ్చారని, ఎవరో ఒకరు ఇచ్చి ఉండాలిగా అని హోంమంత్రి పేర్కొన్నారు. కొన్ని చోట్ల తుపాకీ బుల్లెట్లు కాల్చారని, ఈ ఆయుధాలు ఎక్కడివని, మరింత లోతుగా విచారణ చేస్తామని ఆయన అన్నారు. నుహ్ ఎస్‌పి మాట్లాడుతూ ఈ సఘటనల్లో ఆధారాలకోసం అన్వేషిస్తున్నామని, మాస్టర్‌మైండ్‌ను పట్టుకుంటామని అన్నారు. ఎక్కవ అవసరం అయినా ఎప్పుడు అవసరం అయినా బుల్‌డోజర్లు వినియోగిస్తామని అన్నారు. వీటికి చికిత్సల్లో బుల్‌డోజర్లు కూడా ఒక భాగమేనని అన్నారు. గడచిన రెండురోజులుగా ఈఅల్లర్ల నిందితుల ఇళ్లను కూల్చివేసేందుకు హర్యానా ప్రభుత్వం బుల్‌డోజర్లను వినియోగిస్తున్న సంగతి తెలిసిందే. పోలీస్ స్టేషన్‌పై దాడిచేసినవారిని ఉపేక్షించేది లేదని అనిల్‌విజ్ పేర్కొన్నారు. ఇపుడు నుహ్ ప్రాంతం కొత్త జంతారాగా మారుతోందని, జార్ఖండ్ జిల్లాగా ఉన్న జంతారా భారత్‌లో సైబర్ నేరాలకు హబ్‌గా నిలిచిందని మంత్రి వ్యాఖ్యానించారు. ఏప్రిల్‌లో నిర్వహించిన ఇంటింటా సర్వేలో 5వేల మందిని ప్రశ్నించారు. ల్యాప్‌టాప్‌లు, కొన్ని వేల సిమ్‌కార్డులు, ఎటిఎం కార్డులను గుర్తించామని అన్నారు. అందుకే ఇపుడు సైబర్‌క్రైమ్ స్టేషన్‌పై దాడిచేసారని, ఫైళ్లను తారుమారు చేసేందుకు అనేక ప్రయత్నాలు జరిగాయని, అయినా మొత్తం అణిచివేసినట్లు మంత్రి వివ రించారు. అందువల్లనే ఇపుడు కంప్యూటర్ సిస్టమ్స్, పోలీస్‌స్టేషన్‌ను దగ్ధం ఏసారన్నారు. ఆరురురు వ్యక్తులు, ఇద్దరు హోంగార్డులు, ఒక మతపెద్ద వంటివారు ఈ ఘర్షణల్లో చనిపోయారన్నారు. ముస్లిం ప్రాబల్యంఅధికంగా ఉన్న ఈప్రాంతంలో విశ్వహిందూపరిషత్ ర్యాలీ వెళుతుండటంతో అల్లర్లు చెలరేగాయి. రాజస్థాన్ సీఎం అశోక్‌గెహ్లోత్ చేసిన వ్యాఖ్యలపైనా అనిల్‌విజ్ స్పందించారు. మనుమనేసర్‌ను అరెస్టుచేసేందుకు హర్యానా సర్కారు సహకరించడంలేదన్న విమర్శలపై విజ్ తీవ్రంగా స్పందించారు. దేశంలోని కాంగ్రెస్‌నేతలందరూ ఇదే విధమైన వ్యాఖ్యలు చేయడం పరిపాటి అని బాధ్యతారాహిత్యంగా ఉంటారని అన్నారు. మనూ మనేసర్‌ను అరెస్టుకు ఎప్పుడూ అడ్డంకిలేదని, వారు వచ్చిఅరెస్టుచేయ వచ్చని, ఎప్పుడూ తాము నిలువరించలేదన్నారు. హర్యానాపోలీసులు కూడా ఇతర ప్రాంతాలకువెళ్లి అరెస్టులు చేయడంలేదా అని ఎదురు ప్రశ్నలు వేసారు.

# ఇమ్రాన్ ఖాన్‌కు మూడేళ్ల జైలు శిక్ష



**ఇస్లామాబాద్, ఆగస్టు 5:** పాకిస్తాన్ మాజీ ప్రధాని, పాక్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ పార్టీ ఛైర్మన్ ఇమ్రాన్ ఖాన్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తోషాఖానా అవినీతి కేసులో ఆయనను దోషిగా తేలుస్తూ ఇస్లామాబాద్‌లోని జిల్లా, సెషన్స్ కోర్టు శనివారం తీర్పు వెలువరించింది. ఈ కేసులో ఆయనకు మూడేళ్ల జైలు శిక్ష విధించింది. అంతేకాకుండా ఐదేళ్ల పాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా ఆయనపై అనర్హత వేటు వేసింది. శిక్షతో పాటు లక్ష పాకిస్తాన్ రూపాయల జరిమానా కూడా విధించింది. ఈ జరిమానా కట్టకపోతే ఇమ్రాన్ మరో ఆరు నెలల పాటు జైల్లో ఉండాల్సివస్తుందని హెచ్చరించింది. మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించిన కోర్టు అరెస్టు వారెంట్ కూడా జారీచేసింది. దీంతో భద్రతా వ్యవస్థలోనే ఇమ్రాన్ ఖాన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. లాహోర్‌లోని తన నివాసం నుంచి ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇమ్రాన్‌ఖాన్‌పై అనర్హత వేటువేయడంతో ఈ యేడాది జరగబోయే ఎన్నికల్లో ఆయన పోటీ చేసేందుకు వీల్లేకుండా పోయింది. ఈ నెల 9న జాతీయ అసెంబ్లీని రద్దు చేయనున్నట్లు దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రకటించారు. ఆ తర్వాత 90 రోజుల్లో ఎన్నికలు జరగాల్సి ఉంటుంది. ఈ సమయంలో ఇమ్రాన్‌పై అనర్హత వేటుపడడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు వచ్చే ఎన్నికల్లో మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ పోటీ చేస్తారని పిఎం షెహబాజ్ ఇప్పటికే ప్రకటించారు. గతేడాది ఏప్రిల్‌లో అవిశ్వాస తీర్మానం కారణంగా ఇమ్రాన్ ఖాన్ పదవీచ్యుతుడైన విషయం తెలిసిందే. ఆ తర్వాత నుంచి ఆయన్ను కేసులు చుట్టుముట్టాయి. ఇమ్రాన్ ఖాన్ ప్రధాన మంత్రి పదవిలో ఉండగా, విదేశీ పర్యటనల్లో ఆయనకు వచ్చిన బహుమతులను విక్రయించారనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై కేసు నమోదైంది. ఇమ్రాన్ తన హయాంలో దాదాపు 58 ఖరీదైన బహుమతులను అందుకున్నారు. వాస్తవానికి వీటిని తోషాఖానాలో జమచేయాలి. అయితే వాటిని సొంతం చేసుకోవాలనుకుంటే నిబంధనల ప్రకారం సగం ధర చెల్లించి తీసుకోవాలి. కానీ ఇందులో రూ.38 లక్షల రొలెక్స్ గడియారాన్ని కేవలం రూ.7,54,000 చెల్లించి సొంతం చేసుకున్నారు. రూ.15 లక్షల విలువ చేసే మరో రొలెక్స్ గడియారానికి రూ.2,94,000 మాత్రమే చెల్లించారు. ఇలా మూడోవంతు కంటె తక్కువగా కట్టి, పలుకానుకలను ఇంటికి చేర్చుకొన్న ఇమ్రాన్, రూ.8లక్షల కానుకలను రూపాయి కూడా ఖజానాకు జమ చేయకుండానే తీసుకున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఆ తర్వాత వాటిని దుబాయిలో అమ్ముకొన్నారని మాజీ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఆరోపించారు.

# 'ఆర్టికల్ 370' రద్దుకు నాలుగేళ్లు

## అమర్‌నాథ్ యాత్ర నిలిపివేత!

**శ్రీనగర్, ఆగస్టు 5:** జమ్మూ-కశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పిస్తోన్న ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం రద్దుచేసిన విషయం విదితమే. అనంతరం



జమ్మూ-కశ్మీర్‌ను రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా ప్రకటించింది. 2019 ఆగస్టు 5న ఈ అధికరణను రద్దుచేయగా, ఇప్పటికి నాలుగేళ్లు పూర్తయింది. ఈ నేపథ్యంలో జమ్మూ-కశ్మీర్‌లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంది. శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. ఈ క్రమంలోనే తనతో పాటు పలువురు నేతలను గృహనిర్బంధం చేశారని మాజీముఖ్యమంత్రి, పిడిపి అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ ఆరోపించారు. కశ్మీర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని కేంద్రం చేస్తోన్న తప్పుడు వాదనలు మరోసారి నిరూపితమయ్యాయని విమర్శించారు. ఆర్టికల్ 370పై విచారణ చేపడుతోన్న వేళ, సుప్రీంకోర్టు ఈ పరిణామాలను పరిగణనలోకి తీసుకుంటుం దని ఆశిస్తున్నట్లు చెప్పారు. తమ ప్రధాన కార్యా లయానికీ తాళం వేశారని, ఎవరినీ అనుమ తించడం లేదని నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ తెలి పింది. ఆర్టికల్ 370 రద్దుకు 4 యేళ్లు పూర్తయిన వేళ, స్థానికంగా భారీ బందోబస్తు చేపట్టారు. ఈ క్రమంలోనే శనివారానికి జమ్మూ బేస్ క్యాంప్ నుంచి అమర్‌నాథ్ యాత్రను నిలిపివేశారు. ఇక్కడి నుంచి ఎవరినీ యాత్రకు అనుమతిం చలేదు. దీంతో వందలాది యాత్రికులు క్యాంపులకే పరిమితమయ్యారు. మరోవైపు ఆర్టికల్ 370 రద్దును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానంలో ఇటీవలే వాదనలు మొదలయ్యాయి. సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ కేసును విచారిస్తోంది. ఒడిశా పర్యటనలో ఉన్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్‌తో కలిసి పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా అమిత్ షా ప్రసంగిస్తూ, ఒడిశా మాదిరే గుజరాత్ ప్రజలు కూడా జగన్నాథుడిని పూజిస్తారు. నాలుగేళ్ల క్రితం ఇదే రోజు ఆర్టికల్ 370'ను రద్దు చేస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు.

# బిజెపి గుజరాత్ ప్రధాన కార్యదర్శి వాఘేలా రాజీనామా



**అహ్మదాబాద్, ఆగస్టు 5:** ఎన్నికలకు ముందు గుజరాత్ బిజెపిలో రాజీనామాలు ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. గుజరాత్ పార్టీ రాష్ట్రప్రధాన కార్యదర్శి పదవికి బిజెపినేత ప్రదీప్‌సింగ్ వాఘేలా రాజీనామాచేసారు. శనివారం పార్టీ ఈ విషయాన్ని వెల్లడించింది. త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న తరుణంలోప్రదీప్‌సింగ్ పదవిని వదులుకోవడం గమనార్హం. రాజీనామా అనంతరం ఆయన కొన్ని రోజుల్లో అంతా సర్దుకుంటుందన్నారు. దక్షిణగుజరాత్‌లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సిఆర్‌పాటిల్‌పై తిరుగు బాటుచేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్న తరుణంలో ఈపరిణామం చోటుచేసుకుంది. కొన్ని రోజులక్రితమే ఆయన తన రాజీనామాను అందించారు. అయితే రాజీనామాచేయడానికి గల కారణాలను ఆయన వెల్లడించలేదు. 2016 ఆగస్టు 10న ప్రదీప్‌సింగ్ రాష్ట్రప్రధాన కార్య దర్శిగా నియమితులయ్యారు. గతంలోనూ భారతీయ జనతా యువమోర్చాకు కూడా అధ్యక్షుడుగా బాధ్యతలు నిర్వర్తించారు. 2024 సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బిజెపి ఈ ఏడాది కేంద్ర నిర్వహణలో అనేకమార్పులు చేసింది.

# గుజరాత్ అల్లర్లకేసులో మాజీ డిజిపికి రెగ్యులర్ బెయిల్



**అహ్మదాబాద్, ఆగస్టు 5:** గుజరాత్ హైకోర్టు మాజీ డిజిపి ఆర్‌బి శ్రీకుమార్‌కు రెగ్యులర్ బెయిల్ మంజూరుచేసింది. 2002 దాడులకు సంబంధించి అవాస్తవ సాక్ష్యాలతో ప్రజలను ఇరికించేందుకు యత్నించారన్న అభియోగాలు ఆయనపై నమోదయ్యాయి. మాజీ డిజిపికి బెయిల్‌ను సామాజిక హక్కులకార్యకర్త తీస్తా సెతల్వాద్‌కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరుచేసిన రెండు వారాలకు గుజరాత్ హైకోర్టు శ్రీకుమార్‌కు బెయిల్ ఇవ్వడం ఇపుడు గమనార్హం. ఇదే అల్లర్లకేసులో తీస్తా సెతల్వాద్ సుదీర్ఘకాలంగా న్యాయపోరాటంచేస్తున్న సంగతి తెలిసిందే. జస్టిస్ ఇలేష్ వోరా పిటిషన్‌ను విచారించేస్తూ మాజీ డిజిపి శ్రీకుమార్ ప్రస్తుతం తాత్కాలిక బెయిల్‌పై ఉన్నారని, 25 వేల పూచీకత్తుపై రెగ్యులర్ బెయిల్ మంజూరుచేస్తూ ఆయన పాస్‌పోర్టును అప్పగించాలని ఆదేశించారు. అహ్మదాబాద్ సిటీక్రైమ్‌బ్రాంచ్ నమోదుచేసిన కేసులో సెతల్వాద్‌తోపాటు మరో ముగ్గురు నిందితులుగా ఉన్నారు. ఇదేకేసులో శ్రీకుమార్ బెయిల్ దరఖాస్తును పరిశీలించిన కోర్టు మొత్తం కేసు డాక్యుమెంట్ల ఆధారంగా మాత్రమే నమోదయిందని, దర్యాప్తు ఏజెన్సీ కేస్‌స్టడీమొత్తం డాక్యుమెంట్లేనని తేల్చింది. దరఖాస్తుదారుకి 75 ఏళ్ల వయసు ఉన్నందున వయోరీత్యా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, తనకు లభించిన స్వేచ్ఛను కూడా దుర్వినియోగంచేసినట్లు ఆధారాలు లేవన్నారు. అయితే రాష్ట్రప్రభుత్వం మాత్రం ఆయన బెయిల్‌ను తిరస్కరించింది. ఈనేరం ఎంతో హేయకరమైనదని వాదించింది. శ్రీకుమార్‌తోపాటు సెతల్వాద్, మాజీ ఐపిఎస్ అధికారి సంజీవ్ భట్‌లు ఈకేసులో నిందితులుగా ఉన్న సంగతి తెలిసిందే. మాజీ కాంగ్రెస్ ఎంపి ఎహసాన్ జాఫ్రి భార్య జకియా జాఫ్రి గత ఏడాది జూన్‌లో నమోదు చేసిన కేసును అభ్యర్థనను కొట్టివేసింది. 2002 అల్లర్లలో తన భర్త ఎంపి ఎహసాన్ జాఫ్రిని చంపివేసారని ఆమె ఆరోపించిన సంగతి తెలిసిందే.

# అల్లరిమూకలను టైట్లర్ రెచ్చగొట్టారు!

## ఛార్జిషీట్‌లో సిబిఐ ఆరోపణలు



**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** దేశరాజధాని న్యూఢిల్లీలో 1984లో జరిగిన సిక్కు అల్లర్లకేసులో కాంగ్రెస్ నేత జగదీశ్‌టైట్లర్‌పై సిబిఐ తీవ్ర ఆరోపణలు చేసింది. పల్ బంగశ్ గురుద్వారా సిక్కులను హత్యచేసేలా అల్లరిమూకలను ఆయన రెచ్చగొట్టారని సిబిఐ తమ ఛార్జిషీటులో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు టైట్లర్‌పై హత్య అభియోగాలు నమోదు చేసామని ప్రకటించింది. సిక్కు వ్యతిరేక అల్లర్లకేసులో కాంగ్రెస్‌నేతపై సిబిఐ దాఖలుచేసిన ఛార్జిసీట్ వివరాలు వెలుగులోకి వచ్చాయి.1984 నవంబరు ఒకటవతేదీ టైట్లర్ తన కారునుంచి దిగి అల్లరిమూకలను రెచ్చగొట్టినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. వారిని చంపేసి తర్వాత వారి దుకాణాలను లూటీ చేయండి అని ఆయన ప్రేరేపించినట్లు చెప్పారని సిబిఐ వెల్లడించింది. ఫలితంగా అల్లరిమూకలు పుల్‌బంగశ్ గురుద్వారాకు నిప్పుపెట్టారు. ఆ తర్వాత ముగ్గురు సిక్కులను చంపేశారని సిబిఐ ఛార్జిషీట్‌లో వివరించింది. అయితే ఈకేసులో టైట్లర్‌కు ఢిల్లీకోర్టు బెయిల్‌మంజూరు చేసింది. లక్ష విలుగల వ్యక్తిగత పూచీకత్తు అంతే విలతువకు సరిపడే హామీతో ఈ బెయిల్‌మంజూరుచేసారు. సాక్ష్యాధారాలను మార్చేందుకు ప్రయత్నించ కూడదని, అనుమతిలేకుండా దేశం విడిచి వెళ్లరాదని టైట్లర్‌పై కొన్నిఆంక్షలు విధించారు. ఈక్రమంలోనే భారీ భద్రత నడుమ టైట్లర్ శనివారం కోర్టుకు వచ్చారు. బెయిల్‌పూచీకత్తును అందించారు. టైట్లర్ సతీమణి జెన్నిఫర్ ఆయనకు ష్యూరిటీగా ఉన్నారు. ఈ పూచీకత్తును హామీని అంగీకరించిన న్యాయస్థానం ఛార్జిషీట్‌కాపీని టైట్లర్‌కు ఇవ్వాలని సిబిఐనిఆదేశించింది. తర్వాత విచారణను ఈనెల 11వ తేదీకి వాయిదా వేసింది.

# మీరు వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోండి: సౌదీ అరేబియా



**బీరుట్, ఆగస్టు 5:** లెబనాన్‌లోని శరణార్థుల శిబిరంలో అల్లర్లు చెలరేగుతున్న నేపథ్యంలో అక్కడ నివసిస్తున్న కువైటీలు వెంటనే దేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది సౌదీ ఎంబసీ. సౌదీ అరేబియా తన పౌరులను త్వరగా లెబనాన్ విడిచిపెట్టి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని కోరింది. ఘర్షణలు జరుగుతున్న ప్రాంతాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చింది. ఈ మేరకు లెబనాన్‌లోని సౌదీ రాయబార కార్యాలయం ట్విట్టర్‌లో పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా సౌదీకి లెబనాన్‌కు మధ్య రాకపోకలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. సౌదీ ఎంబసీ తమ దేశస్తులను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించింది కానీ ఎక్కడ సురక్షితమో చెప్పలేదు. ఇదిలా ఉండగా, ఇదే నెల మొదట్లో ఇంగ్లాండ్ మాత్రం లెబనాన్ రాకపోకలపై ఆంక్షలు విధించింది. జులై 29న లెబనాన్ రక్షణ బలగాలకు కరుడుగట్టిన ఇస్లామిస్టులకు మధ్య జరిగిన ఘర్షణలో 13 మంది మృతి చెందగా వారంతా మిలిటెంట్లేనని ధృవీకరించా శిబిరం లోని భద్రతా వర్గాలు. ఈ శిబిరం అన్నింటిలోకి పెద్దదని ఇక్కడ సుమారు 80వేలనుంచి 2,50,000 మంది పాలస్తీనా శరణార్థులు ఆశ్ర యంపొందుతున్నట్లు ఐక్యరాజ్యసమితి తెలిపింది.

# నుహ్‌లో కొనసాగుతున్న బుల్డోజర్ యాక్షన్..


## మెడికల్ స్టోర్లు, దుకాణాలు కూల్చివేత



**గురుగావ్, ఆగస్టు 5:** హరియాణాలోని నూహ్ జిల్లాలో వరుసగా మూడో రోజు బుల్డోజర్లతో కూల్చివేతలు కొనసాగుతున్నాయి. తావ్‌డూ పట్టణంలో శుక్రవారం అక్రమంగా ఏర్పాటు చేసుకున్న 250 గుడిసెలను అధికారులు తొలగించిన విషయం విదితమే. తాజాగా శనివారం ఉదయం నల్హార్ ప్రాంతంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ వద్ద ఉన్న అక్రమ నిర్మాణాలపైకి బుల్డోజర్లను పంపించారు. ఆసుపత్రి వద్ద ఉన్న మెడికల్ షాపులు, ఇతర దుకాణాలను అధికారులు కూల్చివేస్తున్నారు. దీంతో పాటు ఇతరప్రాంతాల్లోనూ అక్రమ కట్టడాలను బుల్డోజర్ల సాయంతో తొలగిస్తున్నారు. ఈ ఒక్కరోజు 50 నుంచి 60 నిర్మాణాలను పడగొట్టినట్లు అధికారులు తెలిపారు. అరెస్టులకు భయపడి ఈ దుకాణాదారులు పారిపోయినట్లు చెప్పారు. నూహ్‌లో ఇటీవల చోటు చేసుకున్న అల్లర్లు తీవ్ర దుమారం రేపిన విషయం విదితమే. ఈ క్రమంలోనే తాజాగా అక్రమ కట్టడాల తొలగింపు ప్రక్రియను అధికారులు చేపట్టడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇటీవల అల్లర్లకు పాల్పడిన నిందితులను సిసిటివి దృశ్యాల ఆధారంగా పోలీసులు గుర్తించారని, వారు అక్రమంగా నిర్మించుకున్న ఇళ్లనే ఇప్పుడు నేలమట్టం చేశారని వార్తలొచ్చాయి. అయితే ఈ వార్తలను పోలీసులు తోసిపుచ్చారు. ఇవన్నీ అక్రమంగా నిర్మించుకున్న కట్టడాలనేనని, వీఇని తొలగించాలని ఇప్పటికే నోటీసులు కూడా ఇచ్చినట్లు చెబుతున్నారు. అల్లర్లకు ఈ కూల్చివేతలకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ఆదేశాలతో ఈ కూల్చివేతలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. అల్లర్లలో పాల్గొన్న వారిని గుర్తించామని, వారి అక్రమ కట్టడాలనే తొలగిస్తున్నామని అధికారులు ధ్రువీకరించినట్లు కూడా కథనాలు వెలువడ్డాయి.

సిఎం ఆదేశాలతోనే అధి కారులు ఈ కూల్చివేతలు చేపట్టినట్లు తెలిపాయి. నూహ్ అల్లర్లు ముందస్తు కుట్రేనని హర్యానా హోం మంత్రి అనిల్ విజ్ ఆరోపించారు. ఈ విధ్వంసంలో పాల్గొన్న నిందితులు కొండలపై నుంచి కాల్పులు జరిపారని తెలిపారు.


# మళ్లీ మహమ్మారి కొత్త వేరియంట్ కలకలం..



**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** ఇంతవరకు కరోనా కొత్త వేరియంట్ ఒమిక్రాన్ గురించి, దాని తాలుకా కేసులు చూశాం. ఇప్పుడు అది ఒమిక్రాన్ నుంచి మరో కొత్త వేరియంట్తో ఈజీ.5.1'గా రూపాంతరం చెంది యూకేలో వేగంగా విజృంభించడం ప్రారంభించింది. యూకేలో కరోనా కొత్త వేరియంట్తో ఎరిస్' అనే పేరుతో రూపాంతరం చెంది వేగంగా వ్యాపిస్తోందని ఇంగ్లాండ్‌లోని హెల్త్ అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం దీనికి సంబంధించి దేశంలో దాదాపు 14.6శాతం కేసులు ఉన్నాయని వెల్లడించింది. ఈ మహమ్మారికి సంబంధించి, ఇప్పటి వరకు గుర్తించిన ఏడు కొత్త వేరియంట్‌లలో ఇది ఒకటని యూకే ఆరోగ్య అధికారులు పేర్కొన్నారు. ఈ వారంలో ఆ కొత్త వేరియంట్‌కి సంబంధించి సుమారు నాలుగు వేల కేసులొచ్చాయని చెప్పారు. ఈ కేసులు పెరుగుతున్న నేపథ్యంలోనే ఈ కొత్త వేరియంట్‌కి జులై 31 ఎరిస్ అనే పేరుతో వేరియంట్‌గా వర్గీకరించారు. తొలిసారిగా జులై 3, 2023న దీని తాలుకా కేసులను గుర్తించారు. అది కాస్త నెమ్మదిగా పెరగడంతో ఆరోగ్య అధికారులు తీవ్ర భయాందోళనలు వ్యక్తంచేశారు. ముఖ్యంగా వృద్ధులు ఆసుపత్రిలో చేరే రేటు పెరుగుతున్నట్లు తెలిపారు. మొత్తంగా చూస్తే ఆసుపత్రిలో చేరే పరిస్థితులు తక్కువగానే ఉన్నాయని, అలాగే ఐసియూలో అడ్మిట్ అవుతున్న కేసులు పెద్దగా పెరగలేదని యూకే హెల్త్ సెక్యూరిటీ ఏజెన్సీ (యుకేహెచ్ఎస్ఎ) పేర్కొంది. ఏదిఏమైనా ఈ మహమ్మారి కేసులు పెరగక ముందే జాగ్రత్తలు తీసుకోవడం మంచిదన్నారు. ఇయూకే హెల్త్ సెక్యూరిటీ ఏజెన్సీ హెడ్ డాక్టర్ మేరీ రామ్‌సే ప్రజలంతా ఈ వైరస్‌ల బారినపడకుండా ఉండేందుకు క్రమం తప్పకుండా చేతులు కడుక్కోవాలని, అలానే శ్వాసకోశ సం బంధ సమస్యలు ఉన్నవారికి దూరంగా ఉండాలని సూచించారు. ఇదిలా ఉండగా, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ కూడా ఈ కొత్త వేరియంట్ కేసులను ట్రాక్ చేయడం ప్రారంభించింది. ఈ మేరకు డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ మాట్లాడుతూ, ప్రజలంతా ముందస్తు జాగ్రత్తగా వ్యాక్సిన్‌లు, సంరక్షణ పద్ధతులను అవలంబించాలని సూచించారు. అలాగే అన్ని దేశాలు అప్రమత్తంగా ఉండడమే కాకుండా తమ రక్షణను వదులుకోవద్దని చెప్పారు.

# 12న పాకిస్థాన్ నేషనల్ అసెంబ్లీ రద్దు

## ఎన్నికలప్రక్రియ వేగవంతం: ప్రధాని షెహబాజ్ షరీఫ్



**ఇస్లామాబాద్, ఆగస్టు 5:** పాకిస్థాన్‌నేషనల్ అసెంబ్లీని ఈనెల 9వ తేదీ రద్దుచేస్తున్నట్లు ఆదేశ ప్రధానమంత్రి షెహబాజ్‌షరీఫ్ ప్రకటించారు. పార్లమెంటరీ నాయకులతో జరిగిన విందు సమావేశంలోనే ఈనిర్ణయం తీసుకున్నారు. దేశంలోని రాజకీయ పరిస్థితి రోజురోజుకూ దిగజారుతున్నందున పరిస్థితులను చక్కబరిచే ప్రణాళికలు మరింత కట్టుదిట్టంగా అమలుచేయాలని నిర్ణయించారు. ఈవిందు సమావేశంలోనే ప్రధాని షెహబాజ్ వివిధ నాయకులు, తన మిత్ర పార్టీలనుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధులనుంచి అభిప్రాయలను కూడా సేకరించారు. అంతేకాకుండా రద్దు అయిన పక్షంలో కేర్‌టేకర్‌ప్రధానిగా చేసుకోవాల్సిన ఏర్పాట్లు, చేపట్టాల్సిన కార్యాచరణపైనా అందరితోనూ చర్చలు జరిపారు. 9వ తేదీ షరీఫ్ రాష్ట్రపతికి నేషనల్ అసెంబ్లీని రద్దుచేయాలని సిఫాంసులు పంపిస్తారు. రాజ్యాంగంలో ఉన్న అంశాల ఆధారంగా ఈ సిఫారసులకు 48 గంటల్లోపు సంతకం చేయాల్సి ఉంటుంది. రాష్ట్రపతి సంతకం అయిన వెంటనే జాతీయ అసెంబ్లీ రద్దవుతుంది. ఏకారణంచేతనయినా అధ్యక్షుడు సంతకం చేయకపోతే అసెంబ్లీ కూడా ఆటోమేటిక్‌గా రద్దవుతుందని రాజ్యాంగ నిపుణులు వెల్లడించారు. తమ హయాంలో ఐఎంఎఫ్‌తో బెయిలౌట్ ప్యాకేజికోసం జరిగిన చర్చలు విజయవంతం అయ్యాయని, ఆర్థిక సుస్థిరతకు బాటలువేసి దేశప్రగతికి చర్యలుచేపట్టినట్లు షెహబాజ్ ఈ సమావేశంలో పేర్కొన్నారు. కొత్తజనాభా లెక్కల్లో కరాచి జనాభాను తక్కువ లెక్కించారన్న ఆరోపణలు కూడా వచ్చాయి. కరాచిలో ఇందుకు సంబంధించి నాయకులతో సమావేశం నిర్వహించామని, అందరి సలహాలు సూచనలు తీసుకున్నాకే జనాభా నివేదిక వెల్లడి అవుతుందన్నారు. ప్రస్తుత జాతీయ అసెంబ్లీ కాలపరిమితి ఈనెల 12తో ముగుస్తుందని, అందువల్లనే 9వతేదీనే రద్దుచేయాలని సిఫారసు చేస్తున్నట్లువివరించారు. ప్రతిపక్షనేతతో సంప్రదించిన తర్వాత ఆపద్ధర్మ ప్రధాని పేరును సిఫారసు చేస్తామని చెప్పారు.

# ఇథియోపియాలో ఎమర్జెన్సీ ప్రకటించిన ప్రభుత్వం..

**అడిస్ అబాబా, ఆగస్టు 5:** ఇథియోపియాలో ఆ దేశ ప్రభుత్వం ఎమర్జెన్సీని ప్రకటించింది. గత కొంతకాలంగా ఉత్తర అమ్హారా ప్రాంతంలో ఫెడరల్ భద్రతా దళాలకు స్థానిక మిలీషియాలకు మధ్య ఘర్షణలు జరుగుతున్నాయి. ఇదే వారంలో ఇథియోపియన్ నేషనల్ డిఫెన్స్ ఫోర్స్, ఫానో మిలీషియా గ్రూప్ మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణలు జరిగినట్లు తెలిపింది. పొరుగున ఉన్న టైగ్రేప్రాంతంలో రెండుసంవత్సరాల పాటు జరిగిన అంతర్యుద్ధం కారణంగానే ఈ ఘర్షణలు చెలరేగినట్లు చెబుతోంది ఇథియోపియా ప్రభుత్వం. సాధారణ న్యాయ వ్యవస్థ ఆధారంగా ఈ దారుణాలను నియంత్రించడం కష్టతరంగా మారినందుకే అత్యవసర పరిస్థితిని ప్రకటించాల్సిన అవసరం ఏర్పడిందని ప్రధాన మంత్రి అబీ అహ్మద్ కార్యాలయం ఒకప్రకటనలో తెలిపింది. మొదటగా ప్రభుత్వం తరపున ఆర్డర్‌ను తిరిగి అమలుచేయాల్సిందిగా ఫెడరల్ అధికారుల సాయంకోరామని అయినా ఘర్షణలను నియంత్రించడం కష్టతరం కావడంతో ప్రత్యామ్నాయంలేని పరిస్థితుల్లో ఎమర్జెన్సీని ప్రకటించాల్సి వచ్చిందని పిఎం అబీఅహ్మద్ కార్యాలయం ప్రకటించింది.

# మణిపూర్‌లో ఆగని హింస..

## అర్ధరాత్రి గ్రామంలోకి చొరబడి దుండగుల కాల్పులు, ముగ్గురు మృతి



**ఇంఫాల్, ఆగస్టు 5:** జాతుల మధ్య వైరంతో అట్టుడుకుతోన్న ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో హింసాత్మక ఘర్షణలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా బిష్ణుపూర్ జిల్లాలో దుండగులు జరిపిన కాల్పుల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. దీంతో శుక్రవారం అర్ధరాత్రి నుంచి మళ్లీ హింస చెలరేగింది. మృతి చెందిన వారు క్వాక్టా ప్రాంతంలోని మైతేయి వర్గానికి చెందిన వారిని తెలుస్తోంది. శుక్రవారం అర్ధరాత్రి వీరు తమ ఇళ్లకు కాపాలా కాస్తుండగా గుర్తుతెలియని దుండగులు వీరిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో తండ్రీకుమారుడితో పాటు మరో వ్యక్తి మరణించారు. నిందితులను మిలిటెంట్లుగా అనుమానిస్తున్నారరు. కేంద్ర భద్రతా దళాల బఫర్‌జోన్‌ను దాటుకుని దుండగులు గ్రామంలోకి చొరబడి కాల్పులు జరపడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనతో క్వాక్టాలో మళ్లీ ఉద్రిక్తతలు మొదలయ్యాయి. ఈ ఘటన జరిగిన కాసేపటికే ఈ ప్రాంతంలో కుకీ వర్గానికి చెందిన ఇళ్లకు ఆందోళనకారులు నిప్పంటించారు. వెంటనే రంగంలోకి దిగిన భద్రతా సిబ్బంది వారిని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. దీంతో భీకర కాల్పులు చోటు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. క్వాక్టా ప్రాంతంలో భద్రతా బలగాలు, ఆందోళనకారుల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయని అధికారిక వర్గాల సమాచారం. ఈ కాల్పుల్లో మణిపూర్ కమాండో ఒకరు గాయపడినట్లు తెలుస్తోంది. దీంతో ఆయనను ఆసుపత్రికి తరలించారు. అటు పారామిలిటరీ బలగాలు భారీగా మోహరించాయి. ప్రస్తుతం బిష్ణుపూర్‌లో పరిస్థితులు క్లిష్టంగానే ఉన్నాయని అధికారిక వర్గాలు పేర్కొంటున్నాయి.


# పదేళ్ల బాలికపై స్కూలు ప్రిన్సిపల్ అత్యాచారం

**బెంగళూరు, ఆగస్టు 5:** రాయడం, చదవడం అంతగా రాని ఒక పదేళ్ల బాలికపై ప్రైవేటు స్కూలు ప్రిన్సిపాల్ అత్యాచారం చేసినట్లు బెంగళూరు పోలీసులు తెలిపారు. ఈమేరకు ప్రిన్సిపాల్‌ను పోక్సో చట్టం కింద అరెస్టుచేసినట్లు వెల్లడించారు. స్కూలు ప్రాంగణంలోనే ఈ పదేళ్ల బాలికకు చదువుపేరుతో మాయమాటలు చెప్పి పక్కనే ఉన్న ఇంటికి తీసుకెళ్లి లైంగింకగా లోబరుచుకున్నట్లు పోలీసులకు ఫిర్యాదు వచ్చింది. వాస్తవానికి ఆబాలిక డిస్లెక్సియా అంటే రాయ డం, చదవడంలో అంత నేర్పరితనంలేని రుగ్మతతో బాధపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఉదయం 11నుంచి ఒంటిగంట మధ్యలో ఈ సంఘటన జరిగిందని, ఇంటికి వచ్చిన వెంటనే సాయంత్రం నాలుగుగంటలకు ఆమె తల్లి బాలిక ప్రైవేటు భాగాలనుంచి రక్తం వస్తుండటం గుర్తించి బెలినస్ ఛాంపియన్ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్సలుచేయించింది. ఆసుపత్రి వైద్యులు అత్యాచారం జరిగినట్లు గుర్తించి వర్తూరుపోలీసులకు రాత్రి ఏడుగంటలకు సమాచారం ఇచ్చారని వెంటనే నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. స్కూలు పక్కనే ఉన్న తన ఇంటికి బాలికను తీసుకవెళ్లి లైంగిక దాడిచేసాడని, సంఘటన ప్రాంతంలోనే బాలిక నిందితుడిని గుర్తించిందని పోలీసులు తెలిపారు. గడచిన పదేళ్లుగా నిందితుడు ఇదేప్రాంతంలో స్కూలు నడుపుతున్నాడని, తన భార్యతో కలిసి 23 ఏళ్లుగా అక్కడే ఉంటున్నట్లు తెలిపారు. ఆతనికి ముగ్గురు కుమార్తెలు కాగా అందరూ అమెరికాలో స్థిరపడ్డారని పోలీసులు తెలుసుకున్నారు.

# సకాలంలో ఆక్సిజన్ అందక ముగ్గురు నవజాత శిశువులు మృతి

## నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో సంఘటన

### ఆక్సిజన్ పెట్టకపోవడం వల్లనే మృతి: తల్లి ఆవేదన



మృతిచెందిన శిశువు తల్లి ఆవేదన దృశ్యం

**నంద్యాల, ఆగస్టు 5, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా సర్వజన ప్రభుత్వాసుపత్రిలో శనివారం కొంత సమయం రోజుల్లోనే ముగ్గురు నవజాత శిశువులు మృతిచెందడం కలకలం రేగింది. అయితే ఆక్సిజన్ పెట్టకపోవడం వల్లే తమ పాప మృతిచెందినది తల్లి లక్ష్మీదేవి ఆవేదన వ్యక్తం చేసింది.అయితే సీరియస్ కండిషన్లో ఉన్న శిశువులను ఆసుపత్రికి తీసుకువచ్చారని తాము ఎన్ని ప్రయత్నాలుచేసినా నవజాత శిశువులను కాపాడలేకపోయామని ఇందులో తమ తప్పిమిలేదని సూపరింటెండెంట్ ప్రసాదరావు తెలిపారు. దీంతో ఈసంఘటనపై ప్రజాసంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్లితే బనగానపల్లె గోరుమానుకొండ గ్రామానికి చెందిన శ్రావణి, గోపి దంపతులకు రెండు రోజుల క్రితం ఇద్దరు కవల పిల్లలను అక్కడే ప్రభుత్వాసుపత్రిలో జన్మించారు. కాగ ఈ కవల పిల్లలకు సీరియస్గా ఉండడంతో బనగానపల్లె ప్రభుత్వాసుపత్రి సిబ్బంది మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆసుపత్రి అయిన నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. ఈక్రమంలో ఇక్కడి వైద్యులు వైద్యసేవలు చేసినప్పటికి ఒకపాప మృతిచెందగా మరో పాప కండిషన్ సీరియస్గానే ఉంది. రెండు రోజుల క్రితం నంద్యాల పట్టణానికి చెందిన లక్ష్మీదేవి అనే మహిళ రెండు రోజుల క్రితం మాత శిశు కేంద్రంలో ఒకపాపకు జన్మనిచ్చారు. అయితే పుట్టిన చిన్నారి ఆరోగ్యపరిస్థితి సీరియస్గా ఉంది. ఈక్రమంలో పాప కోలుకోలేక మృతిచెందింది. వైద్యసిబ్బంది తమ పాపకు అవసరమైనా ఆక్సిజన్ పెట్టకపోవడంతోనే ఈపరిస్థితి ఏర్పడిందని తల్లి లక్ష్మీదేవి మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేసింది. అంతేకాక విజయభాను అనే మహిళ కూడ నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో అడ్మిట్టైన ప్రసవించారు. అయితే పుట్టిన ఈశిశువు కూడ మృతిచెందింది. ఈవిధంగా ఒకేరోజు ముగ్గురు తల్లులకు గర్భశోకం మిగలడంతో పలువురు ఆందోళన చెందుతున్నారు. ఈవిషయంపై నంద్యాల సూపరింటెండెంట్ ప్రసాద్రావు మాట్లాడుతూ తక్కువ బరువుతో, గుండె సక్రమంగా లేకపోవడంతో పాటు వివిధ కారణాలతో ఈ శిశువులు మృతిచెందారని తెలిపారు.

# ఏసిబి వలలో వీఆర్ఓ



**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** పూర్వీకుల నుండి వారసత్వంగా సంక్రమించిన భూమిని ఆన్లైన్ చేయడానికి లంచం తీసుకుంటూ ఏసిబి అధికారుల వలలో చిక్కుకున్న ఓ వీఆర్వో ఉదంతం ఇది. ప్రకాశం జిల్లా రాచర్ల మండలం డి.గురువాయపల్లె రెవెన్యూ పరిధికి వీఆర్వో వ్యవహరిస్తున్న పిక్కిలి వెంకటేశ్వర్లు గడచిన కొన్ని నెలలుగా సత్యవోలు గ్రామానికి చెందిన గజ్జ శంకరయ్య అనే వ్యక్తిని పీడించడం ద్వారా అతని ఆగ్రహానికి గురై ఏసిబి వలలో చిక్కుకున్నారు. గజ్జ శంకరయ్యకు పూర్వీకుల నుండి 68 సెంట్లు భూమి తన తాతయ్య రామయ్యకు సంబంధించి 2.01 ఎకరాలు మొత్తం 2.69 ఎకరాల భూమిని ఆన్లైన్ చేయమని కోరుతూ వచ్చాడు. తనకు రూ.25 వేలు ఇస్తే ఆన్లైన్ చేయగలనని చెప్పడంతో స్థానికంగా లేనటువంటి శంకరయ్య తన నిస్సాహయతను వ్యక్తం చేస్తూ అంత పెద్ద మొత్తంలో ఇవ్వలేనని రూ.15 వేలు ఇవ్వగలనని ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఆ మేరకు మూడు దఫాలుగా రూ.10 వేలు వీఆర్వో పిక్కిలి వెంకటేశ్వర్లుకు సమర్పించాడు. అయినప్పటికీ తన పని కాకపోవడంతో పదేపదే వీఆర్వో చుట్టూ తిరిగాడు. మిగిలిన రూ.5 వేలు ఇస్తేనే పని పూర్తి అవుతుందని ఒక నెల క్రితం బాధితునికి చెప్పాడు. దీంతో ఈ నెల 3వ తేదీన ఏసిబి అధికారులను ఆశ్రయించాడు. 5వ తేదీన మిగిలిన సొమ్మును ఇస్తానని పిక్కిలి వెంకటేశ్వర్లుకు చెప్పి ఆ మేరకు 5వ తేదీ శనివారం రూ.5 వేలు పిక్కిలి వెంకటేశ్వర్లుకు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఇస్తుండగా అప్పటి దాకా ఉంగోలు ధరించి కాపు కాసిన ఏసిబి అధికారులు దాడి చేసి రెడ్ హ్యాండెడ్గా వీఆర్వోను పట్టుకున్నారు. ఏసిబి డిఎస్పి డి.శ్రీనివాసరావు, సి.ఐలు పి.వి శ్రీనివాస్, ఎస్ఎస్ఎస్ అవర్ద, సిహెచ్ శేషు, ఎస్ఐలు జీవీఎన్ ప్రసాద్, షేక్ షఫీక్ సిబ్బంది ఈ దాడిలో పాల్గొన్నారు. మధ్యాహ్నం నుండి సాయంత్రం దాకా ఎం.ఆర్.వో కార్యాలయంలోనే ఉన్న ఏసిబి అధికారులు తహశీల్దార్, సిబ్బందిని విచారించారు. దాంతో పాటు కార్యాలయంలోని ఆన్లైన్ రికార్డులను పరిశీలించారు. బాధితుడు గజ్జ శంకరయ్య తాలుకూ దస్తావేజులను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు వీఆర్వో వెంకటేశ్వర్లును అదుపులోకి తీసుకున్నారు. ఆదివారం నాడు నెల్లూరు ఏసిబి కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరుపరచనున్నట్లు తెలిపారు.





# గంజాయి స్మగ్లర్ల తెలివితేటలకు హేట్సాఫ్

**శృంగవరపుకోట, ఆగస్టు 5 ప్రభాతవార్త :** గంజాయి స్మగ్లర్లు గంజాయని ఎన్ని విధాలుగైనా తరలించక మానరు. ఒకపక్క పోలీసులకు పట్టుబడుతున్నా గంజాయి అక్రమ రవాణా మాత్రం ఆగడం లేదు. శనివారం సాయంత్రం బొడ్డవర ప్రాంతంలో పోలీసులు చెక్పోస్టు వద్ద ఓ బోలోరా వాహనంలో సుమారు 290 కేజీలు గంజాయి పట్టుబడింది. అయితే పట్టుబడిన గంజాయి అరుకు ప్రాంతం నుంచి బొలోరో వాహనంలోకి ఎస్.కోట వైపు తరలిస్తుండగా అనంతగిరి మండలం పోలీసులు టాస్క్ఫోర్స్ కు సమాచారం అందడంతో బలోరో వాహనాన్ని చేజింగ్ చేసి బొడ్డవర పోలీసు చెక్పోస్టు వద్ద గంజాయి వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారు. అయితే బోలోరో వాహనంలో ప్లవుడ్ ప్లేటుటులలో గంజాయి ప్యాకెట్లను అమర్చి దర్జగా అక్రమ రవానా సాగుతుండగా వచ్చిన సమాచారం మేరకు పట్టుకున్నారు. గంజాయి అక్రమ రవాణాకు సంబంధించి ముగ్గురు వ్యక్తులను అనంతగిరి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మొత్తం మీద కనీవినీ రీతిలో గంజాయి అక్రమంగా తరలిస్తుండటం విశేషం.

# రాష్ట్రానికి వరం..పోలవరం: ప్రతిపక్ష నేత చంద్రబాబు








మీడియా ప్రజంటేషన్లో మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు, మల్లె మడుగు రిజర్వాయర్ వద్ద చంద్రబాబు

**రేణిగుంట, ఆగస్టు 5 ప్రభాతవార్త:** పోలవరం రాష్ట్రానికి వరమని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు అన్నారు. రేణిగుంట పాత చెక్పోస్టు సమీపంలోని ఓ ప్రైవేటు హోటల్లో శనివారం చంద్రబాబు సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధబేరి ప్రజంటేషన్ విలేకరులతో నిర్వహించారు. అందులో భాగంగా సాగునీటి ప్రాజెక్టుల దుస్థితిని వివరించారు. గత తెలుగుదేశం పాలనలో జరిగిన అభివృద్ధితో పాటు ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యాన్ని తెలియజేశారు. ప్రతి అంశాన్ని బిగ్ స్క్రీన్ డిస్ప్లే,ద్వారా వివరించారు. పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి వరమన్నారు. పోలవరాన్ని ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. నదులు అనుసంధానం చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. రాష్ట్రంలో ఐదు పెద్ద నదులు,దాదాపు 69 చిన్న నదులు, ఉప నదులు, వాగులు, వంకలు ఉన్నాయ న్నారు. వీటిని అనుసంధానం చేస్తే నీటి సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందన్నారు. గోదావరి నది నీరు ప్రతి సంవత్సరం 2000 టీఎంసీల సముద్రంలో కలుస్తుందన్నారు. ఆ నీటిని సక్రమంగా వాడుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. గోదావరి నీటిని రాయలసీమకు తీసుకురావడమే తన జీవితాశయమని ఈసందర్భంగా గుర్తుచేశారు. రాయలసీమకు తెలుగుగంగ కాలువ ద్వారా తొలిసారి నీరు ఇచ్చిన ఘనత ఎన్టీఆర్కు దక్కుతుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు తీరని అన్యాయం చేస్తుందన్నారు. రాయలసీమకు నీటిసమస్యను తీర్చడానికి సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధబేరి కార్యక్రమాన్ని చేస్తుంటే వైసీపీ నేతలు రణభేరి ప్రకటించి తమ రక్తాన్ని పారించే పరిస్థితికి వచ్చారన్నారు. వైసీపీదౌర్జన్యం పరాకాష్టకు చేరడంవల్లే ప్రజా చైతన్యం వచ్చిందన్నారు. దౌర్జన్య కాండలో పోలీసులు సమిధలు కావద్దని హితవు పలికారు. ఐదు సంవత్సరాల్లో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందన్నారు. అందు కోసం ప్రజా చైతన్య తీసుకురాడం ప్రతిపక్ష నేతగా తన బాధ్యత అన్నారు. 90 శాతం నీటి ప్రాజెక్టు పనులను టీడీపీ ప్రభుత్వం పూర్తి చేసిందన్నారు. మిగిలిన 10 శాతం పనులను వైసీపీ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిం దన్నారు. తమ ప్రభుత్వంలో మొత్తం బడ్జెట్లో సాగునీటి కోసం 9.63 శాతం కేటాయించామని, ప్రస్తుత ప్రభుత్వం 2.35 శాతం కేటాయించడాన్ని తప్పు పట్టారు. ఆ తరువాత చంద్రబాబు పార్టీ నేతలతో కలసి కరకంబాడి మండలంబాలాజీ రిజర్వాయర్ను పరిశీలించారు. నిర్వాసి తులు, రైతుల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఆపై రేణిగుంట పాత చెక్పోస్టు సమీపంలోని హోటల్కు చేరుకుని భోజనాధి కార్యక్రమాలు పూర్తి చేసుకుని శ్రీకాళహస్తి బయలుదేరి వెళ్లారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టడంతో రేణిగుంట మండలంలో చంద్రబాబు పర్యటన ప్రశాంతంగా జరిగింది. కార్యక్రమాల్లో మాజీ మంత్రి అమరనాథ్రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి బొజ్జలసుధీర్రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సుగుణమ్మ, ఎస్.వి.నాయుడు, పులివర్తినాని, జిల్లానాయకులు నరసింహయాదవ్, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి రెడ్డివారి గురువారెడ్డి, శ్రీధర్వర్మ, నల్లారి కిషోర్ కుమార్రెడ్డి, స్థానిక నేతలు ముని చంద్రారెడ్డి, చెర్లోపల్లి సుబ్రహ్మణ్యంరెడ్డి,చిన్నారెడ్డి, మహబూబ్ బాషా, వెంకటేష్ చౌదరి, కొరియర్ రవి, నెల్లూరు సుబ్రహ్మణ్యం, అడ్వకేట్ ఉదయభాస్కర్, గజేంద్రరెడ్డి పాల్గొన్నారు.

# 175వ రోజుకు చేరిన లోకేష్ 'యువగళం' పాదయాత్ర

## సమస్యలపై వినతిపత్రం అందించిన ప్రజానీకం



లోకేష్కు వినతిపత్రం అందజేస్తున్న ప్రజానీకం

**వినుకొండ,ఆగస్టు5,ప్రభాతవార్త:** నాలుగేళ్ళ జగన్ పాలనలో దగా పడ్డాం, ఎన్నికల ముందు చెప్పింది ఒకటి అధికారంలోకి వచ్చాక చేసేది మరొకటి జగన్ను నమ్మి మోసపోయాం మీరైనా మమ్మల్నీ ఆదుకోండయ్యా అంటూ వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు వారి బాధను లోకేష్ ముందు వ్యక్తం చేస్తున్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు ప్రజలు నీరాజనం పడుతున్నారు. 175వ రోజు వినుకొండ నియోజకవర్గం ఈపూరు మండలంలో పాదయాత్ర కొనసాగింది. ప్రతి గ్రామంలో ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి లోకేష్ను కలిసి వారి సమస్యలు తెలియజేశారు. గ్రామాల్లో తాగునీటి సమస్య అధికంగా ఉందని చెప్పారు. అర్హత ఉన్నా సంక్షేమ పథకాలు అందడం లేదని మొరపెట్టుకున్నారు. అలాగే బొమ్మరాజుపల్లి గ్రామంవద్ద సుగాలీలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుగాలీ నాయకులు, ప్రజలు పలు సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. పిల్లలు చదువుకునేందుకు స్కూళ్ళ లేవు, తాగేందుకు తాగునీరు లేవు, రోడ్లు సరిగా లేవు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేవు అని చెప్పొకొచ్చారు. నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగి ఇబ్బందులు పడుతున్నారు. గిరిజనుల భూములను ధౌర్జన్యంగా అధికార పార్టీ నాయకులు లాక్కుంటున్నారు. వారిపై చర్యలు తీసుకోవడం లేదు. తండాల్లో తీవ్రంగా అనారోగ్య సమస్యలు ఉన్నాయి దగ్గర్లో హెల్త్ క్లినిక్ కూడా లేవు. ఉండటానికి ఇళ్ళు లేవు, మరుగుదొడ్లు లేవు, తాగు, సాగు నీరు అందడం లేదంటూ చెప్పారు. లోకేష్ మాట్లాడుతూ జగన్ దుర్మార్గ పాలనలో సుగాలీలకు తీవ్రంగా అన్యాయం జరిగిందన్నారు. తాగేందుకు గుక్కెడు నీళ్ళు కూడా దొరకడం లేదన్నారు. పంచాయితీ నిధులు అన్ని బొక్కేస్తున్నారన్నారు. గిరిజనుల అభివృద్ధికి కృషి చేసిన పార్టీ తెలుగుదేశం అన్నారు. చంద్రబాబు హయాంలో తండాల రూపురేఖలు మార్చామన్నారు. వాటర్గ్రిడ్ పథకం ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా నీరు అందించాం. గిరిజన విద్యార్థులకు ఫీజురియంబర్స్ మెంట్ అమలు చేశాం. ఉద్యోగాలు భర్తీ చేశాం ఉపాధి కల్పించాం జగన్ వచ్చి అన్ని నాశనం చేశాడు మళ్ళీ తెదేపా అధికారంలోకి వస్తుంది గిరిజన సమస్యలన్నింటిని పరిష్కరిస్తాం అని భరోసా ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే జీ.వీ మాట్లాడుతూ తెదేపా హయాంలో గిరిజన తండాలు సర్వతోముఖాభివృద్ధి చెందాం. పంచాయితీరాజ్ మంత్రిగా లోకేష్ తండాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించారని జగన్ గిరిజనులను మోసం చేశారన్నారు.

# నీచరాజకీయాలు చంద్రబాబుకు అలవాటే

## మంత్రి పెద్దిరెడ్డి ఘాటు విమర్శలు



**అనంతపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త బ్యూరో:** ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడుకు నీచ రాజకీయాలు తొలి నుంచి అలవాటేనని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఘాటుగా విమర్శించారు. చిత్తూరు జిల్లా పుంగనూరులో జరిగిన ఘటనకు ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు ప్రధాన కారణమని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆరోపించారు. అనంతపురంజిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కళ్యాణదుర్గం, గుంతకల్లు నియోజకవర్గాల సమీక్ష సమావేశాన్ని శనివారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి ఉషాశ్రీ చరణ్, జిల్లా కలెక్టర్ గౌతమి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్యేలు, ఎంపి, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గ సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తు న్నామన్నారు. ఇప్పటికే మూడు నియోజకవర్గాల సమీక్షలు పూర్త అయ్యాయని, రానున్న రోజుల్లో మిగిలిన నియోజకవర్గాలు సమీక్షలు పూర్తి చేస్తామన్నారు. ప్రధానంగా పెండింగ్ పనులు సత్వరమే పూర్తి చేయడమే కాకుండా నియోజకవర్గ పరిధిలోని సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే లక్ష్యంగా సమావేశాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పాలన కొనసాగిస్తే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రజా మన్ననలు చూరగొంటు న్నారన్నారు. రాష్ట్రంలో రాజకీయంగా ఇక పోటీ పడలేమని భావించిన చంద్రబాబు నాయుడు పుంగనూరు ఘటనకు తెరలేపారన్నారు. ఇలాంటి నీచ రాజకీయాలు చంద్రబాబుకు అలవాటేనని విమర్శించారు. కాలేజీ రోజుల నుంచి చంద్రబాబు నాయుడుకు నేనే టార్గెట్ అని ఆరోపించారు. మా ప్రాంతంలో 3 ప్రాజెక్టుల నిర్మాణాలు చేపడుతుంటే తనకు మంచి పేరు వస్తుందన్న బాధతో కేసులు వేయిస్తూ ఆ నిర్మాణాలు ఆపివేయించారని విమర్శించారు. హంద్రీనీవా పనులు చేసేది ఎన్సిపి కంపెనీ అని అది కూడా నాపైనే వేసి నింద మోపాలని చూస్తున్నారన్నారు. రాష్ట్ర గవర్నర్ను కలిసిన టీడీపీ నేతలు ఏ మని ఫిర్యాదు చేశారని, టీడీపీ వారు పోలీసులను కొట్టామని ఫిర్యాదు చేశారని ఎద్దేవా చేశారు. పుంగనూరులో బైపాస్లో వెళ్తామని పోలీసులకు రోడ్మ్యాప్ ఇచ్చిన టీడీపీ నేతలు ఉన్నఫలంగా పుంగనూరు టౌన్లోకి వెళ్లాలని చూశారన్నారు. ఉన్నట్టుండి రూటు మారితే చంద్రబాబునా యుడుకి ఏమైనా జరుగుతుందన్న భయంతో పోలీసులు అనుమతించ లేదన్నారు. అయితే టీడీపీ కార్యకర్తలను చంద్రబాబు రెచ్చగొట్టి పోలీసులపై దాడికి ప్రేరేపించారని ఆరోపించారు. కాన్వాయ్లో వచ్చే టప్పుడు తుపాకులు, రాళ్లు తెచ్చుకు న్నారని పేర్కొన్నారు. చంద్రబాబు వైఖరిని దిగజారుడు రాజకీయాన్ని రాష్ట్ర ప్రజ లంతా చూస్తున్నారని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం, గుంతకల్లు నియోజకవర్గంలోని రైతులకు డ్రిప్ పరికరాలను పంపిణీ చేశారు. సమావేశంలో పలువురు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో ట్రాఫిక్ పోలీస్స్టేషన్ భవనం ప్రారంభం





జగ్గయ్యపేటలో ట్రాఫిక్ పోలీస్స్టేషన్ భవన ప్రారంభోత్సవంలో విజయవాడ నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా,ఎంఎల్ఏ సామినేని ఉదయభాను.

**జగ్గయ్యపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్లో జిల్లాల విభజనలో విజయవాడ పోలీస్ కమిషనరేట్ పరిధిలోకి వచ్చిన ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలో ఏర్పాటుచేసిన ట్రాఫిక్ పోలీస్టేషన్ భవనాన్ని శనివారం విజయవాడ నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా, ప్రభుత్వవిప్-ఎంఎల్ఏ సామినేని ఉదయభాను ప్రారంభించారు. జిల్లాల విభజనలో జగ్గయ్యపేట, మైలవరం, తిరువూరు, నందిగామ సర్కిల్ ప్రాంతాలు విజయవాడ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మిళితమయ్యాయి. జగ్గయ్యపేట పట్టణ జనాభా దాదాపు 60 వేలకు చేరుకోగా, చుట్టుప్రక్కలగల గ్రామాల నుండి నిత్యం వేలాదిమంది జగ్గయ్యపేట పట్టణానికి జీవనోపాధులు, వ్యాపారాల నిమిత్తం విచ్చేస్తుండగా పట్టణంలో ట్రాఫిక్ సమస్య పెరిగిపోంది. ఈనేపథ్యంలో ఇటీవల పట్టణంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి మహిళల కబడ్డీ పోటీల ప్రారంభోత్సవానికి విచ్చేసిన హోం మంత్రి తానేటి వనితకు ప్రభుత్వవిప్-ఎంఎల్ఏ సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పట్టణంలో ట్రాఫిక్ పోలీస్స్టేషన్ ఏర్పాటుచేయాలని వినతిపత్రం అందజేశారు. తదనంతరం ప్రభుత్వవిప్ ఉదయభాను ఉన్నతాధికారులను కోరగా వెంటనే ట్రాఫిక్ పోలీస్స్టేషన్కు అనుమతి ఇవ్వటంతోపాటు పది మంది పోలీస్సిబ్బందిని ఏర్పాటుచేశారు. ఈక్రమంలో శనివారం పాత ఎన్ఎస్పి కాలనీలో ఖాళీగావున్న భవనంలో ట్రాఫిక్ పోలీస్స్టేషన్ నిర్వహణకు విప్ ఉదయభాను సూచించిన వెంటనే పోలీస్శాఖ అధికారులు తగిన ఏర్పాట్లుచేశారు. ఈప్రాంతంలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతుండటతో రాష్ట్ర డిజిపికి, ఎంఎల్ఏ సామినేని ఉదయభానుతో నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా చర్చించి తక్కువ వ్యవధిలోనే ఈపోలీస్స్టేషన్ను మంజూరు చేయించారు. ప్రజలకు మెరుగైన పోలీస్సేవలు అందించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకుంటున్నామని, ఎంఎల్ఏ ఉదయభాను సహకారంతో ఇక్కడ ట్రాఫిక్ పోలీస్స్టేషన్ను ఏర్పాటుచేసుకున్నామని కమిషనర్ కాంతి రాణా టాటా అన్నారు. ప్రభుత్వవిప్ ఉదయభాను మాట్లాడుతూ తాను అభ్యర్థించిన వెంటనే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి ఈ పోలీస్స్టేషన్ను ఏర్పాటుచేయటం తనకు సంతోషం కలిగిస్తుందన్నారు. తమకు సిబ్బంది లోటు లేకుండా ఖాళీగావున్న పోస్టులను భర్తీచేయటంతోపాటు, సిబ్బంది సంఖ్య కూడా పెంచటం వలన శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుశాఖకు వెసుబాటుగా ఉంటుందని సూచించారు. కాగా ట్రాఫిక్ పోలీస్స్టేషన్ ఎస్ఐ శ్రీనివాసరావును తమ సమక్షంలోనే ఎస్హెచ్ఓ కుర్చీలో కమిషనర్ కాంతి రాణా టాటా కూర్చొబెట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్చైర్మన్ తుమ్మల ప్రభాకర్, యార్డు చైర్మన్ ముత్తినేని విజయశేఖర్, డిసిపి వేజెండ్ల అజిత, ట్రాఫిక్ ఏడిసిపిడి ప్రసాదు, నందిగామ ఏసిపి కె జనార్ధననాయుడు, స్థానిక సిఐ ఎం జానకిరామ్, సిఐలు జెఆర్కె హనీఫ్, ఐ నాగేంద్రకుమార్, ఎస్ఐలు బివి రామారావు, అభిమన్యు, చిల్లకల్లు ఎస్ఐ కృష్ణబాబు, ట్రాఫిక్ ఏఎస్ఐ శంకర్, మున్సిపల్ వైసిపి కౌన్సిలర్లు వట్టెం మనోహర్, గింజుపల్లి వెంకట్రామయ్య, పందుల రోశయ్య, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలు లేకపోతే రాష్ట్రం బాగుపడదు: టీడీపీ ఎంపీ కేశినేని నాని

## చంద్రబాబుపై జరిగిన దాడిని ప్రధాని దృష్టికి తీసుకుని వెళ్తాం



**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో శాంతి భద్రతలు లేకపోతే రాష్ట్రం బాగుపడదని విజయవాడ టీడీపీ పార్లమెంటు సభ్యుడు కేశినేని శ్రీనివాస్(నాని) వ్యాఖ్యానించారు. రైతులకు రాయితీపై మూడో విడుత ట్రాక్టర్లును పంపిణీ చేసారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ సంక్షేమం ఏమీ జరిగిందనేది తరువాత విషయం అన్నారు. శాంతి భద్రతల విషయంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం విఫలమైందన్నారు. 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబుపై దాడి ఏమిటన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలపై తమ పార్టీ ఇతర పార్లమెంటు సభ్యులతో కలిసి ప్రధాని నరేంద్రమోడీకి వివరిస్తామన్నారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యేనాటికి రాష్ట్రంలో ఇదే పరిస్థితి ఉండేదన్నారు. ఆయన వెంటనే నియంత్రణలోకి వచ్చాయన్నారు. ఉగ్రవాదులను ప్రోత్సహించిన పాకిస్తాన్ దేశం కుడా చివరకు శాంతి భద్రతలు లేకపోవడంతపై దేశం బిచ్చమెత్తుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ఐపీఎస్ అధికారులు సైతం ట్రాన్స్ పర్ల భయంతో వైకాంగ్రెస్ నాయకులు చెప్పినట్లు వింటున్నారు. చంద్రబాబు నాయుడని ఆయనపై దాడిని సహించమన్నారు. నచ్చని విధానాలను ఖండించామే తప్ప చంద్రబాబు తమకు నాయకుడన్నారు. ఆయనపై దాడులు చేస్తే ఏలా ప్రేక్షక పాత్ర వహిస్తామనా న్నరు. ఆయన తమ్ముడి విజయ వాడ పార్లమెంటు టీడీపీ అభ్యర్థిత్వం ఖరారైనట్లు చెబుతున్నారని ప్రశ్నిస్తే అధి జరిగినప్పుటి మాట కాదా ? అన్నారు. నాని చంబ్రాబు ఢిల్లీ పర్యటన సందర్భంలో ఆయన బాధ్యతాయుతంగా చంద్రబాబుతో వ్యవహరిస్తున్నారు.,ఓ మాజీ మంత్రి,ఎంఎల్సీలపై ఉన్న అంతర్గత గొడవలు కారణంగానే వారిపై దురుసుగా వ్యవహరిస్తున్నారని ఇప్పుడు టీడీపీ కార్యకర్తలు వ్యాఖ్యానిస్తున్నారు.

# రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది

## ఎన్టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు నెట్టెం రఘురామ్, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్.



చంద్రబాబుపై దాడిని ఖండిస్తూ నిరసన వ్యక్తంచేస్తున్న మాజీమంత్రి, ఎన్టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), టిడిపి నాయకులు.

**జగ్గయ్యపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ హింస రోజురోజుకు పెరిగిపోతోందని, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని మాజీమంత్రి, ఎన్టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆందోళన వ్యక్తంచేశారు. పుంగనూరులో చంద్రబాబుపై జరిగిన దాడి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి దాష్టికాన్ని రుజువుచేస్తోందని, దాడులకు తెగబడుతున్న వారికి తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత వడ్డీతో సహా చెల్లింపు తప్పదని హెచ్చరించారు. శనివారం ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో వైఎస్ఆర్సిపి గూండాల రాళ్ళదాడిని ఖండిస్తూ నలుపురంగు బ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ నిర్వహించారు. ఎన్టిఆర్ విగ్రహానికి పూలమాలలు అలంకరించి నివాళులర్పించారు. అనంతరం జరిగిన నిరసన సభలో రఘురామ్, రాజగోపాల్ మాట్లాడుతూ చంద్రబాబు పుంగనూరు పర్యటనలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గూండాలు బరితెగించి దాడులు చేయటం, జెడ్ ప్లస్ కేటగిరిలోవున్న నాయకునిపై ప్రతి పర్యటనలోనూ వైఎస్ఆర్సిపి అల్లరిమూకలు దాడులు చేయటం రివాజుగా మారిపోయిందని ఆరోపించారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించకుండా అధికార పక్షానికి కొమ్ముకాస్తుండటం దారుణమన్నారు. కాగా కార్యక్రమంలో టిడిపి నాయకులు నెట్టెం శివరామ్, శ్రీరాం ధనుంజయ, నూకల కుమారరాజ, గట్టిడి దుర్గా ప్రసాదు, మేకా వెంకటేశ్వర్లు, కట్టా వెంకటనరసింహారావు, మైనేని రాధాకృష్ణ, గింజుపల్లి రమేష్, ధూళిపాళ్ళ లక్ష్మణరావు, కానూరి కిషోర్, అట్లూరి వెంకటేశ్వరరావు, కుశేషగిరిరావు (చిన్నా), కళాయణం సోదరులు, సయ్యద్ అన్వర్, కన్నెబోయిన రామలక్ష్మి, గద్దె రాజ్యలక్ష్మి, నకిరికంటి వెంకట్, పేరం సైదేశ్వరరావు, గొట్టే నాగరాజు, ఇర్రి నరసింహారావు, సంగెపు బుజ్జిబాబు, సామినేని మనోహర్, వేదులాపురి అలేఖ్యా సైదా, కర్ల శాంతకుమారి,జోజి, గెల్లా సంధ్యారాణి, వైకుంఠేశ్వరరావు, కసుకుర్తి శ్రీనివాసరావు, పున్నా ఉపేంద్ర, తదితరులుపాల్గొన్నారు.

# బాబా మహాసమాధిని దర్శించుకున్న వెనిజులా ఉపాధ్యక్షురాలు





వెనిజుల ఉపాధ్యక్షురాలు, విదేశాంగ శాఖ మంత్రుల బృందానికి స్వాగతం పలుకుతున్న ఆర్.జె.రత్నాకర్

**పుట్టపర్తి, ఆగస్టు 5, ప్రభాతవార్త:** వెనిజుల దేశం ఉపాధ్యక్షురాలు డెల్సీ ఎలోయిన రోడ్రిజ్, ఆ దేశ విదేశాంగ మంత్రి కావయా రోడ్రిజ్లు భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. భారత్ వెనుజుల దేశాల మధ్య జి20 సదస్సులో పాల్గొనేందుకు వారు విచ్చేశారు. రెండు దేశాల మధ్య సంబంధాలు బలోపేతం చేసేందుకు జి20 సదస్సు వేదికగా ముఖ్యభూమిక పోషించనుంది. ఆ పర్యటనలో భాగంగా శనివారం ప్రత్యేక విమానం ద్వారా సత్యసాయి విమానాశ్రయంలో దిగారు. అక్కడ ఆ దేశ ఉపాధ్యక్షురాలు, మంత్రుల బృందానికి శ్రీ సత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ ఘనస్వాగతంపలికారు. అక్కడి నుండి రోడ్డు మార్గాన కారులో ప్రశాంతి నిలయం చేరుకున్నారు. స్థానిక శాంతి భవన్లో కాసేపు విడి చేసిన అనంతరం సాయికుల్వంత్ సభా మందిరం చేరుకున్నారు. అక్కడ బాబా మహాసమాధి వద్ద పుష్పగుచ్చాలు ఉంచి ప్రణవిల్లిచేతులు జోడించి ప్రార్థించారు. అక్కడే కాసేపు ఆశీనులై ప్రార్థనలు చేసుకున్నారు. రోడ్రిజ్ మాట్లాడుతూ, బాబా వారి దయ వల్ల ప్రశాంతత పొందుతున్నానన్నారు. 2019 అక్టోబర్ 29న చివరిగా ప్రశాంతి నిలయంను సందర్శించామని, జ్ఞాపకాన్ని నెమరువేసుకున్నారు. ఆర్.జె.రత్నాకర్తో వారు కాసేపుచర్చించారు. వారికి ఆయన బాబా చిత్రపటాలను బహూకరించారు.

# జగ్గయ్యపేటలో విచ్చలవిడిగా అనధికార లేఅవుట్లు

## ఆగ్రహం వ్యక్తంచేసిన మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

**జగ్గయ్యపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త :** అనధికార లేఅవుట్లతో మున్సిపాల్టీకి లక్షల రూపాయల ఆదాయం సమకూరకుండా అవినీతికి పాల్పడుతున్న వారిపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవటంలేదు, తక్షణమే నోటీసులు జారీచేసి అక్రమార్కుల ఆటకట్టించాలని, అక్రమ లేఅవుట్లపై సమగ్ర నివేదికను రూపొందించాలని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో అనధికార లేఅవుట్ల నిగ్గుతేల్చేందుకు మున్సిపల్ సిబ్బంది, పలువురు కౌన్సిలర్లతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలనచేశారు. ఈసందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర విలేకరులతో మాట్లాడుతూ విష్ణుప్రియనగర్లో ఏర్పాటుచేసివున్న అనధికార లేఅవుట్స్ను తనిఖీచేశారు. మున్సిపల్ అనుమతి లేకుండా అనధికారంగా జరిగే ప్లాట్ల వ్యాపారాల్లో కొనుగోళ్ళు చేసే వారు నష్టపోతారని, లేఅవుట్ కాని వెంచర్లపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని హెచ్చరించారు.

అక్రమలేఅవుట్లపై చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు గింజుపల్లి వెంకట్రామయ్య, పందుల రోశయ్య కూడా కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. కాగా కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మనోహర్,రోశ్య, డిఇ శివకోటేశ్వరరావుపాల్గొన్నారు.



అక్రమ లేఅవుట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర.

# అభిమానుల కోలాహలం నడుమ సూపర్‌స్టార్ కృష్ణ విగ్రహ ఆవిష్కరణ

**తెనాలి, ఆగస్టు 5, ప్రభాత వార్త :**
సూపర్‌స్టార్ కృష్ణ భౌతికంగా లేకపోయినా ప్రపంచ వ్యాప్తంగా అభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని యావత్తు ప్రపంచంతో పాటు బుర్రిపాలెం గ్రామస్తులు కూడా కృష్ణ జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆయన సజీవ రూపాన్ని గ్రామంలో ప్రతిష్టించుకోవడం కృష్ణపట్ల వారికున్న అభిమానానికి నిదర్శనమని సాంఘీక, సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ మెరుగ నాగార్జున అన్నారు. సూపర్‌స్టార్ కృష్ణ జన్మస్థలమైన తెనాలి మండలం బుర్రిపాలెం గ్రామంలో అభిమానుల కోలాహలం నడుమ కృష్ణ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం సూపర్‌స్టార్ కృష్ణ విగ్రహాన్ని ఆవిష్కరించారు.



కార్యక్రమంలో మంత్రి వర్యులు మేరుగ నాగార్జున, స్థానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, సినీ దర్శకులు యస్.వి.కృష్ణారెడ్డి, కృష్ణసోదరుడు ఘట్టమనేని ఆదిశేషగిరిరావు, హీరో సుధీర్‌బాబు, కృష్ణ కుమార్తెలు పాల్గొని గ్రామస్తుల అభిమానం మరువలేనిదని అన్నారు. అదే విధంగా సూపర్‌స్టార్ కృష్ణ కుటుంబ సభ్యులుగా గ్రామంలో మంచి కార్యక్రమాలు చేయడానికి ఎప్పుడూ ముందుంటామని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. దర్శకులు ఎస్.వి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ సూపర్‌స్టార్ కృష్ణతో తన దర్శకత్వం వహించిన నెం.1 చిత్రం షూటింగ్ సమయంలోనే కొన్ని జ్ఞాపకాలను అభిమానులతో పంచుకున్నారు. కృష్ణ సోదరుడు ఘట్టమనేని ఆదిశేషగిరిరావు మాట్లాడుతూ బుర్రిపాలెం గ్రామంతో కృష్ణ కుటుంబ సభ్యులందరికి అవినాభావ సంబంధం ఉందని, ఈ కార్యక్రమానికి మహేష్‌బాబు కూడా రావాల్సి ఉందని, కొన్ని అనివార్య కారణాల వల్ల ప్రస్తుతం రాకపోయినా అతి త్వరలో బుర్రిపాలెం గ్రామానికి మహేష్‌బాబు వస్తారని గ్రామాభివృద్ధిలో, సంక్షేమ సేవలలో తమ వంతుగా తోడ్పాటును ఇస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా జనసేన పార్టీ పిఏసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ బుర్రిపాలెం గ్రామానికి వెళ్ళి కృష్ణ చిత్రపటం చెంత నివాళి అర్పించి కుటుంబ సభ్యులతో కృష్ణతో తనకున్న జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ కుమార్తెలు పద్మావతి, మంజుల, మహిళా కమీషన్ మాజీ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, తదితర కృష్ణ అభిమానులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విజ్ఞాన వెలుగులు పంచే విద్యాలయాల్లో ర్యాగింగ్‌ను అరికట్టాలి

### ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి పి.రాజశేఖర్

**తెనాలి, ఆగస్టు 5, ప్రభాత వార్త :** విజ్ఞాన విలువలు పంచే విద్యాలయాల్లో ర్యాగింగ్ పేరుతో చేసే అకృత్యాలను అరికట్టాలని ఇందుకు ప్రధానంగా విద్యార్థులు మంచి నడవడికతో తోటి విద్యార్థుల పట్ల పరస్పర సోదర భావాన్ని పెంపొందించుకోవాలని అప్పుడే ర్యాగింగ్ భూతానికి అడ్డుకట్టవేయవచ్చునని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి పి.రాజశేఖర్ అన్నారు. తెనాలి మండల న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్, 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.మాలతి ఆదేశాల మేరకు శనివారం స్థానిక ఎన్‌విఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.



సదస్సునుద్దేశించి న్యాయమూర్తి రాజశేఖర్ మాట్లాడుతూ కొత్తగా విద్యాలయాల్లో ప్రవేశం పొందిన జూనియర్ విద్యార్థులను సీనియర్ విద్యార్థులు భౌతికంగా, మానసికంగా వేదింపులకు గురి చేయడం, దీంతో బాధిత విద్యార్థులు మధ్యలో విద్యను మానేసే సందర్భాలు ఏర్పడటం, కొంత మంది అయితే ఆత్మహత్యలకు పాల్పడటం కూడా అప్పుడప్పుడూ చూస్తున్నామని ఇటువంటి పరిణామాలను పరిగణలోకి తీసుకున్న సుప్రీం కోర్టు ర్యాగింగ్ విష సంస్కృతిని కఠినంగా అణచి వేయాలన్న సంకల్పంతో ర్యాగింగ్‌కు కఠిన శిక్షలు అమలు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 1997లో ర్యాగింగ్ నిషేధ చట్టాన్ని ప్రవేశపెట్టిందని ఈ చట్టం గురించి పొందుపర్చిన విధి విధానాలను అధ్యాపకులు కళాశాలలోని విద్యార్థులకు వివరించే విధంగా కళాశాల యాజమాన్యాలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.వేణుగోపాలరావు, సీనియర్ న్యాయవాది ఎన్.వి.మహేశ్వరరావు, మానసిక వైద్యురాలు మంజరి, ప్రిన్సిపల్ కె.రామా రావు, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది మహబూబ్, యర్రంశెట్టి అనీల్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మెరిట్ విద్యార్థులకు నష్టం కలిగించే 107,108జీవోలను రద్దు చేయాలి

### ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పాశం వెంకటేష్

**తెనాలి, ఆగస్టు 5, ప్రభాత వార్త :** మెరిట్ విద్యార్థుల ప్రయోజనాలను హరించే107, 108 జీవోలను రద్దు చేయకుండా వైఎస్ఆర్ హెల్త్ యూనివర్శిటీని ముట్టడిస్తామని ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాశం వెంకటేష్, బందెల నాజర్‌లు డిమాండ్ చేశారు. ఎంబిబిఎస్ కోర్సుల్లో మెరిట్ విద్యార్థులకు నష్టం కలిగించే విధంగా ఉన్నటువంటి జీవోల రద్దు విషయమై శనివారం పట్టణంలో ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు.




ఈ సందర్భంగా పాశం వెంకటేష్ మాట్లాడుతూ దళిత, గిరిజన, మైనార్టీ విద్యార్థుల నోట్లో మట్టికొట్టే విధంగా రాజ్యాంగానికి విరుద్ధంగా సంపన్న వర్గాలకు వైద్య, విద్యను అందించేందుకు దోహదపడే జీవో నెం.107,108లను ఈ ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ఐదు ప్రభుత్వ వైద్యశాలలు 750సీట్లలో ప్రభుత్వం 50శాతం సీట్లను సంపన్న వర్గాలకు కట్టబెడుతుందని ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారంలోకి రాకముందు పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను దగ్గర చేయడం తన లక్ష్యమని, అధికారంలోకి వచ్చాక ఉన్నత విద్యను పేద వర్గాలకు దూరం చేయడం అలవాటుగా మార్చుకున్నారని ఆరోపించారు. మెరిట్ విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని 107,108జీవోలు రద్దు చేసి వైద్య విద్యను పేద మెరిట్ విద్యార్థులకు అందుబాటులో ఉంచాలన్నారు. అలా చేయకుంటే వైఎస్ఆర్ హెల్త్ యూనివర్శిటీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ మద్దినేని కిరణ్‌బాబు, పట్టణ కార్యదర్శి చెన్నూరి సాయి, సహాయ కార్యదర్శి శివ, అన్నం సాయి, శేఖర్, రవితేజ, వివేక్‌బాషా తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో తీవ్రంగా గాయపడిన కానిస్టేబుల్

### అత్యవసర వైద్య సేవలకు అందిస్తున్న వైనం

**తెనాలి, ఆగస్టు 5, ప్రభాత వార్త :**
స్థానిక వైకుంఠపురం దేవస్థానంలోని కేశ ఖండనశాలలో భక్తులు సమర్పించిన తలనీలాలు దొంగలించేందుకు ప్రయత్నించిన దొంగలను పట్టుకునే క్రమంలో ఒన్‌టౌన్ కానిస్టేబుల్ వై.రమేష్‌బాబు దొంగల దుశ్చర్యకు తీవ్రగాయాల పాలు కావడంతో అత్యవసర వైద్య సేవల నిమిత్తం గుంటూరులోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. కేసు పూర్వ పరాలు పరిశీలిస్తే శుక్రవారం అర్ధరాత్రి దేవస్థానం సెక్యూరిటీ విభాగం ఇచ్చిన సమాచారం మేరకు ఒన్‌టౌన్ పోలీసులు వైకుంఠపురం దేవస్థానానికి వెళ్ళి కేశ ఖండన శాలలో దొంగలు ఉన్న విషయాన్ని గుర్తించి వారిని పట్టుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో కేశ ఖండనశాల రేకుల షెడ్డుపైకి ఎక్కిన కానిస్టేబుల్ రమేష్ వారితో జరిగిన పెనుగులాటలతో రేకులు కూలడంతో కేశ ఖండన శాలలో పడిపోయాడు.



కానిస్టేబుల్ రమేష్‌కు తీవ్రగాయాలు కావడంతో గుంటూరులోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. కాగా ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనర్ కె.వి.రాజేంద్రనాథ్‌రెడ్డి ధైర్య సహసాలను అభినందిస్తూ తక్షణమే వైద్య సేవల నిమిత్తం రూ.50వేలు జిల్లా వెల్ఫేర్ ఫండ్ నుండి మంజూరు చేస్తున్నట్లు ఆదేశాలు జారీ చేశారు. లా అండ్ ఆర్డర్ అదనపు ఎస్పీ కె.శ్రీనివాసరావు, డిఎస్పీ బి.జనార్ధనరావు, ఒన్‌టౌన్ సిఐ చంద్రశేఖర్ వైద్యశాలకు స్వయంగా వెళ్ళి రమేష్‌బాబును పరామర్శించి అందిస్తున్న వైద్య సేలను అడిగి తెలుసుకున్నారు. పోలీసుశాఖ నుండి మంజూరైన రూ.50వేలను రమేష్‌బాబు తండ్రి బసవయ్యకు అందజేశారు. కేశ ఖండన శాలలో దొంగతనానికి పాల్పడిన వారిలో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

# ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

### ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు

**తెనాలి, ఆగస్టు 5, ప్రభాత వార్త :** ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్‌లో షెడ్యూల్ కులాల వర్గీకరణకు ప్రాధాన్యతను ఇస్తూ, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు డిమాండ్ చేశారు. స్థానిక మారీసుపేటలో శనివారం కృష్ణయ్య కన్వెక్షన్ హాలులో నిర్వహించిన మాదిగల విశ్వరూప మహాసభ సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి అధికారంలో వచ్చిన 100రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని చెప్పి తొమ్మిదేళ్ళు గడుస్తున్నప్పటికి ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదన్నారు.



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వర్గీకరణకు రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి అఖిలపక్ష బృందాన్ని డిల్లీకి తీసుకువెళ్ళేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. మాదిగ ప్రజలను వర్గీకరణ విషయంలో మోసం చేసిన పార్టీలకు రాజకీయంగా తాడోపేడో తెల్చుకునేందుకు మాదిగల విశ్వరూప మహాసభను హైదరాబాద్ కేంద్రంగా లక్షలాది మంది ప్రజలతో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి తెనాలి నియోజకవర్గంలోని మాదిగ సామాజిక వర్గంలోని వారంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. వర్గీకరణకు సహకరించిన పార్టీలకు రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామన్నారు. వర్గీకరణ సాధించేంత వరకు పోరాటం ఆగదన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎంఆర్‌పిఎస్ ఇన్‌చార్జి ఎన్.వెంకటేశ్వరరావు, కన్వీనర్ వేమూరి సుధీర్, కొండమూది బోసు, ఆలపాటి కరుణ, తెనాలి జయప్రకాష్, పినపాటి కొండలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో నాణ్యమైన దిగుబడులు సాధించాలి

### ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**కొల్లిపర,అగష్టు 5 ప్రభాతవార్త:** రైతులు ప్రకృతి వ్యవసాయం చేసి నాణ్యమైన దిగుబడులు సాధించాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు.శనివారం మండల కేంద్రం కొల్లిపర పాల ఉత్పత్తిదారుల కళ్యాణ మండపంలో ప్రకృతి వ్యవసాయం చేయుచున్న షెడ్యూల్ కులముల రైతులకు వంద శాతం రాయితీపై విత్తనముల కిట్ల పంపిణీ కార్యక్రమంలో ఇయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఎస్సీ కార్పోరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు ప్రేమకుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శివకుమార్ మాట్లాడుతూ మన ఆరోగ్యం బాగుండాలంటే ప్రకృతి వ్యవసాయాన్ని ప్రొత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.రైతును రాజును చేయాలన్నదే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఆర్‌బికె కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు.



రైతులు ప్రకృతి వ్యవసాయం పట్ల మరింత ఆసక్తి కనపర్చాలన్నారు.ప్రకృతి వ్యవసాయంలో మండలం ప్రధమ స్థానంలో ఉండటం గర్వంగా ఉందన్నారు.రైతులు పంటలకు ఉసాయనాలు ఎక్కువుగా వాడుతున్నారని దాని వల్ల రానున్న రోజుల్లో భూసారం పూర్తిగా తగ్గిపోయి పెట్టుబడి పెరిగి దిగుబడి తగ్గుతుందన్నారు.అనంతరం షెడ్యూల్‌మ కులాల రైతులకు స్థానిక నేతలతో కలసి కిట్లను పంపిణీ చేసారు.తరువాత కొల్లిపర సచివాలయం..3 పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది.స్థానిక నేతలతో కలసి శివకుమార్ ఇంటింటికీ వెళ్ళి ప్రజలకు గత నాలుగేళ్ళలో చేసిన అభివృద్ధిని..ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరించారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సువర్ణపాలన అందించటంతో పాటు ఎక్కడా అవినీతి లేకుంగా ప్రజల ఖాతాల్లో నగదు జమ చేయటంతో ప్రతి ఇంటిలో మంచి ఆదరణ కనిపిస్తుందన్నారు.ఎంపిపి భీమవరపు పద్మావతి,ఆయా కార్యక్రమాలలో తహశీల్థార్ నాంచారయ్య,ఎంపిడిఓ చంద్రమోహన్,మండల వ్యవసాయాధికారి వెంకట్రావు,తెనాలి మార్కెట్ యార్డు ఛైర్మన్ అవుతు సీత,సర్పంచ్ పిల్లి రాధిక గంగాధర్,డీపీఎం రాజకుమారి,మండల అగ్రిబోర్డు ఛైర్మన్ బొమ్ము శ్రీనివాసరెడ్డి,మండల ఉపాధ్యక్షులు బొల్లిముంత పోతురాజు,అద్దంకి బోసుబాబు,ఉప సర్పంచ్ అవుతు కృష్ణారెడ్డి,వైసీపీ మండల కన్వీనర్ ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి,తెనాలి మార్కెట్ యార్డు డైరెక్టర్ భట్టిప్రోలు వెంకటలక్ష్మీ శ్రీనివాస్,ఎంపీటీసీలు శ్రీలత,చిలువూరు ఝాన్సి,కొల్లిపర గ్రామపార్టీ అధ్యక్షుడు భీమవరపు శివకోటిరెడ్డి,నాయకులు భీమవరపు సంజీవరెడ్డి,కళ్ళం వీరారెడ్డి,అడపా నారాయణరెడ్డి,అన్నవరపు రమేష్,జొన్నల శివారెడ్డి,బొమ్మారెడ్డి ప్రభాకరరెడ్డి,తూములూరు ఉప సర్పంచ్ మర్రెడ్డి బ్రహ్మారెడ్డి,జొన్నల అమ్మిరెడ్డి,కూరపాటి రవిశేఖర్‌రెడ్డి,అద్దంకి వేణుగోపాల్,గుడ్‌విల్ కృష్ణారెడ్డి,అవుతు నగేష్‌రెడ్డి,మంద్రు రాజు,చిలువూరు ఝాన్సీ వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భవతులు ప్రతి నెలా వైద్యపరీక్షలు చేయించుకోవాలి

**కొల్లీపర,అగష్టు 5 ప్రభాతవార్త:** గర్భవతులు ప్రతి నెలా క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకోవాలని ఐసీడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ మనోరంజని అన్నారు.శనివారం మండల పరిధిలోని అత్తోట అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె ముఖ్య అదిధిగా పాల్గొని ప్రసంగించారు.



సీడీపీఓ సుజీత అధ్యక్షతన జరిగిన సమావేశంలో మనోరంజనీ మాట్లాడుతూ గర్భిణీలు పాలు,గుడ్లు,ఆకుకూరలు తీసుకోవటం మంచిదన్నారు.చిన్నారుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు.గర్భిణీలు పౌష్టికమైన ఆహారాన్ని తీసుకుంటే పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా పుడతారన్నారు.బాలింతలు,గర్భిణీలు,కిషోరి బాలికలు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికమైన ఆహారాన్ని సద్వినియోగించుకోవాలన్నారు.కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు నాగమణి,అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు రాజకీయాల్లో చురుగ్గా ఉంటేనే సమస్యలకు పరిష్కారం

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** రాజకీయాల్లో మహిళలు చురుకైన పాత్ర వహిస్తేనే దేశంలోని మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని భారత రాష్ట్ర సమితి నాయకులు షేక్ ఖాజావాలి అన్నారు.శనివారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో గుంటూరు నగరానికి చెందిన మహిళా పారిశ్రామికవేత్త మహ్మద్ ఫర్జానా భారత రాష్ట్ర సమితిలో చేరిన సందర్భంలో ఖాజావలి మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి దేశంలో నానాటికి బలపడుతుందని ఏపిలో రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఐఏఎస్ అధికారి తోట చంద్రశేఖర్ రావు ఆశయాల కనుగుణంగా పార్టీని రాష్ట్రవ్యాప్తంగా విస్తరింపచేస్తున్నామని అనేక మంది మేధావులు మైనార్టీలు ప్రత్యేకించి మహిళలు భారత రాష్ట్ర సమితిలో చేరడానికి ఆసక్తి చూపడం ఎంతో సంతోషపడవలసిన విషయమని ఆయన అన్నారు.మహిళలకు భారత రాష్ట్ర సమితిలో సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని తమ రాష్ట్ర అధ్యక్షులు తోట చంద్రశేఖర్ రావు ఎప్పుడూ చెబుతుంటారని తప్పనిసరిగా మహ్మద్‌ఫర్జానా పార్టీలో సముచిత స్థానం దక్కే విధంగా కృషిచేస్తావని ఖాజావలి అన్నారు.ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితిలో చేరిన మహ్మద్ ఫర్జానా మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు తెలంగాణా ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి భారత రాష్ట్ర సమితిలో చేరాలని నిర్ణయించుకున్నట్టు తెలియజేశారు.మాజీ ఐఏఎస్ అధికారి ఆంధ్రప్రదేశ్ భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు తోట చంద్రశేఖర్‌రావు ఆదేశాల మేరకు పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తామని మహిళలను ఎక్కువమందిని భారత రాష్ట్ర సమితిలో చేర్పించడానికి కృషిచేస్తానని తెలియజేశారు.దేశంలో లౌకిక విలువల కోసం కృషిచేస్తున్న కే.చంద్రశేఖర్ రావు కి అందరూ అండగా నిలబడాలని ఆమె పిలుపునిచ్చారు.కార్యక్రమంలో షేక్ కుదిరి షేక్ మహబూబ్,షేక్ సిరాజ్,షేక్ షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర,జిల్లాస్థాయి ఉత్తమ ప్రైవేట్ లెక్చరర్స్,ఉపాధ్యాయుల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** రాష్ట్రంలో నూతనంగా ఆవిర్భవించిన "సమైక్య ప్రైవేట్ లెక్చరర్స్,టీచర్స్ ఆర్గనైజేషన్"ఆధ్వర్యంలో సెప్టెంబర్‌లో నిర్వహించనున్న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రైవేట్ కళాశాలలు,పాఠశాలల నుండి జిల్లా,రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపకులు,ఉపాధ్యాయులు నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఆ సంస్థ గౌరవ ఛైర్మన్ శాసనమండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు, అధ్యక్షులు డాక్టర్ పి.నాగయ్య పేర్కొన్నారు.ఉత్తమ లెక్చరర్ టీచర్స్ ఎంపిక ప్రక్రియకు సంబంధించి విధి విధానాలను ఎమ్మెల్సీ లక్ష్మణరావు అధ్యక్షతన ఒక జ్యూరీ కమిటీ ఏర్పాటైందని సభ్యులుగా గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల సంఘాలైన ఆపుస్మ నుంచి కాటూరి వెంకటేశ్వరరావు,అప్సా ఆర్గనైజేషన్ నుంచి మేకల రవీంద్రబాబు ఆంధ్రక్రైస్తవ విద్యా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పిఆర్ఎస్ అమృత వర్షిణిలను సభ్యులుగా నియమించామని చెప్పారు.ధరఖాస్తుల స్వీకరణకు ఆగస్టు 20వ తేదీలోగా ఆన్‌లైన్ ద్వారా 99499 29674వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సురేష్ 8466840040, కోఆర్డినేటర్ పి.శ్రీనివాసరెడ్డి 9490604729 ఫోన్ నెంబర్ లకు వాట్సాప్ ద్వారా పంపించాలని కోరారు.సెప్టెంబర్ మూడవ తేది ఆదివారం స్థానిక బ్రాడీపేట సిపిఎం కార్యాలయం,గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ లెక్చరర్స్,టీచర్లను నగదు పురస్కారంతో పాటు,శాలువా,జ్ఞాపికలతో సత్కరించనున్నట్లు ఛైర్మన్ లక్ష్మణరావు అధ్యక్షులు డాక్టర్ పి.నాగయ్యలు తెలియజేశారు.

# 6న మాస్టర్ మైండ్స్ ఆధ్వర్యంలో జూనియర్ ఇంటర్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

**గుంటూరు విద్య, ఆగస్టు 5, ప్రభాతవార్త :** 2023ఏప్రిల్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన జూనియర్ ఇంటర్ విద్యార్థులకు మాస్టర్ మైండ్స్ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలను అందించనున్నట్లు సంస్థ డైరెక్టర్ మట్టుపల్లి మోహన్ తెలిపారు.ఈనెల 6 ఆదివారం సాయంత్రం 5గంటలకు అద్దంకిలోని శ్రీవెంకటేశ్వర కళ్యాణ మండపం (గీత మందిరం)చిరునామాలో జరిగే ప్రతిభా పురస్కారాల కార్యక్రమానికి హాజరు కావాలన్నారు.ఎంపిసీ విద్యార్థులు 430మార్కులకు పైగా బైపిసి విద్యార్థులు 400మార్కులకు పైగా ఎంఈసీ విద్యార్థులు 470మార్కులకు పైగా సిఇసి విద్యార్థులు 450మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు ఈ ప్రతిభా పురస్కారాలు పొందడానికి అర్హులని ఆయన పేర్కొన్నారు.



ఆయా విద్యార్థులకు మెమోంటోతో పాటు నగదు పురస్కారం ప్రశంసా పత్రం అందజేయడం జరుగుతుందన్నారు.విద్యార్థులు కార్యక్రమానికి హాజరయ్యేటప్పుడు ఇంటర్ మార్కులు మెమో ఇంటర్నేట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుంది తీసుకురావాలని,అలాగే ఆధార్ కార్డు,కళాశాల ఐడి కార్డు కూడా వెంట తెచ్చుకోవాలని సూచించారు.ప్రతిభావంతులైన విద్యార్థులు 89784 80385, 8555830687 సెల్ నంబర్లలో సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని,అర్హుడైన ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మట్టుపల్లి మోహన్ కోరారు.

# మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వార్షిక సర్వసభ్య సమావేశం

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని బాలాజీ కళ్యాణమండపం లో శనివారం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వార్షిక సర్వసభ్య సమావేశం మరియు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం విజయవంతంగా జరిగింది.మానవత వ్యవస్థాపకులు ఎస్ రామచంద్రారెడ్డి ఉపనిషత్తుల సారాంశాన్ని,విలువలు,ధర్మం,శాంతి,ఆనందరం యొక్క ఔన్నత్యాన్ని తెలియజేశారు.ముఖ్యఅతిధిగా విచ్చేసిన ప్రముఖ సేవాతత్పరులు చుక్కపల్లి రమేష్ మానవతా సంస్థ ఆశయాలను,అందిస్తున్న సేవలను కొనియాడారు.మానవత సేవా కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తామని గుంటూరు ఛైర్మన్ పావులూరి రమేష్ తెలిపారు.2023-24సంవత్సరానికి గాను అధ్యక్షురాలుగా పి.విమలకుమారి,కార్యదర్శిగా సుబ్రహ్మణ్యం,కోశాధికారిగా టివి సాయిరాం మరియు ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకొని వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు.మానవతా సంస్థకు స్వచ్ఛందంగా విరాణాలు అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో గోలి లక్ష్మయ్య, నూతలపాటి తిరుపతయ్య,భారతి ధార్మిక విజ్ఞాన పరిషత్ సంస్థ అధ్యక్షులు బొల్లేపల్లి సత్య నారాయణ,వెంకటేశ్వర దేవాలయ ఆలయ కమిటి ఛైర్మన్ మస్తానయ్య,మానవతా సెంట్రల్ కమిటీ ఛైర్మన్ రామానుజులు రెడ్డి,డైరెక్టర్లు,గౌరవ సలహాదారులు,సభ్యులు,శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# సభల్లో సంయమనం పాటించాలి

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 5, ప్రభాతవార్త :**
రాహుల్‌గాంధీకి సూరత్ కోర్టు విధించిన రెండేళ్ళ జైలు శిక్ష అమలును నిలిపివేస్తూ సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు అందర్నీ ఉద్దేశించి చేసినవేనని ప్రజా జీవితంలో ఉన్నవారు బహిరంగ సభలో ప్రసంగించేటప్పుడు సంయమనం పాటించాల్సి ఉందని న్యాయమూర్తుల సూచనలను అందరూ గుర్తుంచుకోవాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.సుప్రీం "స్టే" రాహుల్ కీ,కాంగ్రెస్ నాయకులందరికీ నైతిక స్థయిర్యాన్ని ఇచ్చే విషయమైన రాహుల్ వ్యాఖ్యలను సుప్రీంకోర్టు సమర్ధించలేదన్న విషయాన్ని గుర్తెరిగా ప్రవర్తించాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# నలుగురి ప్రాణాలు తీసిన మద్యం మత్తు

### తాడిపత్రిలో ఘోర ప్రమాదం, చెట్టును ఢీకొన్న వాహనం

**తాడిపత్రి,ఆగస్టు5, ప్రభాతవార్త:** సెకండ్ హ్యాండ్ కారు కొన్న సందర్భంలో ఓ స్నేహితుడిస్తున్న విందుకు హాజరై తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు స్నేహితులు విగతజీవులైన సంఘటన అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం రావివెంకటాంపల్లి వద్ద శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు.. తాడిపత్రిలో వివిధ కాలనీలకు చెందిన నలుగురు స్నేహితులు మోహన్‌రెడ్డి, మధుసాగర్‌రెడ్డి,నరేష్,విష్ణు కలసి అనంతపురం వైపునున్న ఓ హోటల్‌లో విందు చేసుకునేందుకు వెళ్లారు. సెకండ్‌హ్యాండ్ కారు కొన్న సందర్భంగా ఓ స్నేహితుడు ఇచ్చిన పార్టీకి వీరందరూ హాజరై మద్యం సేవించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఆ పార్టీ నుంచి తాడిపత్రిలోని తమ ఇళ్లకు తిరిగి వస్తుండగా రావివెంకటాంపల్లి వద్దకు రాగానే వాహనం అదుపుతప్పి చెట్టుకు ఢీ కొట్టింది. దీంతో మోహన్‌రెడ్డి,నరేష్,విష్ణులు సంఘటనా స్థలంలోనే ప్రాణాలు విడిచారు. మధుసూదన్‌రెడ్డిని సవేరా ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా ప్రాణాలు కోల్పోయాడు. విషయం తెలుసుకున్న డీఎస్పీ గంగయ్య, సీఐ నరేంద్రనాథ్‌రెడ్డి, ఎస్సై గౌస్ మహమ్మద్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయిన ముగ్గురి మృతదేహాలను తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో వారి బంధువులు, పట్టణవాసులు, రాజకీయ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కాగా వీరిలో మధుసూదన్‌రెడ్డికి మినహా తక్కిన వారికి వివాహం కాలేదు.టీచర్స్ కాలనీలో ఉంటున్న మోహన్‌రెడ్డి, శ్రీనివాసపురంలో ఉంటున్న మధుసూదన్‌రెడ్డిలు వడ్డీల వ్యాపారం నిర్వహిస్తూ జీవనం సాగించేవారు. వీరిద్దరూ కోటీశ్వరుల స్థాయికి ఎదిగినట్లు తెలుస్తోంది. ఇక కడపరోడ్డులోని విల్లాలో నివసిస్తున్న విష్ణు బీటెక్ పూర్తి చేసుకొని ఉద్యోగవేటలో ఉన్నట్లు సమాచారం. మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి, వైకాపా నాయకులు, కౌన్సిలర్ కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డిలు ఆసుపత్రికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఒకే సంఘటనలో నలుగురు తాడిపత్రి వాసులు ప్రాణాలు కోల్పోవడం సర్వత్రా చర్చనీయాంశమైంది. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



ప్రమాదంలో మృతులు మోహన్‌రెడ్డి, మధుసాగర్‌రెడ్డి, విష్ణుచౌదరి, నరేష్‌రెడ్డి(ఫైల్)

# కష్టపడి పనిచేద్దాం, భావితరాలకు బంగారు బాట వేద్దాం

### జగన్ గెలిస్తే రాష్ట్రం అధోగతిపాలే

### వైఎస్సార్సీ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్న పోలీసులు

### నెల్లూరు పర్యటనలో చంద్రబాబు

**నెల్లూరు వైద్యం, ఆగస్టు 5 ప్రభాతవార్త:** జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజల భవిష్యత్తు అయోమయ పరిస్థితిలలోకి వెళ్లిందని భావితరాలకు బంగారు బాట వేయాలంటే అందరం కలిసి కట్టుగా పనిచేస్తు తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొని రావాల్సిన అవసరం ఎంతైనా వుందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ,మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పేర్కున్నారు.శనివారం ఆయన నెల్లూరు జిల్లా పర్యటనలో భాగంగా రూరల్ నియోజకవర్గంలోని కసూర్తి దేవి గార్డన్స్‌లో ఏర్పాటు చేసిన చర్చా వేదిక కార్యక్రమానికి 5 గంటలు ఆలస్యంగా చేరుకున్నారు.దీంతో జరగాల్సిన చర్చావేదికను ఆదివారం ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నట్లు నేతలు పేర్కున్నారు.వాయిదా వేసుకున్న తరుణంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులు కోరిక మేరకు నెల్లూరు రూరల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,నాయకులతో గ్రీట్ అండ్ మీట్ కార్యక్రమంలో చంద్రబాబునాయుడు మాట్లాడుతు మరోసారి జగన్ అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రజలతోపాటు రాష్ట్ర భవిష్యత్తు కూడా అందకారంలోకి వెళ్లిపోతుందని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. అనేక మంది ప్రజలనే కాక టిడిపి నాయకులను,కార్యకర్తలను తప్పుడు కేసులలో వైకాపానేతలు ఇరికిస్తున్నారని తిరిగి వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకుంటున్నట్లు నటిస్తున్నారని అన్నారు.రాష్ట్రంలోని యువతను మత్తు పదార్థాలకు బానిసలుగా చేస్తు వారి జీవితాలతో ఆడుకుంటున్నారని అన్నారు.వైసిపి నాయకులు ప్రజలపై చూపే ప్రేమ ప్రేమకాదని కేవలం వారి రాజకీయ అవసరాలకోసమే వాడుకుంటున్నారని అన్నారు.వైసిపి ప్రభుత్వానికి కొంతమంది స్వార్ధపరులైన పోలీస్ ఉన్నతాధికారుల చేతులలో అమాయకపు పోలీసులు బలౌతున్నారని అన్నారు.కొంతమంది పోలీసు అధికారులు తమ స్వలాభం కోసం వైసిపి నాయకులకు తొత్తులుగా వ్యవహారిస్తున్నారని అన్నారు. ఆపోలీసులను వైసిపి నేతలు పావులుగా వాడుకుంటు టిడిపి నాయకులు,కార్యకర్తలపై ఉసిగొలుపుతు వారిపై కేసులు పెట్టిస్తు బలిపశువులు చేస్తున్నారని అన్నారు. అవినీతి పోలీసు ఉన్నతాధికారుల అసల స్వరూపాన్ని కిందిస్థాయి పోలీసులు అర్ధం చేసుకొని వారి విధులను నిబద్ధత, నిజాయితీగా నిర్వహించాలని అన్నారు. అలా కాకుండా తప్పుడు విధానాలకు అలవాటు పడితే తమ నాయకులు,కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయిస్తే రానన్న రోజులలో ప్రతి అధికారి శిక్ష అనుభవించిక తప్పదని అన్నారు. నెల్లూరు జిల్లాలో 10కి 10 ఎమ్మెల్యే సీట్లను టిడిపిఅభ్యర్థులు గెలిచేలా ప్రతి కార్యకర్త నాయకుడు నేటి నుండే కష్టపడి ప్రజలలోకి వెళ్లి వైకాపా అసమర్థ పాలనను టిడిపి ఇటీవల ప్రకటించిన మిని మ్యానిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పించాలని అదేశించారు.ఈ గ్రీన్ అండ్ మీట్ కార్యక్రమంలో పాల్గొన్నందుకు కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి,పొంగూరు నారాయణ, ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ నాయకులు,కార్యకర్తలున్నారు.

## రూ.8వేల కోట్ల రాబడి బిసిసిఐ టార్గెట్

**న్యూఢిల్లీ:** ప్రపంచంలోనే అత్యంత సంపన్న బోర్డుగా ఉన్న బిసిసిఐ రానున్న ఐదేళ్లకాలంలో ఎనిమిదివేలకోట్లకుపైగా రాబడులు సాధించాలని లక్ష్యంతో ఉంది. విదేశీ కరెన్సీ లెక్కల్లోచూస్తే 100 కోట్ల డాలర్ల ఆర్జన లక్ష్యంతో ఉంది. భారత వేదికగా 2028 మార్చివరకూ జరిగే 88



మ్యాచ్‌లకు సంబంధించి టివి, డిజిటల్‌హక్కులను విక్రయించడం ద్వారా ఎనిమిదివేలకోట్లు బిసిసిఐ ఖాతాలోపడే సూచనలున్నాయి. గతఐదేళ్లకాలంలో 2018-23వరకూ బిసిసిఐ 6138 కోట్లు ఆర్జించింది.ఇ ఒక్కో అంతర్జాతీయ మ్యాచ్‌కు సరాసరి 60 కోట్లు దక్కాయి. వచ్చే ఐదేళ్లకాలంలో భారత్ వేదికగా 88 మ్యాచ్‌లున్నాయి. ఇందులో ఆసీస్‌తో 21ఉన్నాయి.ఐదు టెస్టులు,ఆరువన్డే, పది టి20లున్నాయి. ఇంగ్లండ్‌తో 18మ్యాచ్‌లు పది టెస్టులు, మూడు వన్డేలు ఐదు టి20లు ఆడుతుంది. మిగతా జట్లతో 25 టెస్టులు, 27 వన్డేలు,36 టి20లు జరుగుతాయి. ఈవేలంలో 8వేలకోట్లకుపైగా బిడ్‌లు దాఖలయితే వచ్చే ఐదేళ్ల కాలపరిమితికి ఒక్కో మ్యాచ్‌కు దాదాపు 90 కోట్లకుపైగా ఆదాయం బిసిసిఐకి వస్తుంది. టివి డిజిటల్‌హక్కులకు సంబంధించి బిడ్డింగ్‌ప్రక్రియను ఈవేలంద్వారా నిర్వహించేందుకు ఇప్పటికే ఏర్పాట్లుచేసింది. దరఖాస్తులకు ఆగస్టు 25వరకూ గడువు ఇచ్చింది.

# ఆర్చరీలో స్వర్ణం సాధించిన అదితి

ఆట





**బెర్లిన్:** భారత యువ ఆర్చర్ అదితిస్వామి చెలరేగిపోయింది. తొలిసారి సీనియర్‌ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ బరిలో దిగిన ఈమె 17 ఏళ్లకే సీనియర్‌ప్రపంచ ఛాంపియన్‌గా అవతరించింది. బెర్లిన్‌లో శనివారం జరిగినప్రపంచ ఛాంపియన్‌షిప్ మహిళల వ్యక్తిగత కాంపౌండ్ ఫైనల్‌లో అదితి మెక్సికోకు చెందిన ఆండ్రియా బెక్టెరాను ఓడించి స్వర్ణం సాధించింది అంతకుముందు సెమీ ఫైనల్‌లో తన మార్గదర్శి భారత సీనియర్ ఆర్చర్ వెన్నంజ్యోతిసురేఖను ఓడించి అదితి ఫైనల్‌కు దూసుకువెళ్లింది. ఇక సెమీస్‌లో ఓడిన జ్యోతిసురేఖమూడోస్థానానికి జరిగిన ప్లే ఆఫ్‌లో నెగ్గి కాంస్యపతకం సాధించింది. మహారాష్ట్రలోని సతారాకు చెందిన అదితి ఈ ఏడాదిసూపర్‌ఫామ్‌లో ఉంది.నెలక్రితమే మహిళల వ్యక్తిగత కాంపౌండ్‌లో అండర్18 ప్రపంచ రికార్డు బద్దలుకొట్టింది. జులైలో జరిగినప్రపంచ యూత్ ఆర్చరీఛాంపియన్‌షిప్‌లో రెండు స్వర్ణాలు ఖాతాలో వేసుకుంది. ఈ ఛాంపియన్‌షిప్‌లో పసిడిలో నెగ్గిన తొలి కాంపౌండ్‌ఆర్చర్ అదితికే. ఇపుడు సీనియర్‌ప్రపంచ ఛాంపియన్‌గా వచ్చింది. ప్రపంచ ఆర్చరీఛాంపియన్‌షిప్ కాంపౌండ్‌మహిళల జట్టులో భారత్ తొలిస్వర్ణం సాధించింది. జ్యోతిసురేఖ నేతృత్వంలోని ఈజట్టులో అదితి కూడా ఉంది. ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో ఏవిభాగంలో అయినా దేశానికి ఇదే మొదటి పసిడిపతకం గమనార్హం.వ వ్యక్తిగత విభాగంలోనూ అదితి సత్తా చాటడంతో భారత్ ఖాతాలో మరో స్వర్ణం వచ్చింది.



# మీకృషి, పట్టుదలకు దేశం గర్విస్తోంది

## ఆర్చరీ క్రీడాకారులకు ప్రధాని మోడీ అభినందనలు

**న్యూఢిల్లీ:** ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో భారత్ స్వర్ణపతకం సాధించింది. బెర్లిన్ వేదికగాజరిగిన పోటీల్లో భారతకు చెందిన మహిళల కాంపౌండ్ జట్టు వెన్నం జ్యోతిసురేఖ, ప్రణీత్‌కౌర్, అదితి గోపీచంద్‌స్వామి మెక్సికో జట్టును ఓడించి బంగారుపతకం సాధించింది. ప్రధాని నరేంద్రమోడీ వారిని ప్రశంసించారు. మీ కృషి పట్టుదల అకుంఠిత దీక్ష ఈ విజయానికి దారితీసాయని పేర్కొన్నారు. ప్రపంచ ఆర్చరీఛాంపియన్‌షిప్ జట్టు భారతకు తొలిసారి బంగారుపతకం అందించినందుకు మిమ్మల్నిచూసిదేశం గర్వపడుతోందని మోడీ వారిని అభినందించారు. భారతకు తొలిసారిగా బంగారుపతకం రావడంతో పలువురుప్రముఖులు అభినందించారు. పారిశ్రామిక వేత్త ఆనంద్‌మహీంద్రఫోటోను ట్వీట్‌చేస్తూ వారి విజయాలు విస్తుపోవాల్సినపనిలేదని, ఎందుకంటే వారు అర్జునుడిలా పక్షిని మాత్రమే చూస్తారు. మా అందరినీ గర్వించేలా చేసినందుకు ధన్యవాదాలన్నారు. బెర్లిన్‌లోజరిగిన ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లోప్రత్యర్థులతో 235న239తోఒ విజయం సాధించి బంగారుపతకం వారి ఖాతాలో వేసుకున్న సంగతి తెలిసిందే.

# క్రికెటర్లకు నాలుగురెట్లు ప్యాకేజి పెంచిన పిసిబి



**కరాచి:** ఆసియాకప్, వన్డే వరల్డ్‌కప్ టోర్నీలు సమీపిస్తున్న క్రమంలో పాకిస్థాన్ ఆటగాళ్లకు ఆదేశ క్రికెట్‌బోర్డు ప్యాకేజీలను భారీగా పెంచింది. సెంట్రల్ కాంట్రాక్టుల్లో ఉన్న క్రికెటర్ల వేతనాలనున పెంచుతున్నట్లుప్రకటించింది. గతం ప్యాకేజీతోపోలిస్తే ఇపుడు నాలుగురెట్లు పెంచిందని తేలింది. పాకిస్థాన్ సెంట్రల్ కాంట్రాక్టులో ఏ కేటగిరీలో పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్, మహ్మద్ రిజ్వాన్, షాహీన్‌షా అఫ్రిదీలు ఉన్నారు. పిసిబి వారికి నెలకు సుమారుగా 13 లక్షలు ఇస్తుంది. గతంలో నెలకు 3.88 లక్షలు మాత్రమే వచ్చేది. పాకిస్థాన్‌క్రికెటర్ల కాంట్రాక్టు గత జూన్‌లోనే ముగిసింది. అప్పటినుంచి ఇప్పటివరకూ ఎలాంటి కాంట్రాక్టు లేకుండానే క్రికెటర్లు ఆడుతున్నారు. ఏగ్రేడ్‌కాంట్రాక్టు ఉన్న ఆటగాళ్లకు సంవత్సరానికి దాదాపు కోటిన్నర వరకూ దక్కుతుంది. ఇప్పటివరకూ 50 లక్షలకంటే తక్కువే అందుకున్నారు. క్రికెటర్లకు తక్కువ జీతాలిచ్చే బోర్డుల్లో పాకిస్థాన్‌కూడా ఒకటి. గతంలో రెడ్‌బాల్, వైట్‌బాల్‌కి కాంట్రాక్టులుండేవి. ఇపుడు నాలుగు రకాలుగా మార్చారు. ఏకేటగిరీలో ఉన్నవారికి నెలకు 13 లక్షలు, బికేటగిరీలో ఉన్న క్రికెటర్లకు 8.7 లక్షలు, సిడి కేటగిరీల్లోని ప్లేయర్లకు నెలకు 2.19 లక్షలనుంచి 4.38 లక్షలవరకూ అందుతుందని అంచనా. వచ్చే ఏడాదినుంచి ఐసిసినుంచి పిసిబికి వచ్చే రాబడిపెరుగుతుంది. సుమారు 38 మిలియన్ డాలర్లు అందుతాయని అంచనా. అదేభారత్‌లో అయితేఏకేటగిరీ ఆటగాళ్లకు వార్షికంగా ఏడుకోట్లు, బిగ్రేడ్‌లోఉన్నవారికి మూడు కోట్లు, సిగ్రేడ్‌లోని ప్లేయర్లకు కోటిరూపాయలుచొప్పున బిసిసిఐ చెల్లిస్తున్నది. అత్యధికజీతాలిచ్చే బోర్డుల్లో బిసిసిఐ అగ్రస్థానంలో ఉంది.



# స్వదేశంలో ఇంగ్లండ్, ఆసీస్‌తోనే ఎక్కువ మ్యాచ్‌లు

**న్యూఢిల్లీ:** భారత క్రికెటర్ల జట్టు స్వదేశంలో ఇంగ్లండ్, ఆసీస్ జట్లతోనే ఎక్కువ మ్యాచ్‌లు ఆడనున్నది. బ్రాడ్‌కాస్ట్ సైకిల్ అంటే సెప్టెంబరునుంచి వచ్చే 2028 మార్చి వరకూ టీమిండియా స్వదేశంలో 88 మ్యాచ్‌లు ఆడుతుంది. వీటిలో సగం మ్యాచ్‌లు అంటే 39 ఇంగ్లండ్‌తోను, ఆసీస్‌లతోనే జరుగుతాయని తెలుస్తోంది. సెప్టెంబరులో ఆస్ట్రేలియాతోజరిగే మూడు మ్యాచ్‌ల వన్డేసిరీస్‌తో మొదలయ్యే ఈసైకిల్ 2028 మార్చిలో ఇంగ్లండ్‌తో జరిగే ఐదు మ్యాచ్‌ల టెస్ట్‌సిరీస్‌తో ముగుస్తుంది. మీడియా యహక్కులకోసం బిసిసిఐ ఇటీవలే టెండర్లు ఆహ్వానించింది. ఆగస్టు 25 వరకూ దరఖాస్తులు స్వీకరిస్తుంది. ఆసక్తి ఉన్న మీడియా సంస్థలు 15 లక్షల తిరిగిచెల్లించలేని ఫీజులు చెల్లించాలి. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌లతోపాటు ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్,న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, వీండీస్, జట్లతోకూడా ఒప్పంద ప్రకారం జరిగే సిరీస్‌లలో పాల్గొంటుందని బిసిసిఐ వర్గాలు తెలిపాయి.

# వన్డే వరల్డ్‌కప్‌లో టాప్‌ఫోర్ జట్లు ఇవే



## ఆసీస్ మాజీ పేసర్ గ్లెన్ మెక్‌గ్రాత్

**సిడ్నీ:** భారత్ వేదికగా రెండు నెలల్లోప్రారంభం అవుతున్నఐసిసి వన్డే వరల్డ్‌కప్‌కు సంబంధించి అంచనాలు భారీగా ఉన్నాయి. మాజీల అంచనాలు జోరుగా ఉన్నాయి. ఆస్ట్రేలియా మాజీ పేసర్ గ్లెన్ మెక్‌గ్రాత్‌కూడా సెమీఫైనల్ జట్లు ఇవే అంటూ తన పోస్టుపెట్టాడు. తమ సొంతజట్టు ఆస్ట్రేలియాను ఇందులోభాగంచేసిన మెక్‌గ్రాత్ భారత్, పాకిస్థాన్, ఇంగ్లండ్‌లను మగిలిన మూడు జట్లుగా వివరించాడు. ఈసారి ఆస్ట్రేలియా సెమీఫైనల్‌చేరేజట్టుగా నిలుస్తుందన్నా ఎవ్వరికీ ఆశ్చర్యం ఉండదని అన్నాడు.
స్వదేశంలో టోర్నీ ఆడనున్న భారత్‌కూడా టాప్‌ఫోర్‌కువెళుతుందని ప్రస్తుత ఫామ్‌నుచూస్తే ఇంగ్లండ్, పాకిస్థాన్‌లు మిగిలిన రెండు బెర్త్‌లను పొందుతాయని అంచనావేసాడు. టాప్ నాలుగు జట్లు ఇవేనని మెక్‌గ్రాత్ వెల్లడించాడు.వీటితోపాటు న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా జట్టుకూడా బలంగానే ఉన్నాయి. అక్టోబరు ఐదున ప్రారంభం అయ్యే మెగా టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్,న్యూజిలాండ్లమధ్య తొలిమ్యాచ్ ఉంటుంది. భారత జట్టు తన తొలిమ్యాచ్ అక్టోబరు 8న ఆస్ట్రేలియాతో ఆడుతుంది. నవంబరు 19న జరిగే ఫైనల్‌తో విజేత ఎవరో తేలిపోతుంది.

# గోధుమలపై దిగుమతి సుంకం తగ్గింపు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** గోధుమలపై దిగుమతి పన్నును తగ్గించడం లేదా తొలగించే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోందని ఆహార కార్యదర్శి సంజీవ్ చోప్రా తెలిపారు. ప్రపంచంలోని రెండవ అతిపెద్ద గోధుమ ఉత్పత్తిదారు ధరల పెంపును ఆపడానికి ప్రయత్నిస్తున్నప్పుడు ఇటువంటి ప్రతిపాదనను పరిశీలిస్తున్నారు. రష్యా నుంచి గోధుమలను దిగుమతి చేసుకునే ఆలోచన లేదని చోప్రా తెలిపారు. గత నెలలో ఢిల్లీలో గోధుమల ధరలు 12శాతం పెరిగి మెట్రిక్ టన్ను రూ.25,174కి చేరి ఆరు నెలల గరిష్టస్థాయికి చేరుకున్నాయి. ధరల పెరుగుదలకు కారణం అస్థిర వాతావరణ పరిస్థితులు, ఇది ఉత్పత్తిని ప్రతికూలంగా ప్రభావితంచేసింది. దీన్ని ఎదుర్కోవడానికి, ధరలను తగ్గించే లక్ష్యంతో వ్యాపారుల వద్ద ఉన్న గోధుమ నిల్వలపై ప్రభుత్వం 15 సంవత్సరాలలో మొదటిసారిగా పరిమితిని విధించింది. గోధుమల దిగుమతి సుంకాన్ని తగ్గించడం లేదా తొలగించడం, ధరలను నియంత్రించడానికి స్టాక్ హోల్డింగ్ పరిమితిని మార్చడం వంటి అనేక ఎంపికలు అందుబాటులో ఉన్నాయని చోప్రా చెప్పారు. ప్రస్తుతం గోధుమ దిగుమతి సుంకం 40శాతం ఉంది. ఇది ఏప్రిల్ 2019లో 30శాతంగా ఉండేది. 2023లో రికార్డుస్థాయిలో 112.74 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి ఉన్నప్పటికీ, భారతదేశపు గోధుమ పంట ప్రభుత్వ అంచనాకంటే కనీసం 10శాతం తక్కువగా ఉందని ఒక ప్రధాన వాణిజ్య సంస్థ నివేదించింది. దేశంలోని వార్షిక వినియోగం 108 మిలియన్ మెట్రిక్ టన్నుల గోధుమల కారణంగా, దిగుమతిపన్నును సమీక్షించాల్సిన అవసరం వచ్చింది. ప్రభుత్వం మొత్తం దృష్టి గోధుమలభ్యతపైనేఉంది. ఇటీవల ప్రభుత్వం బాస్మతీయేతర తెల్ల బియ్యం ఎగుమతులన్నింటినీ కేంద్రం నిషేధించడం విశేషం. అస్థిరమైన వాతావరణ సంబంధిత ఉత్పత్తి కారణంగా దేశీయ ధరలు బహుళ సంవత్సరాల గరిష్టస్థాయికి చేరుకున్నందున, వాటిని నియంత్రణలో ఉంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో బియ్యంధరలు తగ్గుముఖంపట్టే అవకాశం ఉంది. భారత్ బియ్యం ఎగుమతి చేసే దేశాలలో మెజారిటీ వాటా కలిగి ఉంది.



# సిప్లా కోసం బ్లాక్ స్టోన్ కొత్త ప్లాన్!

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** గ్లోబల్ ప్రైవేట్ ఈక్విటీ ఫండ్ బ్లాక్‌స్టోన్ భారత్‌లోని మూడో అతి పెద్ద జెనరిక్స్ కంపెనీ అయిన సిప్లాలో మొత్తం 33.47శాతం ప్రమోటర్ వాటాను కొనుగోలు చేసేందుకు సిద్ధమైంది. దీంతో సిప్లా షేరు 1,238.55కి చేరుకుంది. హమీద్ కుటుంబం 1935 సిప్లా కంపెనీని ప్రారంభించారు. ఇప్పుడు వీరికున్న వాటాలనుమొత్తం విక్రయిస్తే, కంపెనీ హమీద్ కుటుంబం పూర్తి నిష్క్రమించినట్లు అవుతోంది. ఒకవేళ బ్లాక్ స్టోన్ సిప్లాలో ప్రమోటర్ వాటా సొంతం చేసుకుంటే, ఇది ప్రైవేట్ ఈక్విటీలో అతిపెద్ద ఒప్పందం కానుంది. ఈ డీల్ ఒకే అయితే, బ్లాక్‌స్టోన్ కంపెనీలో అదనంగా 26శాతం వాటా కొనుగోలుచేయడానికి ఓపెన్ ఆఫర్ ప్రకటించే అవకాశం ఉంది. దీంతో సిప్లాను 59.4శాతం వాటాతో బ్లాక్‌స్టోన్ సొంతం చేసుకోవచ్చు. సిప్లా వృత్తి పరంగా నడిచే సంస్థ. ప్రమోటర్ మార్పు వ్యాపార కార్యకలాపాలపై స్వల్ప ప్రభావాన్ని చూపుతుంది. ఏదేమైనప్పటికీ ఈ డీల్ ఒకే అయితే కొత్త ప్రమోటర్‌గా ప్రభావం కూడా కంపెనీపై పడుతోంది. సిప్లా భవిష్యత్తు గమనం చాలా వరకు కొత్త ప్రమోటర్‌పై ఆధారపడి ఉంటుంది అని కూడా ఒక నివేదిక వెల్లడించింది. 1935లో ఖ్వాజా అబ్దుల్ హమీద్ స్థాపించిన సిప్లా భారతదేశ సామాజిక-రాజకీయ, ఆర్థిక చరిత్ర లో లోతుగా పాతుకుపోయిందని ఆయన చెప్పారు. మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్, మౌలానా అబుల్ కలాం ఆజాద్‌లతో సహా భారతీయ ప్రముఖులచే హమీద్ గణనీయంగా ప్రభావితమయ్యారు. ఔషధ పరిశ్రమలో సిప్లా అసమానమైన స్థానం, ముఖ్యంగా ప్రపంచవ్యాప్తంగా తక్కువ ధర జనరిక్ ఔషధాలను ఉత్పత్తి చేయడంలో ఈ కంపెనీ పాత్ర కీలకం. అమెరికన్, జర్మన్, బ్రిటీష్ గుత్తాధిపత్యాన్ని, పేటెంట్ హోల్డర్‌లను సమర్థవంతంగా విచ్ఛిన్నం చేస్తూ సిప్లాను సరసమైన ఔషధాల ప్రపంచ సరఫరాదారుగా మార్చినందుకు హమీద్ కుమారుడు యూసుఫ్ హమీద్ కృషి చేశారు.




# ఎడెల్వీస్ గ్రూప్ చైర్మన్ సహా ఐదుగురిపై కేసులు..

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** ఆర్ట్ డైరెక్టర్ నితిన్ దేశాయ్ ఆత్మహత్యకు కారణమయ్యారని ఆరోపణలపై మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ పోలీసులు ఎడెల్వీస్ గ్రూప్ చైర్మన్ రాషెష్ షాతో సహా ఐదుగురిపై క్రిమినల్ కేసు నమోదు చేశారు. రుణం చెల్లించాలంటూ దేశాయ్‌ను నిందితులు వేధించారని అతని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు పోలీసులు తెలిపారు. ఎడెల్వీస్ ఎఆర్‌సి ఒక ప్రకటనలో రుణ రికవరీ కోసం దేశాయ్‌పై ఎటువంటి అనవసరమైన ఒత్తిడి తీసుకురాలేదని ఖండించారు. దేశాయ్ భార్య నేహా దేశాయ్ చేసిన ఫిర్యాదు ఆధారంగా ఖలాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్లు 306 ఆత్మహత్యకు ప్రేరేపణ, 34 సాధారణ ఉద్దేశ్యం కిందఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు చేసినట్లు ఒక అధికారి తెలిపారు. ఎఫ్‌ఐఆర్‌లో ఎడెల్వీస్ చైర్మన్ రాషెష్ షా, కంపెనీ అధికారి స్మిత్ షా, కెయూర్ మెహతా అనే మరో వ్యక్తి, ఎడెల్వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీకి చెందిన ఆర్‌కె బన్సాల్, మధ్యంతర రిజల్యూషన్ ప్రొఫెషనల్‌గా ఎన్‌సిఎల్‌టి నియమించిన జితేందర్ కొఠారీ పేర్లు ఉన్నాయని పోలీస్ అధికారి తెలిపారు. నిందితులను విచారణలో చేరాల్సిందిగా కోరతామని తెలిపారు. తన కంపెనీ తీసుకున్న అప్పుల విషయంలో తన భర్తను పదే పదే మానసిక వేధింపులకు గురిచేశారని, అందుకే ఆత్మహత్య చేసుకున్నాడని నేహా దేశాయ్ ఫిర్యాదులో పేర్కొంది. 'లగాన్', 'జోధా అక్బర్' వంటి ప్రశంసలు పొందిన బాలీవుడ్ చిత్రాలకు పనిచేసిన దేశాయ రాయ్‌గడ్ జిల్లాలోని కర్జాత్‌లోని తన స్టూడియోలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అతని కంపెనీ రుణ దాతలకు రూ.252 కోట్ల రుణాన్ని తిరిగి చెల్లించడంలో డిఫాల్ట్ చేసింది. నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ ముంబై బెంచ్ దానిపై దివాలా ప్రక్రియను ప్రారంభించింది. దేశాయ్ కంపెనీ ఎన్‌డి ఆర్ట్ వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ 2016, 2018లో ఇసిఎల్ ఫైనాన్స్ నుంచి రెండు దఫాలుగా రూ.185 కోట్లు అప్పుగా తీసుకుంది. జనవరి 2020 నుంచి తిరిగి చెల్లించడంలో ఇబ్బందులు మొదలయ్యాయి. ఇసిఎల్ ఫైనాన్స్ అనేది ఎడెల్వీస్ గ్రూప్‌కు చెందిన నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ విభాగడం. రుణాల రికవరీ కోసం దేశాయ్‌ను రషెష్ షా, ఇతరులు 'హింసలు, మానసికంగా వేధించారు' అని నేహా దేశాయ్ తన ఫిర్యాదులో ఆరోపించింది. తన భర్త కష్టపడి కట్టుకున్న స్టూడియోను షా కబ్జా చేసేందుకు ప్రయత్నించారని నేహా దేశాయ్ ఫిర్యాదులో పేర్కొంది.




# వాణిజ్యం

## 88% పెరిగిన బ్యాంకు ఆఫ్ బరోడా లాభం

**ముంబై, ఆగస్టు 5:** ప్రభుత్వ రంగ సంస్థ బ్యాంకు ఆఫ్ బరోడా తాజాగా తన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. జూన్ 30, 2023తో ముగిసిన త్రైమాసికంలో నికర లాభం 87.7 శాతం పెరిగి రూ.4,070 కోట్లకు చేరుకుంది. క్రితం సంవత్సరం ఇదే కాలంలో బ్యాంకు రూ.2,168 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ రంగ బ్యాంకు మొదటి త్రైమాసిక ఫలితాలు మార్కెట్ అంచనాల కంటే తక్కువగా ఉన్నాయి. సమీక్షిస్తున్న త్రైమాసికంలో నికర వడ్డీ ఆదాయం యేడాది ప్రాతిపదికన 24.42 శాతం పెరిగి 10,997 కోట్ల రూపాయలకు చేరుకుంది. నికర వడ్డీ మార్జిన్ 3.03 శాతం నుంచి 3.31 శాతానికి పెరిగింది. స్థూల నాన్‌పెర్ఫార్మింగ్ అసెట్ రేషియో గత త్రైమాసికంలో 3.79 శాతం నుంచి 3.51 శాతానికి తగ్గడంతో బ్యాంకు ఆస్తి నాణ్యత స్థితి మెరుగు పడింది. అలాగే డిపాజిట్ వృద్ధి కూడా బలంగా ఉంది.




# ఫిషింగ్ స్కామ్‌తో జాగ్రత్త.. ఐఆర్‌సిటిసి వార్నింగ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** నిత్యం లక్షల సంఖ్యలో ప్రజలు తమ రైలు ప్రయాణం కోసం ఐఆర్‌సిటిసి యాప్‌ను వీక్షిస్తుంటారు. దీని సాయంతోనే డబ్బును చెల్లించి టిక్కెట్లు బుక్ చేసుకుంటుంటారు. ఇప్పుడు సైబర్ నేరగాళ్ల కన్ను వీరిపై పడింది. ఐఆర్‌సిటిసి యాప్ వినియోగించే వారినే లక్ష్యంగా చేసుకొని ఫిషింగ్ స్కామ్ పేరుతో కొత్త తరహా మోసానికి తెరలేపారు. దీంతో భారత్ రైల్వే అత్యవసర హెచ్చరికలు జారీచేస్తూ ఓ ట్వీట్ చేసింది. 'మోసగాళ్లు పెద్దఎత్తున ఐఆర్‌సిటిసి పేరున నకిలీ లింక్‌లను సర్క్యులేట్ చేస్తున్నారు. దాని సాయంతో ఫేక్ 'ఐఆర్‌సిటిసి రైల్ కనెక్ట్' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొనే విధంగా ప్రోత్సహిస్తున్నారు. ఈ విషయం మా దృష్టికి వచ్చింది. ఇలాంటి వారి వలలో పడకండి. కేవలం ఐఆర్‌సిటిసి అధికారిక వెబ్‌సైట్ ద్వారా మాత్రమే టిక్కెట్ బుక్ చేసుకోండి. లేదా గూగుల్ ప్లే, యాప్ స్టోర్ల ద్వారా ఐఆర్‌సిటిసి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి అని ఐఆర్‌సిటిసి తన అధికారిక ట్విట్టర్ ఖాతా నుంచి హెచ్చరిక జారీచేసింది. అనుమానాస్పద లింక్‌లు కనిపిస్తే వాటిని క్లిక్ చేయకండి అని ఐఆర్‌సిటిసి తెలిపింది. వ్యక్తిగత సమాచారం తెలుసుకోవడం కోసమే సైబర్ నేరగాళ్లు ఇలాంటి చర్యలకు పాల్పడుతుంటారని పేర్కొంది. అధికార వెబ్‌సైట్ కాదనే విషయం తెలియక చాలా మంది ఫేక్ లింక్ సాయంతో నకిలీ వెబ్‌సైట్‌లో తమ సమాచారాన్ని నమోదు చేసి చిక్కుల్లో పడే ప్రమాదం ఉందంటూ హెచ్చరించింది.




# వరుణ్ బెవరేజెస్ ఫలితాలు భేష్

**ముంబై, ఆగస్టు 5:** వరుణ్ బెవరేజెస్ బలమైన రెండవ త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. కంపెనీ ఎబిటా వృద్ధిని సంవత్సరానికి 21శాతం నివేదించింది. అయితే ఎబిటా మార్జిన్లు 169 బిపిఎస్ పెరిగి 26.9శాతానికి చేరుకుంది. వరుణ్ బెవరేజెస్ షేరు ధర గత ఒక నెలలో 3శాతం, గత ఆరు నెలల్లో 35శాతానికి పైగా పెరిగింది. యాక్సిస్ సెక్యూరిటీస్, ఎమ్కే వరుణ్ బెవరేజెస్ స్టాక్‌పై 'బై' రేటింగ్‌ను సిఫార్సు చేయగా, ఐసిఐసిఐ సెక్యూరిటీస్ 'హోల్డ్' రేటింగ్‌ను సిఫార్సు చేసింది. 'మేము డిమాండ్‌పై ఆశాజనకంగా ఉన్నాము. కోర్ కేటగిరీలలో తక్కువ చొచ్చుకుపోవడం, ఎనర్జీ డ్రింక్ స్టింగ్‌కు బలమైన ఆమోదం, కొత్త కేటగిరీలలోకి ప్రవేశించడం. టిపి 5శాతం పెరుగుతుంది. మేము బై రేటింగ్ ఇస్తున్నాం. టార్గెట్ ప్రైస్ రూ.970 అంచనా వేస్తున్నాం' అని ఎమ్కే పేర్కొంది. కంపెనీ అంతర్జాతీయ వ్యాపారం బలమైనపనితీరును నివేదించింది. అయితే ఉత్తర భారతదేశంలో అధిక అకాల వర్షపాతం కారణంగా భారతదేశ వ్యాపారం ప్రభావితమైంది. అయినప్పటికీ, తక్కువ పిఇటి ధరలు. కార్యాచరణ సామర్థ్యాల కారణంగా దాని స్థూల, ఎబిటా మార్జిన్ విస్తరించింది. 2023 కోసం కంపెనీ తన గ్రోత్ మొమెంటం గైడెన్స్‌ను కొనసాగిస్తూనే ఉంది. దాని బలమైన ఆన్-గ్రౌండ్ ఎగ్జిక్యూషన్, విస్తరిస్తున్న తయారీ సామర్థ్యాలు, పంపిణీ పరిధిని పెంచడం ద్వారా మద్దతు ఇస్తుంది. మేము పైన పేర్కొన్న థీసిస్ ఆధారంగా మా బై సిఫార్సును కొనసాగిస్తామన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14